అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా ఉత్తం పద్మావతి నగర్ అర్బన్ పార్కు 5

నిజం చెప్తుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

16.50 కేజీల గంజాయి పట్టివేత
సుమారు గంజాయి విలువ రూ. 1.50 లక్షలు
పోలీసుల అదుపులో 4 గురు నిందితులు 2

సూర్యాపేట | గురువారం | 01-08-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 158 | పేజీలు: 4 | వెల: రూ.1/-

# తెలంగాణలో రైతురుణ మాఫీ

## హర్షం వ్యక్తం చేస్తూ ఎక్స్‌లో రాహుల్ పోస్ట్



న్యూఢిల్లీ,జూలై31 ( నిజం చెపుతాం న్యూస్ ) : తెలంగాణలో ప్రస్తుతం రైతు రుణాల మాఫీ పండుగ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. తెలంగాణలో రైతుల పంట రుణాలను మాఫీ చేయడంపై రాహుల్ గాంధీ హర్షం వ్యక్తం చేశారు . ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. తెలంగాణలో మరో ఎన్నికల హామీని నెరవేర్చామని పోస్ట్ చేశారు. 'తెలంగాణలో రైతులకు మళ్లీ శుభాకాంక్షలు. మన ఎన్నికల హామీ ప్రకారం.. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రుణమాఫీ రెండవ విడతను విడుదల చేసింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం.. రాష్ట్రంలోని 6.4 లక్షల రైతు కుటుంబాలకు రూ. 1.5 లక్షల వరకు రుణాన్ని మాఫీ చేసి వారిని ఆదుకుంది. ఒక వైపు బీజేపీ దేశవ్యాప్తంగా రైతులను అప్పుల ఊబిలో కూరుకునేలా చేయడమే కాకుండా ఎంఎస్‌పీకి చట్టబద్ధత కూడా కల్పించడం లేదు. అందుకు భిన్నంగా కాంగ్రెస్ ప్రతి సందర్భంలోనూ రైతు కుటుంబాలకు సహాయం అందించడానికి కృషి చేస్తుంది. ఎఔఆఎం కూటమి భారత దేశ రైతులకు ఓ÷ూఖ పైన చట్టపరమైన హామీ ఇచ్చి, రుణ విముక్తులను చేస్తుందని ఎక్స్‌లో రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఎన్నికల హామీలో భాగంగా రైతు రుణాలు మాఫీ చేస్తామని కాంగ్రెస్ నాయకత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ హామీకి కట్టుబడి.. ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ పక్రియను ప్రారంభించారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లుగా రూ. 2 లక్షల వరకు ఉన్న పంట రుణాలను విడతల వారీగా మాఫీ చేస్తామని అన్నారు. అన్నట్లుగానే తొలి విడత రుణమాఫీ పక్రియను జులై 18న ప్రారంభించింది రాష్ట్ర ప్రభుత్వం. తొలి విడతలో రూ. 1 లక్షల వరకు ఉన్న పంట రుణాలు మాఫీ చేశారు. అర్హులైన 11.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 6,098 కోట్లు జమ చేశారు. రెండో విడతలో భాగంగా 6,40,223 మంది రైతులకు రూ. 6190.01 కోట్లు విడుదల చేశారు. మొత్తం రెండు విడతల్లో కలిపి రాష్ట్ర వ్యాప్తంగా 17.75 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 12,224 కోట్లు జమ చేసి రైతు రుణాలు మాఫీ చేసింది రాష్ట్ర ప్రభుత్వం. ఆగష్టు 15వ తేదీ నాటికి రూ. 2 లక్షల వరకు ఉన్న రుణాలను మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.



## రేవంత్‌కు కెసిఆర్ ఫోబియా

- పదేళ్ల పనుల్లో కెసిఆర్ ఉన్నారు
- ఆయన ఆనవాళ్లను చెరిపేయలేరు
- అసెంబ్లీలో కెటిఆర్ విమర్శలు

హైదరాబాద్,జూలై31(( నిజం చెపుతాం న్యూస్ )
గత పదేండ్లలో ఏం మంచి జరిగిందో చెబుదామంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కేసీఆర్ ఫోబియా పట్టుకుందని సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. మాట్లాడితే కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేస్తామని అంటున్నారు. చేరిపేయలేని, తుడిపేయలేని, దాచెయ్యలేని ఆనవాళ్లు కేసీఆర్ ఆనవాళ్లు. ఎలా చెడిపేస్తారు కేసీఆర్ ఆనవాళ్లను అని ప్రశ్నిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ నిప్పులు చెరిగారు.కాళేశ్వరం జలసవ్వడిలో కేసీఆర్.. కాకతీయ చెరువు మత్తడిలో కేసీఆర్.. భగీరథ నల్ల నీళ్లలో కేసీఆర్.. పాలమూరు జలధారల్లో కేసీఆర్.. సీతారామ ఎత్తిపోతల్లో కేసీఆర్.. గురుకుల బడిలో కేసీఆర్.. యాదాద్రి గుడి యశస్సులో కేసీఆర్.. విరజిమ్మే విద్యుత్ వెలుగుల్లో కేసీఆర్.. మెడికల్ కాలేజీల వైద్య విద్య విప్లవంలో కేసీఆర్.. కలెక్టరేట్ భవనాల కాంతుల్లో కేసీఆర్.. కమాండ్ కంట్రోల్ సెంటర్ హైట్స్‌లో కేసీఆర్.. మీరు కూర్చున్న సచివాలయపు సౌధ రాజసంలో కేసీఆర్.. టీ హబ్, టీ వర్క్స్, వీ హబ్ సృజనలో కేసీఆర్.. వ్యూహాత్మక రహదారుల దర్జాలో కేసీఆర్.. ప్రపంచంలోని అతి పెద్ద అంబేద్కర్ విగ్రహ మెరుపుల్లో కేసీఆర్.. అమర దీపం ఆశయల్లో కేసీఆర్.. అని కేటీఆర్ పేర్కొన్నారు. శాసనసభలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ

➤ మిగతా 2వ పేజిలో..

## రాజకీయ చర్చలతో దద్దరిల్లిన అసెంబ్లీ

- ఫిరాయింపులపై సబితతో ఫిర్యాదును ప్రస్తావించిన సీతక్క
- తనను టార్గెట్ చేస్తున్నారంటూ సబిత ఆగ్రహం
- సబిత మోసం చేసింది నిజమే అన్న సిఎం రేవత్
- కాంగ్రెస్‌ను మోసం చేసిన ఘనత మీదే అన్న భట్టి
- దళితుడు విపక్షనేత కాకుండా చేశారని ఆగ్రహం



హైదరాబాద్,జూలై31( నిజం చెపుతాం న్యూస్ )
తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో మాటల యుద్ధంతో ద్దరిల్లింది. ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చలో రాజకీయాలుఎ చోటు చేసుకున్నాయి. మొదట.. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ వర్సెస్ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులుగా సుమారు గంటకుపైగానే సభ నడవగా

➤ మిగతా 2వ పేజిలో..


## జిఎస్టీ వాతలపై గళం విప్పిన గడ్కరీ

- జనరల్, హెల్త్ ఇన్సూరెన్స్‌లపై 18శాతం జిఎస్టీయా?
- ఇది వ్యక్తి కష్టం, ఆరోగ్యాలపై పన్ను విధించడమే
- వెంటనే దృష్టి సారించాలంటూ నిర్మలా సీతారామన్‌కు లేఖ



న్యూఢిల్లీ,జూలై31(( నిజం చెపుతాం న్యూస్ )
జిఎస్టీ వాతలపై ఇంతకాలం విపక్షాలు ప్రస్తావిస్తూ రాగా..తొలిసారిగా అధికార పక్షంలోనూ చర్చ మొదలయ్యింది. ఈ విషయంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తొలిసారి పెదవి విప్పారు.

➤ మిగతా 2వ పేజిలో..



## హైదరాబాద్ చేరుకున్న జిష్ణుదేవ వర్మ

### ఘనంగా స్వాగతం పలికిన సిఎం రేవంత్

హైదరాబాద్,జూలై31 నిజం చెపుతాం న్యూస్ )
తెలంగాణ రాష్ట్ర కొత్త గవర్నర్‌గా నియామకమైన జిష్ణుదేవ్ వర్మ హైదరాబాద్‌కు చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో జిష్ణుదేవ్ శర్మ దంపతులకు సీఎం రేవంత్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారితో పాటు డీజీపీ జితేందర్ ఘన స్వాగతం పలికారు. అలాగే త్రివిధ దళాల అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్, ఇతర ఉన్నత అధికారులు గవర్నర్‌కు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతించారు. అనంతరం గవర్నర్ సాయుధ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మను నియమించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయన రాష్ట్ర గవర్నర్‌గా బుధవారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. మొన్నటి వరకు తెలంగాణ ఇన్‌చార్జి గవర్నర్‌గా జార్ఖండ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణ వ్యవహరించిన విషయం తెలిసిందే. రాధాకృష్ణన్‌ను కేంద్రం మహారాష్ట్రకు బదిలీ చేసింది.

## ద్రవ్య వినిమయ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

- సభలో గందరగోళం మధ్యనే బిల్లు పాస్
- అనంతరం సభను నేటికి వాయిదా వేసిన స్పీకర్

హైదరాబాద్,జూలై31 నిజం చెపుతాం న్యూస్ )
తెలంగాణ అసెంబ్లీ ద్రవ్యవినమియ బిల్లుకు ఆమోదం తెలిపింది. వాదాపవాదాలు, చర్చలు, ఉప చర్చల అనంతరం సభ బిల్లను ఆమోదించింది. తొలుత బిల్లను డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టగా, కెటిఆర్ దీనిపై చర్చ ప్రారంభించారు. తదనంతరం చర్చ పక్కదోవ పట్టి ఉపచర్చలకు దారితీసింది. ఓ దశలో సభలో గందరగోళం ఏర్పడింది. బిఆర్ఎస్ సభ్యులు వెల్‌లో ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో సభ ఆర్డర్‌లో తేవడానికి స్పీకర్ చేసిన యత్నాలు ఫలించలేదు. ఈ క్రమంలో భట్టి బిల్లను ఆమోదించాల్సిందిగా కోరాగా సభ ఆమోదించిన తరవాత శాసనసభ గురువారం నాటికి వాయిదా పడింది. ద్రవ్య వినిమయ బిల్లుకు ఆమోదం తెలిపిన అనంతరం గురువారం ఉదయం 10 గంటలకు తిరిగి సమావేశం అయ్యేందుకు సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించారు. బుధవారం ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం కాగా, ద్రవ్య వినిమయ బిల్లుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ చర్చ ప్రారంభించారు. గత ప్రభుత్వం చేసిన మంచి పనులను మరోసారి గుర్తు చేస్తూ, ఈ ప్రభుత్వం చేస్తున్న తప్పిదాలను ఎత్తిచూపుతూ కేటీఆర్ ప్రసంగం కొనసాగింది. ఇక కేటీఆర్ ప్రసంగానికి అధికార పార్టీకి చెందిన సభ్యులు పలువురు ఘాటుగా సమాదానం ఇచ్చారు. ఇక సభలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ఉద్దేశించి గతంలో ఆమె చేసిన వ్యాఖ్యలకు సమాధానం ఇచ్చే ప్రయత్నం చేశారు. దీంతో సభలో గందరగోళ వాతావరణం నెలకొంది. తనను ఎందుకు టా÷–గ్గ÷ట్ చేస్తున్నారంటూ సబిత సీఎం రేవంత్‌ను నిలదీశారు. ఇక సీఎం మాటలకు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు కూడా వంతపాడారు. గందరగోళ పరిస్థితుల నడుమ సభను పది నిమిషాల పాటు వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. మళ్లీ తిరిగి సభ మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో ప్రారంభమైంది. సబితా ఇంద్రారెడ్డికి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ సభ్యులు పట్టుపట్టారు. స్పీకర్ వినిపించుకోకుండా అధికార సభ్యుడు గడ్డం వివేక్‌కు అవకాశం ఇచ్చారు. బీఆర్ఎస్ సభ్యులు స్పీకర్ పోడియంలోకి వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. సబితకు మైక్ ఇచ్చేందుకు సుముఖంగా లేని ప్రభుత్వం.. చివరకు బీజేపీ, ఎంఐఎం, సీపీఐ సభ్యులకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకుండా ద్రవ్య వినిమయ బిల్లును ఆమోదించుకుంది. అనంతరం సభను గురువారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

# 16.50 కేజీల గంజాయి పట్టివేత

**సుమారు గంజాయి విలువ రూ. 1.50 లక్షలు**

**పోలీసుల అదుపులో 4 గురు నిందితులు**



బోనకల్: విశ్వసనీయ సమాచారం మేరకు బోనకల్ రావినూతల వైపు శ్రీ లక్ష్మీ వే బ్రిడ్జి వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా నలుగురు నిందితుల నుంచి 16.5 0 కేజీల గంజాయిని బోనకల్ పోలీసులు వాహనాల తనిఖీల సందర్భంగా శుక్రవారం పట్టుకున్నారు.రావినూతల వైపు నుంచి రెండు స్కూటీల మీద నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా వస్తుండటంతో వారి వాహనాలను బోనకల్ ఎస్సై కడగండ్ల మధుబాబు తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో రెండు స్కూటీలలో 16.50 కేజీల గంజాయి లభ్యమయింది. విశ్వసినీ సమాచారం మేరకు బోనకల్ ఎస్సై మధుబాబు రావినూతల వైపు గల శ్రీ లక్ష్మీ వే బ్రిడ్జి వద్ద వాహనాలను తనిఖీలు చేసినట్టు తెలిసింది. వారిని విచారించగా ఒరిస్సా రాష్ట్రంలోని కిండి కొడెం నుంచి హైదరాబాదుకు గంజాయి రవాణా చేస్తున్నామని పట్టుపడ్డ నలుగురు యువకులు తెలిపారు. ఈ విచారణ సందర్భంగా హైదరాబాద్ క చెందిన నలుగురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రెండు స్కూటీలు, సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం

వారిని విచారించగా హైదరాబాదులోని వనస్థలిపురానికి చెందిన చిట్టిప్రోలు వంశీ, ఎండుబ్రాల వెంకట సత్యసాయి బాలాజీ, కోట జాన్ వెస్లీ, ఆఫీసా నరసింహ అని తెలిపినట్లు సమాచారం. నలుగురు యువకులు కూడా 20 సంవత్సరాల లోపు ఉండటం, హైదరాబాదులోని ఒకే ప్రాంతానికి చెందినవారు కావడం విశేషం. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మధిర సీఐ దొంగరి మధు, బోనకల్ ఎస్ఐ కడగండ్ల మధుబాబు తెలిపారు.

# స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల



పార్వతీపురం జూలై 31,(నిజం చెపుతాం ప్రతినిధి) : ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీల ఎన్నికలకు షెడ్యూలు విడుదల చేసినట్లు బలిజిపేట మండల విద్యాశాఖ అధికారి-1 సామల సింహాచలం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఇప్పటివరకు కొనసాగుతున్న పేరెంట్స్ కమిటీలకు గడువు ముగిసినందున కొత్తగా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీల ఏర్పాటు చేయాలని స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి శ్రీనివాస రావు ఆదేశాలు జారీ చేశారని ఎంఈవో తెలిపారు.ఎస్ఎంసి ఎన్నికల షెడ్యూల్: ఆగస్టు 1వ తేదీన మండలంలోని అన్ని పాఠశాలల్లో

ఎస్ఎంసి ఎన్నికల నిర్వహణకు ఉదయం నోటిఫికేషన్ జారీ చేస్తారని, అదేవిధంగా అదే రోజు మధ్యాహ్నం నోటీస్ బోర్డ్ లో ఓటరు జాబితాను ప్రదర్శన చేస్తారన్నారు.

ఓటరు జాబితాలపై ఈనెల 5వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారని, అభ్యంతరాలను పరిశీలించి, పరిష్కరించిన అనంతరం అదేరోజు తుది జాబితాను ప్రదర్శించడం జరుగుతుందన్నారు.ఈనెల 8వ తేదీన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహిస్తారని, అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు చైర్మన్, వైస్ చైర్మన్ చేత ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందన్నారు. అదే రోజు నూతన కమిటీ సమావేశాన్ని కూడా నిర్వహిస్తారన్నారు.ఎస్ఎంసి ఎన్నికలు ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాలు ప్రకారం నిర్వహించేందుకు ఆయా పాఠశాల హెచ్ఎంలు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఎంఈఓ సామల సింహాచలం తెలిపారు.

# జీవో నెం. 85 పునరాలోచన చేయాలి.



ఎమ్మెల్యే పితానికి వినతిపత్రం అందించిన వైద్యుల బృందం.

పోడూరు /పెనుమంట్ర. జులై 31,నిజం న్యూస్ ప్రతినిధి.

రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 85 ను పునరాలోచించాలని కోరుతూ ప్రభుత్వ వైద్యులు డిమాండ్ చేశారు.పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం కొమ్ము చిక్కాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్స్ కలిసి ప్రభుత్వ వైద్యుల పీజీ ప్రవేశం కొరకు తెచ్చిన ఇన్సర్విస్ కోటాను తగ్గిస్తూ విడుదల చేసిన జీవో 85 గురించి ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఏ. పి ప్రభుత్వ వైద్యుల సంఘం తెలిపారు .ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాననిడాక్టర్ లావణ్య కోరారు. జీవో నెంబర్ 85 వెనక్కి తీసుకుని ఇన్ సర్వీస్ కోటాను మునుపటి లాగానే ఉంచాలని ఎమ్మెల్యేను కోరారు. పితాని స్పందించి వైద్యుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని అయన హామీ ఇచ్చారు.గ్రామాల్లో వైద్యులు చేస్తున్న సేవలను కొనియాడారు. అయన వైద్యుల పక్షాన ఉంటానాని హామీ ఇచ్చారు.ఆచంట నియోజకవర్గ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పావని, డాక్టర్ లావణ్య, డాక్టర్ సత్యవతి డాక్టర్ ప్రదీప్, డాక్టర్ సుప్రజా, డాక్టర్ షవీర్, డాక్టర్ ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వెంగళరాయసాగరం నీటిని విడుదల చేసిన మంత్రి



పార్వతీపురం , జూలై 31(నిజం చెపుతాం ప్రతినిధి) : వెంగళరాయసాగరం జలాశయం నుండి పంటలకు రాష్ట్ర రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి నీటిని విడుదల చేశారు. జలవనరుల శాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా మక్కువ మండలంలో జలాశయం వద్ద బుధవారం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ఎకరాకు నీటి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ ఉద్దేశ్యం అన్నారు. జిల్లాలో నీటి వనరులు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకుని లాభదాయక పంటలు దిశగా అడుగులు వేయాలని ఆమె పేర్కొన్నారు. ఖరీఫ్ పంటకు నీటిని అందించుటకు వివిధ జలాశయాల నుండి నీటిని విడుదల చేశామని ఆమె తెలిపారు. నీటి వనరులతో బంగారు భూములుగా చేయాలని తద్వారా అధిక దిగుబడులు సాధించి ఆదాయం వృద్ధి చెంది కుటుంబాల జీవన స్థితిగతులు మారతాయని అన్నారు. రైతులు తమ భూముల్లో ఏ పంట వేయాలి, ఎటువంటి విత్తనాలు వినియోగించాలి, ఏ విధమైన ఎరువులు వాడాలి అని స్పష్టమైన అవగాహన ఉండాలని ఆమె చెప్పారు. ప్రభుత్వం సకాలంలో విత్తనాలు, ఎరువులు అందిస్తుందని చెప్పారు. ఆధునిక వ్యవసాయ పరికరాలు అందుబాటులోకి తేవడం జరిగిందని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. జైకా నిధులతో ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు జరుగుతున్నాయని చెప్పారు. హెడ్ వర్క్స్ లో మట్టికట్ట, రక్షణ గోడ, జనరేటర్ రూమ్, గేట్ల మరమ్మతులు, ప్రధాన కాలువ తూములు మరమ్మతులు చేయడం జరిగిందని వివరించారు. కాలువల్లో 38.545 కి.మీ. లైనింగ్ పనులకు దాదాపు 9 కి.మీ. లైనింగ్ పనులు చేపట్టడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. దీని వలన అనవసర లీకులు లేకుండా వృధా నీటిని అరికట్టి చివర భూములకు నీరు సమృద్ధిగా అందించుటకు అవకాశం ఉంటుందని చెప్పారు.

వెంగళరాయసాగరం ప్రాజెక్ట్ పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 1.683 టి.యం.సిలు కాగా 24700 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు సరఫరా చేయడం జరుగుతోంది. జలాశయం క్రింద మక్కువ మండలంలో 14798 ఎకరాలు, బొబ్బిలి మండలంలో 6178 ఎకరాలు, సీతానగరం మండలంలో 3724 ఎకరాలు సాగు అవుతుంది. కుడి ప్రధాన కాలువ ద్వారా 306 క్యూసెక్కు నీటితో 16150 ఎకరాలకు, ఎడమ ప్రధాన కాలువ ద్వారా 193 క్యూసెక్కు నీటితో 8550 ఎకరాలకు నీరు సరఫరా అవుతుంది. ప్రస్తుతం జలాశయంలో 1.25 టి.యం.సిల నీరు ఉంది. నీరును ఆయకట్టుదారులు పొదుపుగా వాడుకోవడం వలన ఖరిఫ్ కు నీరు సమృద్ధిగా సరిపోతుంది.

ఈ కార్యక్రమంలో బొబ్బిలి, పార్వతీపురం శాసన సభ్యులు వరుసగా ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబి నాయన), బోనెల విజయ చంద్ర, జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీరు వై రాజరాజేశ్వరి, కార్యనిర్వాహక ఇంజనీరు ఆర్ అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 8న ఛలో ఢిల్లీ మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



- మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మ తోటి పౌలు

వినుకొండ రూరల్ జూలై 31 (నిజం చెపుతాం) పట్టణంలోని మునిసిపల్ కాంప్లెక్స్ నందు మాల మహానాడు రాష్ట్ర కార్యాలయం నందు పల్నాడు జిల్లా అధ్యక్షులు మైనర్ బాబు ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మ తోటి పౌలు పాల్గొని హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పౌలు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను రాజ్యాంగబద్ధంగా న్యాయబద్ధంగా వ్యతిరేకించాల్సిన అవసరం ఎంతైనా ఉందని దేశంలోని దళితులు ఐక్యంగా ఉంటే మనువాద అగ్రకుల రాజకీయ పార్టీల ఆటలు సాగవని అన్నాతమ్ములుగా ఉన్న మాల మాదిగల మధ్య విభజన రేఖ గిస్తూ ఎస్సీ వర్గీకరణ అంశాన్ని తెరపైకి తీసుకురావడం సిగ్గుచేటని అన్నారు. కలసి ఉంటే ముద్దు విడిపోవడం వద్దు అనే నినాదంతో ఈ రాష్ట్రంలోని మాలలంతా ఢిల్లీ నడిబొడ్డులో 8వ తారీఖున జరగనున్న హలో మాల చలో ఢిల్లీ మహా ధర్నాలో అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు జంగా కృష్ణ, పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిపూడి ఏసురత్నం, నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు బడుగు సాల్మన్, నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ కొట్టెల కమలాకర్, ఈపూరు మండల అధ్యక్షులు అంబటి వెంకటేష్ ,నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ మాలప్రోలు ప్రకాష్ , శావల్యపురం మండల అధ్యక్షులు మాలపోలు మరియదాసు, నూజెండ్ల మండల అధ్యక్షులు మాలపాటి చంద్రబాబు రూరల్ మండల అధ్యక్షులు పెనుమాల శ్రీను, బొల్లాపల్లి మండల అధ్యక్షులు బొందలపాటి రాజేష్ ,నియోజకవర్గ ప్రచార కార్యదర్శి దొప్పలపూడి రత్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొమ్మలపాటి సోమశేఖర్ మాస్టారు ఉద్యోగ విరమణ వీడ్కోలు



వినుకొండ జూలై 31(నిజం చెపుతాం) స్థానిక శృంగారవనం ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ హెచ్.ఎం కొమ్మాలపాటి సోమశేఖర్ ఉద్యోగ విరమణ కార్యక్రమం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి సయ్యద్ జఫ్రుల్లా , శ్రీమతి లక్ష్మి ప్రసూన, ఈపూర్ విద్యాశాఖ అధికారి అన్నవరపు వీరాంజనేయులు , శ్రీనివాస నర్సింగ్ హోమ్, వైద్యాధికారి అన్నవరపు వీరాంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ సోమశేఖర్ 34 సంవత్సరాల పాటు సుదీర్ఘ సేవలందించి ఎందరో విద్యార్థినీ విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్ది నేడు ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి శేష జీవితం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు, ఎస్ జి టి గా తమ ప్రస్థానాన్ని ప్రారంభించి ప్రధానోపాధ్యాయులుగా నేడు పదవి విరమణ చేయడం సంతోషంగా ఉందన్నారు. పాత హసన్నాయునిపాలెం, చీకటి గల పాలెం, వినుకొండ పట్టణం, జాషువా నగర్, కమ్మవారిపాలెం, నడిగడ్డ మరియు శృంగార వనం పాఠశాలలో విధులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్. వెంకటేశ్వర రెడ్డి, వార్డు కౌన్సిలర్ ఎం జయరాజు, విద్యా కమిటీ చైర్మన్ కే ఏసు కుమారి, కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు నాగరాజు, బి ఏ సత్తార్, ఎం ఆంజనేయులు, ప్రకాష్ జ్యోతి రామకృష్ణ రాధా మాధవి శ్రీను జాన్ వలి, కే కొండయ్య, ఎం నరసయ్య, మరియు విద్యార్థినీ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాజకీయ చర్చలతో దద్దరిల్లిన అసెంబ్లీ

➢ మొదటి పేజి తరువాయి

ఆ తర్వాత ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రస్తావన వచ్చింది. సభలో పార్టీ మార్పులపై వాడి వేడిగా చర్చ నడుస్తుండగా పెద్ద రచ్చే అయ్యింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం ఇద్దరూ కౌంటర్ల వర్షం కురిపించారు.మంత్రి సీతక్క భారాసపై ఘాటు విమర్శలు చేశారు. కాంగ్రెస్‌లోకి వచ్చిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని భారాస నేతలు గవర్నర్‌కు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. ఆ ఫిర్యాదు పత్రాన్ని కాంగ్రెస్‌లో గెలిచి భారాసలోకి వచ్చిన సబితా ఇంద్రారెడ్డితో ఇప్పించారని ఎద్దేవా చేశారు. భారాస వాళ్లు రాజీనామా చేయించి ఎమ్మెల్యేలను చేర్చుకున్నారా అని ప్రశ్నించారు. ఈక్రమంలో సబితా ఇంద్రారెడ్డి స్పందించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు తనను టార్గెట్ చేస్తున్నారని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డిని.. ఓ అక్కగా కాంగ్రెస్‌లోకి సంతోషంగా ఆహ్వానించినట్లు గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డికి నాపై ఎందుకు కక్ష?. ఆరోజు పార్టీలోకి వచ్చినప్పుడు కాంగ్రెస్ ఆశాకిరణం అవుతావని చెప్పాను. సీఎం అవుతావని కూడా చెప్పాను. మనస్ఫూర్తిగా ఆశీర్వదించాను అని తెలిపారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. సబితక్క నన్ను పార్టీలోకి ఆహ్వానించిన మాట వాస్తవం. వ్యక్తిగతంగా జరిగిన సంభాషణ సభలో చెప్పారు. సబిత సభలో ప్రస్తావించారు కాబట్టే.. అప్పుడు జరిగిన పరిణామాలు సభలో చెప్పాలి. 2019లో మల్కాజిగిరిలో పోటీ చేయాలని కాంగ్రెస్ పార్టీ కోరింది. మల్కాజిగిరి నుంచి పోటీ చేస్తే అండగా ఉంటానని సబితక్క మాట ఇచ్చారు. కాంగ్రెస్ నన్ను అభ్యర్థిగా ప్రకటించిన వెంటనే ఆమె భారాసలో చేరారు. అధికారం కోసం కాంగ్రెస్‌ను వదిలి భారాసలో చేరి మంత్రి పదవి తీసుకున్నారు. తమ్ముడిగా నన్ను మోసం చేశారు కాబట్టే ఆమెను నమ్మవద్దని కేటీఆర్‌కు చెప్పా. మల్కాజిగిరి నుంచి పోటీ చేస్తే గెలిపించే బాధ్యత నాదే అని సబితా ఇంద్రారెడ్డి చెప్పారు.

# రేవంత్‌కు కెసిఆర్ ఫోబియా

➢ మొదటి పేజి తరువాయి

సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ విమర్శలు గుప్పించే ప్రయత్నం చేశారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అభినందించడం కాదు.. అభిశంసించాలి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఎందుకు ఈ ప్రభుత్వాన్ని అభినందించాలని కేటీఆర్ నిలదీశారు. చక్కటి బ్జడెట్ ప్రవేశపెట్టాం.. మమ్మల్ని అభినందిస్తారేమో అని అనుకున్నట్టు భట్టి విక్రమార్క మాట్లాడుతున్నారు. ఎందుకు అభినందించాలి..? ఏం చూసి అభినందించాలి..? ఆరు నూరైనా ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి మాట తప్పినందుకు అభినందించాలా..? డిక్లరేషన్లకు దిక్కు మొక్కు లేకుండా చేసినందుకు అభినందించాలా.? 420 హామీలను తుంగలో తొక్కినందుకు అభినందించాలా..? అభినందించడం కాదు మిమ్మల్ని అభిశంసించాలి. మన దగ్గర రీకాల్స్ సిస్టం లేదు కాబట్టి ఈ రాష్ట్ర ప్రజలు నాలుగేండ్లు భరించాలి తప్ప మరో మార్గం లేదు. ఎన్నో హామీలు, వాగ్దానాలు ఇచ్చి మరిచారు. అరచేతిలో వైకుంఠం చూపించి, నానా మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారు. వాటిని చేయలేక ఇప్పుడు ఇబ్బంది పడుతున్నారు. మార్పు రావాలి కాంగ్రెస్ రావాలి అని స్లోగన్‌తో యాడ్స్ చేశారు. ఈ మార్పు మార్పు అనే దానికి పల్ల దుర్గయ్య అనే కవి మంచి పద్యం చెప్పారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆ పద్యం సరిగ్గా సరిపోతుందని తెలుపుతూ కేటీఆర్ ఆ పద్యాన్ని సభలో చదివి వినిపించారు.

# జిఎస్టీ వాతలపై గళం విప్పిన గడ్కరీ

➢ మొదటి పేజి తరువాయి

ఇవేమి వాతలంటూ ఆర్థికమంత్రి దృష్టికి తెచ్చే ప్రయత్నం చేశారు. పేద, మధ్య తరగతి ప్రజలు చెల్లిస్తున్నజీవిత, వైద్య బీమా ప్రీమియంలపై 18 శాతం వస్తు సేవల పన్ను జిఎస్టీని ఉపసంహరించుకోవాలని కోరుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ లేఖ రాశారు. లైఫ్, మెడికల్ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై 18 శాతం జిఎస్టిని తగ్గించాలని ఆ లేఖలో కోరారు. ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై పన్ను విధించడం అంటే.. ఒక వ్యక్తి కష్టం, అనారోగ్యం పై పన్ను విధించినట్లేనని తెలిపారు. అదే విధంగా వైద్య బీమా ప్రీమియం రంగంపై 18 శాతం జిఎస్టి తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశం ఉందన్నారు. జీవిత, వైద్య బీమా ప్రీమియంపై జీఎస్టీ చెల్లించడం సీనియర్ సిటిజన్లకు పెద్ద సవాలుతో కూడుకున్నదని తెలిపారు. ఈ అంశంపై పునరాలోచించుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీమా పరిశ్రమకు సంబంధించిన సమస్యలపై నాగ్‌పూర్ డివిజనల్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ తనకు మెమోరాండం సమర్పించిందని లేఖలో పేర్కొన్నారు. కాగా... ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీని పునపరిశీలించాలని నిర్మలా సీతారామన్‌కు గతంలో పలు మార్లు అభ్యర్థనలు వచ్చాయి.

## ఆలేరు రెవెన్యూ డివిజన్ గా గుర్తించి వెంటనే ఉత్తర్వులు జారి చేయించాలి



సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు డిమాండ్

ఆలేరు జులై 31 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సిపిఐ పార్టీవిస్తృత కౌన్సిల్ సమావేశం చౌడబోయిన కనకయ్య అధ్యక్షతన మంగళవారం నాడు నిర్వహించడం జరిగింది.ఈ సమావేశనికి సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు హాజరై మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు వెనుకబడిన ఆలేరు కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్ గా మార్చాలని ఆందోళనలు నిర్వహిస్తున్నారు.అప్పటి ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయుటకు సుముఖంగా ఉండి హామీ ఇచ్చారు.ఆలేరు తో పాటు మోటకొండూర్,ఆత్మకూర్,గుండాల,రాజపేట ఈ మండలాలను చేర్చి రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఈ విషయమై ఆగస్టు 5వ తేదీన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ ఒక రోజ ఉపవాస దీక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.వారి దీక్షకు అన్ని రాజకీయ పార్టీలు,ప్రజాసంఘాలు హాజరవుతారని అన్నారు.ప్రజా ఆందోళనను గమనించి ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కమ్యూనిస్టు పార్టీ ఈనియర్ నాయకులు ఐలి సత్తయ్య,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్,నాయకులు మాటూరి జానమ్మ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## టిజేయు యాదాద్రి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నారీ శక్తి అవార్డు గ్రహీత జర్నలిస్ట్ కంది చంద్రకళ వెంకటరాంరెడ్డిలకు ఘన సన్మానం



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 31(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రాంతంలో ఆపదలో ఉన్న నీరు పేదల కుటుంబలకు, విద్యార్థులకు, నేను ఉన్నాను అంటూ వారి భుజం తట్టి కావలిసిన సేవలు అందిస్తూ..జర్నలిస్టు వృత్తిలో ప్రజా సమస్యలపై అక్షర రూపంలో తనదైన శైలిలో ప్రజా గొంతుక అయినా శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ స్వచ్ఛంద సేవకురాలు కంది చంద్రకళ వెంకట రాంరెడ్డి అందిస్తున్న సేవలను గుర్తించి వల్లూరి ఫౌండేషన్, ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నారీ శక్తి అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ టిజేయూ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలో స్థానిక ఎస్పీ కాన్ఫరెన్స్ హాల్లో నారి శక్తి అవార్డు గ్రహీత జర్నలిస్టు కంది చంద్రకళ వెంకటరాంరెడ్డికి శాలువాలు కప్పి పూలమాలలు వేసి మెమెంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శానూర్ బాబా మాట్లాడుతూ..సామాజిక సేవలను అందిస్తూ, జర్నలిస్టుగా ప్రజా సమస్యలను అక్షర గలంతో పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టు చంద్రకళకి నారీ శక్తి అవార్డు రావడం

అభినందనీయమని ఉన్నారు. శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు ఆపదలో ఉన్న వారితో పాటు ఆధ్యాత్మిక సేవా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని మండలాలలో సామాజిక సేవ కార్యక్రమాలు విస్తరించే విధంగా భగవంతుడు వారికి ఆయురారోగ్యాలతో పాటు శక్తి సామర్థ్యాలు అందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు ఉపాధ్యక్షుడు గుర్రం మల్లేష్,ఎండి.యూసఫ్ ఎండి.రెహమాన్ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్,దేవి రెడ్డి,సత్తి రెడ్డి,మహేష్,(టి.జే.యు) మోటకొండూరు మండల అధ్యక్షులు గట్టికొప్పుల శ్రీనివాస్,గుండాల మండల అధ్యక్షులు నరేష్,బురాన్,నాగరాజు, సుధాకర్,హరికృష్ణ,అనిల్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## బీసీ కుల గణన చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి.



బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మందుల రవి, ప్రభుత్వాన్ని డిమాండ్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 31(నిజం చెపుతాం)

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మందుల రవి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ కులగలను చేపట్టాలి చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మందుల రవి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి అని అన్నారు, ప్రభుత్వం ఎన్నికల ముందు కుల గణన మరియు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తా అని బీసీలకు చెప్పడం జరిగింది కానీ ఇప్పటి వరకు ప్రభుత్వం ఆ మాటే లేదు. ప్రభుత్వం ఏర్పాటుకు ముందు ఒక మాట ఏర్పడిన తర్వాత ఒక మాట చెప్పడం ఎంత వరకు సమన్వయము అన్నారు. అలాగే ప్రభుత్వం పాత రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు వెళ్లాలి అని సూచించింది. కొత్త కాంగ్రెస్ ప్రభుత్వం పాత రిజర్వేషన్ల ప్రకారమే ముందుకు వెళ్లడానికి ప్రయత్నాలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన మాటలు నిలబెట్టుకొని బీసీ కుల కుల గణన చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మందుల రవి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏ ప్రభుత్వం వచ్చిన బీసీలకు మొండి చేయి చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 9వేల కోట్లు బీసీ బడ్జెట్ ని అసెంబ్లీలో తీర్మానించడం జరిగింది కానీ ఈ అతి తక్కువ బడ్జెట్ ను కేటాయించడం అన్యాయమని అన్నారు. ఏ ఒక్కరికీ చాక్లెట్ కూడా రాదు అని ప్రభుత్వానికి తెలియజేశారు.

# సమయపాలన పాటించని రెవెన్యూ అధికారులు






- వచ్చేది 12 కి పోయేది 3 గంటలకే
- నేను ఇంతే నన్ను ఎవరు ఏమి చేయలేరు అంటున్న తహసిల్దార్
- భూ సమస్యలపై చెప్పులు అరిగేలా తిరుగుతున్న రైతులు
- ఉన్నత అధికారులు పట్టించుకోవాలని మండల ప్రజలు వేడుకలు



రాజాపేట,జులై 31( నిజంచెపుతాం) రాజాపేట మండల తాసిల్దార్ కార్యాలయ ఉద్యోగులంతా సమయపాలన పాటించడం లేదు హైదరాబాద్ వివిధ ప్రాంతాల నుంచి మధ్యాహ్నం 12 అయిన కార్యాలయానికి చేరుకోవడం లేదు వచ్చి రాగానే రెండు రిజిస్ట్రేషన్లు కాసేపట్లోనే లంచ్ అని మరో గంటసేపు ఇంకేముంది మూడు అయ్యిందా కలెక్టర్ మీటింగు ఉంది అని తహసిల్దార్ మిగతా ఉద్యోగులు సైతం కార్యాలయం విడిచి బయట పడుతున్నారు ఈ తంతు ప్రతిరోజు కొనసాగుతున్నడంతో వివిధ భూ సమస్యలపై కార్యాలయానికి విచ్చేసే రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు రైతుల భూ సమస్యలు పరిష్కారం కాక కుప్పలు కుప్పలుగా తేరుకపోయి ఉన్నాయి. పాపం రైతులు మాత్రం భూ సమస్య పరిష్కారం కోసం చెప్పులు అరిగేలా తిరుగుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడు తాసిల్దార్ ని భూ సమస్యలపై అడిగితే నాకు రిజిస్ట్రేషన్ బిజీ లోనే ఉన్నాను భూ సమస్యల పైన తన వద్దకు రావద్దని రైతులను చీదరించుకుంటూ నేనింతే రిటైర్మెంట్ దగ్గరలో ఉన్న నన్ను ఏమీ చేయలేరంటూ జవాబు ఇస్తున్నాడు ఒక ఉన్నతాధికారి ఇలా సమాధానం చెప్పడంతో భూ సమస్యల ఉన్న రైతులు ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచని స్థితిలో సతమతమవుతున్నారు కిందిస్థాయి అధికారులైతే వారి గోడును మాత్రం పట్టించుకునే నాధుడే కరువయ్యాడు అదేవిధంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కుల, ఆదాయ, బర్త్ సర్టిఫికెట్లు తిప్పలు కూడా తప్పడం లేదు విద్యార్థులను సైతం కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారంటే ఎవరి ఆజమాయిషి లేక ఇష్టానుసారంగా ఎవరికి వారే యమునా తీరులుగా రెవెన్యూ కార్యాలయంలో కొనసాగడం గమనార్హం. పహానిలకు రికార్డ్ కార్యాల అధికారులకు చేతివాటం తప్పడం లేదు లేకుంటే ఏదో సాకులతో రేపు మాపు రా తిప్పించుకుంటున్నారు భూ సమస్య ఫైలు కదలాలంటే ఎంతో కొంత ముట్ట చెప్పనిదే పని ముందుకు సాగడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు.ఉన్నతాధికారులు పట్టించుకోని రైతుల భూ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.

## అక్రమ అరెస్టులతో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల ఉద్యమాన్ని ఆపలేరు



కొల్లూరి ఆంజనేయులు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు హెచ్చరిక..

మోటకొండూరు:31(నిజం చెపుతాం)

మోటకొండూరు మండల కేంద్రంలోని బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు

అతి ప్రమాదకరంగా ఉన్న మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని కనీసవేతనాల పెంపుకు ప్రభుత్వ%శీ% ప్రత్యేక గ్రాంటు అమలు చేయాలని ఉద్యోగ భద్రత తో పాటు తదితర అంశాలు పరిష్కరించాలని చలో హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. అసెంబ్లీ ముట్టడికి పోకుండా మోటకొండూరు మండల సిఐటియు నాయకులను గ్రామపంచాయతీ కార్మికులను ముందస్తుగా స్థానిక ఎస్సై పాండు ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ కు అక్రమంగా తరలించి అరెస్టు చేయడం జరిగిందని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరు ఆంజనేయులు తెలిపారు అనంతరం పోలీస్ స్టేషన్ లో విలేకరులతో మాట్లాడుతూ ఈ అక్రమ అరెస్టులతో కార్మికుల ఉద్యమాన్ని ఆపలేరని మాకు నిర్బంధాలు అరెస్టులు కొత్తేమీ కావని శాంతియుతంగా పోరాటం చేస్తుంటే అరెస్టు చేయడం సరైనది కాదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు మా యొక్క సమస్యలు పరిష్కరించమని శాంతియుతంగా కోరుతున్నామన్నారు, ఏళ్ల తరబడి మోరీల దుర్వాసనను తట్టుకొని కుక్కలు చనిపోయిన పందులు చనిపోయిన ఎలాంటి చెడు పదార్థాలు అయినా ముట్టుకొని ప్రజలను ఆరోగ్యాల బారిన పడకుండా చూస్తూ పనిచేస్తు చెమటను ధారపోస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు 12,769 పంచాయతీలలో ప్రభుత్వ లెక్కల ప్రకారం 52 వేల మంది పనిచేస్తున్నారని ప్రభుత్వం ఇచ్చే 9500 కనీస వేతనం తోటి ఎలా కుటుంబాన్ని పోషించాలని ప్రశ్నించారు. కనీస వేతనం కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు పి ఆర్ సి పరిధిలోకి జిపి సిబ్బందిని తీసుకురావాలని జీవో 60 ప్రకారం కనీస వేతనం 26,000 చెల్లించి ప్రతి కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్ లో అరెస్ట్ అయిన వారు

గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల ఇన్చార్జి అధ్యక్షులు గోసంగి పరమేష్ కార్యదర్శి బుగ్గ శ్రీశైలం బోగారం వీరస్వామి మారబోయిన అశోక్ బోట్ల లక్ష్మీ నరసింహ కొల్లూరు మల్లేష్ భోగరం బిక్షపతి వంగపల్లి దయాకర్ పానుగంటి లక్ష్మీనరసింహ గిరిపోయిన పెద్దులు భువనగిరి వెంకటయ్య వంగపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచకుండా ఏన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్ పార్టీకి బీసీలు తగిన బుద్ధి చెబుతారు -బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్



మిర్యాలగూడ ప్రతినిధి జూలై 31 (నిజం చెపుతాం)

రాహుల్ గాంధీ కులగణన జరగాలని పార్లమెంట్లో కొట్లాడుతుంటే ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం కులగణనను స్కిప్ చేద్దామని చూడడం ఎంతవరకు సబబు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ పేర్కొన్నారు దీనికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారు సమాధానం చెప్పాలని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం కులగణను చేయకుండా స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికల నిర్వహిస్తే కాంగ్రెస్ పార్టీకి బీసీలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరిస్తున్నాం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఉన్న సోయి రాష్ట్ర కాంగ్రెస్ నేతలకు లేవకపోవడం చాలా బాధాకరమని అన్నారు.ఓట్ల కోసం ఎన్నికల ముందు హామీలు ఇచ్చి మాట మార్చడం పార్టీలకు అలవాటైందని అన్నారు ఈ విషయమై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నోరు మెదకపోవడం బాధాకరమైన విషయం అని అన్నారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గారు ఈ విషయంలో జోక్యం చేసుకొని కోరారు.

## విద్యుత్ సమస్యను పరిష్కరించిన 20వ వార్డు కౌన్సిలర్ పచ్చల హేమలత జగన్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జులై 31(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణ కేంద్రంలోని స్థానిక 20వ వార్డులో ప్రజా సమస్యల పరిష్కార దిశగా పచ్చల హేమలత జగన్ కృషి చేయడంలో ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో పనులు చేస్తూ వార్డును అభివృద్ధి చేస్తున్నారు. అందులో భాగంగా వార్డు ప్రజల కోరిక మేరకు వర్షాకాలంలో విద్యుత్తు సమస్యలు ప్రమాదాలు తలెత్తకుండా నూతన విద్యుత్తు లైను ఏర్పాటు చేసి వార్డులో వెలుగులు నింపారు. బుధవారం విద్యుత్ శాఖ అధికారులు మున్సిపల్ శాఖ అధికారులు ప్రజాప్రతినిధులు వార్డులో విద్యుత్ సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించి సమస్యను తీర్చారు. దీంతో వార్డు ప్రజలు వార్డ్ అభివృద్ధికి కృషి చేస్తున్న కౌన్సిలర్ హేమలత జగన్ కు ప్రశంసించారు. నూతన విద్యుత్తు లైను ఏర్పాటు చేసినందుకు వార్డు ప్రజలు హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ హేమలత జగన్ మాట్లాడుతూ..వార్డు ప్రజలు పురాతనమైన ఐరన్ విద్యుత్ పోలు తొలగించాలని ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ పోళ్లతో వర్షా కాలంలో ప్రమాదాలు జరగకుండా నివారించాలని దృష్టి తెచ్చారని వెంటనే ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని సమస్య పరిష్కారానికి ప్రజల సహకారంతో అధికారుల పర్యవేక్షణలో సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు వెళ్తున్నామని, ఇప్పటికే వార్డులో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ,వాటర్ పైప్ లైన్లు,విద్యుత్తు లైన్లో అన్ని మౌలిక వసతులు పూర్తి చేశామని, భవిష్యత్తులో అంచలవారిగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. వార్డు అభివృద్ధిలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు అధికారులు విద్యుత్ డిఈ, ఏ ఈలు తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఎస్ పి యల్ సీజన్ వన్ క్రికెట్ టోర్నమెంట్



మిర్యాలగూడ ప్రతినిధి జూలై 31(నిజం చెపుతాం). మిర్యాలగూడ పట్టణం రాజీవ్ గాంధీ క్రీడా మైదానం ఎన్ ఎ స్పి క్యాంప్ గ్రౌండ్ లో ఎం ఎస్ పి ఎల్ సీజన్ వన్ మిర్యాలగూడ స్కూల్ ప్రీమియర్ లీగ్ కాంపిటీషన్ క్రికెట్ పోటీ ల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి . కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, ఎం డి జానీ పాషా, చిలుకూరి బాలకృష్ణ , ముదిరెడ్డి నర్సిరెడ్డి వీరి ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలోగెలిచిన టీములకు బహుమతులు అందజేయడం జరిగింది. బహుమతులు క్రియేటివ్ హోమ్స్ ఇంటీరియర్స్ వారు స్పాన్సర్ చేయడం జరిగింది. ఆర్గనైజర్స్ గా మాజీదు, రసీద్, నాని, ముజాహిద్, మస్తాన్ వలి, మై బలీ, అతిఫ్, శ్రీను ఎస్ ఎస్ వి వ్యవహరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ( బి ఎల్ ఆర్ ) బ్రదర్స్ పాల్గొన్నారు

## ఎమ్మెల్యే వేముల వీరేషానికి పాలాభిషేకం

31 జులై నకిరేకల్ (నిజం చెప్తాం )

నకిరేకల్ పట్టణంలోని ఇందిరా గాంధీ బొమ్మ దగ్గర నకిరేకల్ పట్టణంలోని చేనేత సంఘం నాయకులు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి చేనేత కార్మికుల సమస్యలను గురించి అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ నకిరేకల్ పట్టణ మెయిన్ సెంటర్ నందు పాలాభిషేకం నిర్వహించారు చేనేత కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి వాటిని తక్షణమే పరిష్కారం చేసే విధంగా ముఖ్యమంత్రి గారికి తెలియపరిచి, అసెంబ్లీలో ప్రస్తావించి చేనేత కార్మికులకు వారి కుటుంబాలకు మనోధైర్యం కల్పించి రానున్న రోజుల్లో చేనేత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉండేందుకు కృషి చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారికి చేనేత సంఘం నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

# 100 అడుగుల జాతీయ జెండా నేను నా మిర్యాలగూడ ఐక్యతకు ప్రతీక-ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





మిర్యాలగూడ ప్రతినిధి జూలై 31 (నిజం చెపుతాం)

ఈరోజు మిర్యాలగూడ ఎన్ ఎస్ పి క్యాంప్ గ్రౌండ్లో నిర్మిస్తున్న 100 అడుగుల జాతీయ జండా స్థూపం పనులను పరిశీలించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ... నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ఆగస్టు 15వ తేదీ 78వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గం ఐక్యతకు ప్రతీకగా 100 అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరుగుతుంది .. అలాగే పాత జిమ్ ఏరియా నీ పూర్తిగా తొలగించి కొత్తగా ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## మీరు మంచి విద్యను నేర్చుకొని తల్లిదండ్రులు గర్వపడేలా ఎదగాలి -ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి జులై 31(నిజం చెపుతాం). మిర్యాలగూడలో బిసి వెల్ఫేర్ బాలికల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ నందు గల ఎం జె పి టి. బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్ ను ఎంఈఓ తో కలసి ఆకస్మికంగా సందర్శించిన మిర్యాలగూడ శాసనసభ్యులు లిగౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి హాస్టల్ లోని ఉదయం అల్పాహారం చూసి నాణ్యత లేకుండా ఎలాంటి పోషకాలు లేని ఇలాంటి అల్పాహారం విద్యార్థులకు పెడుతున్నారా అంటూ హాస్టల్ సిబ్బందిపై మరియు ప్రిన్సిపాల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు... ప్రతిరోజూ ఉదయం పెట్టే అల్పాహారం లిస్ట్ మరియు ఈరోజు అల్పాహారంలో ఉపయోగించిన వస్తువుల లిస్ట్ వెంటనే నాకు వివరణ ఇవ్వాలని సూచించారు .. అనంతరం హాస్టల్ పరిసరాలు తిరిగి విద్యార్థులతో మాట్లాడారు.. మీరు మంచి విద్యను నేర్చుకొని మీ తల్లి తండ్రులు గర్వపడే విధంగా అభివృద్ధి చెందాలని అన్నారు.. నేను రాజకీయాలు చేయడానికి వచ్చిన రాజకీయ నాయకుణ్ణి కాదు.. నేను అప్పుడైనా, ఇప్పుడైన, ఎప్పుడైనా ఒక సామాజిక కార్యకర్తని మాత్రమే.. విద్యార్థులు ఎలాంటి సమస్యలు ఉన్నా నాకు నేరుగా ఫోన్ చేసి చెప్పవచ్చు అని అన్నారు... అలాగే ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగు అంటారు అదే విధంగా మీరు అంతా చదువుకొని ఎన్నో కుటుంబాల్లో వెలుగు నింపేలా ఆదర్శ వంతంగా మారాలి అని అన్నారు..

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



సంస్థాన్ నారాయణపురం జూలై 31 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మోగుదాల రజిత,కు 29500 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుకోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు శాసనసభ్యులు సహకారంతో నారాయణపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు అందించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేద కుటుంబాలకు ఆసరాగా వైద్య సహాయార్థం ఇవ్వటం గొప్ప విషయమని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఏపూరి సతీష్, మాజీ అధ్యక్షులు ఎండి నయన్ షరీఫ్,గ్రామ శాఖ అధ్యక్షులు జ క్కిడి చంద్రారెడ్డి,సీనియర్ నాయకులు సుర్వి ముత్యాలు, ఉప్పల రాజయ్య,అందే నరేష్ యాదయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు చిలువేరు శంకర్, ఉప్పల నాగరాజు,కొండ నవీన్ గౌడ్,గునిగంటి రాజు గౌడ్, మేగావత్ నరసింహ్మా,సరిపల్లి సత్యనారాయణ,రేవనపల్లి బిక్షం,ఏపూరి శివయ్య,రాస మల్ల వెంకటయ్య,మందుగుల దానయ్య,కడారి యశ్వంత్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు ఎమన బుసిరెడ్డి



తిరుమలగిరి (సాగర్) జులై 31(నిజం చెప్తాం న్యూస్)

నాగార్జునసాగర్ నియోజకవర్గం, తిరుమలగిరి సాగర్ మండలం పరిధిలో గల రాజవరం గ్రామ శివారులో మేజర్ కాలువ పూడికతీత పనులు ప్రారంభించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ గౌరవ శ్రీ బుసిరెడ్డి పాండురంగారెడ్డి .... రాజవరం గ్రామస్తులు మాట్లాడుతూ రైతులకు అండగా ఎల్లప్పుడూ సేవలందిస్తున్న ప్రజానాయకుడు బుసిరెడ్డి పాండురంగారెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. బుసిరెడ్డి పాండురంగా రెడ్డి పిలుపు మేరకు పూడికతీత పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి,కుంటిగొర్ల నర్సయ్య , నెమలి వెంకటరెడ్డి,బొల్లెంపల్లి వెంకటేశ్వర్లు,కలసాని వెంకన్న,కలసాని చంద్రశేఖర్ యాదవ్,కున్ రెడ్డి రామిరెడ్డి, మాజీ నీటి సంఘం ఛైర్మన్ లింగారెడ్డి,వర్కాల వెంకట్ రెడ్డి,నెమలి పెద్దిరెడ్డి,నెమలి దుర్గారెడ్డి,పోలేపల్లి చిన మైసయ్య,మేకల వెంకన్న,జానిమియా,రమావత్ పాండు,రమావత్ బాలు,రమావత్ నాగు, శంకర్ నాయక్,తుడుం ముత్తయ్య,పల్లె బోయిన కోటయ్య, శ్రీకాంత్ రెడ్డి, వెంకటరెడ్డి, భాస్కర్ నాయక్,పల్ రెడ్డి వెంకటరెడ్డి, కోడుమూరు సైదిరెడ్డి,గాలి శ్రీనివాస్ రెడ్డి,లింగాల సైదులు,మెండే మల్లయ్య, తిక్కనబోయిన వెంకటేశ్వర్లు,బైరు లక్షమయ్య,కుంటిగొర్ల భిక్షం,అనుముల కోటేష్ మరియు తదితర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు...

## కాతోజు కృష్ణయ్య పదవి విరమణ సన్మాన మహోత్సవం-మారం శ్రీనివాస్



మిర్యాలగూడ ప్రతినిధి జూలై 31(నిజం చెపుతాం). బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం మిర్యాలగూడలో లైన్ ఇన్స్పెక్టర్ కాతోజు కృష్ణయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సంయుక్త కార్య దర్శి మారం శ్రీనివాస్ మాట్లాడుతూ విధి నిర్వహణలో మెరుగైన సేవలందించే అధికారులకు ప్రజలలో మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. విధుల్లో చేరిన నాటి నుంచి అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరని పేర్కొన్నారు.

తనకు కేటాయించిన విధుల పట్ల నిబద్ధతో పనిచేశా రని, సిబ్బందితో స్నేహభావంగా ఉంటూ క్రమ శిక్షణతో విధులు నిర్వహించారన్నారు. 38 సంవత్సరాలు అనేక ప్రాంతాల్లో ప్రజలతో మమేకమై పనిచేసి అందరి ప్రత్యేక ఆదరాభిమానాలు చూరగొన్నాడని అన్నారు. బీసీ ఉద్యోగుల పక్షాన జరిగిన అనేక కార్యక్రమాల్లో కృష్ణయా పాల్గొన్నారని గుర్తు చేసుకున్నారు. అనంతరం కృష్ణయ్య పద్మ దంపతులను పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా. సిబ్బంది శాలువా పూల మాలల తో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నల్గొండ జిల్లా అధ్యక్షులు గంజి వెంకన్న, జిల్లా కార్యదర్శి గిరి, సబ్ డివిజన్ ఎడిఈ కోడి రెక్క రవికుమార్ , నిఖిత, డివిజన్ అధ్యక్షులు బచ్చు రామచందర్, డివిజన్ కార్యదర్శి వెంకన్న. టౌన్ టూ ఏఈ వెంకటేశ్వర్లు, యూనియన్ సంఘాల నాయకులు తోట వెంకటేశ్వర్లు, రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, హరికిషన్ , గంజి పాండు, శివ, సైదులు, ప్రభాకర్ రెడ్డి, సీతారాములు, పుల్లయ్య, కృష్ణారెడ్డి, శ్రీరాములు, రిజ్వాన్, అశోక్, మోతిలాల్, సబ్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు, వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను గొంగడితో సన్మానించిన బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్



రాజాపేట,జులై 31( నిజంచెపుతాం) ఆలేరు ప్రాంతానికి గంధ మల్ల రిజర్వాయర్ ద్వారా సాగు, తాగునీరు అందించాలని, ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని, కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ గొల్ల కురుమలకే ఇవ్వాలని మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ బుధవారం ఆయన నివాసంలో కలిసి గొంగడితో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల పక్షాన గొంతెత్తి మాట్లాడే నాయకునికి రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం జేఏసీ నాయకులు గొరిగే మల్లేష్, రేవు కృష్ణయ్య, చౌదర్పల్లి పర్వతాలు, కొంగల పాండు, ఎమ్మె మహేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## 42 శాతం రిజర్వేషన్లు పెంచకపోతే బీసీ ఉద్యమం-తిరుమలగిరి అశోక్



మిర్యాలగూడ ప్రతినిధి జూలై 31 (నిజం చెపుతాం)

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎలక్షన్స్ నిర్వహించాలి అని బీసీ సంఘం నాయకులు తిరుమలగిరి అశోక్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ విషయం మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం సమావేశం. నిర్వహించిన బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ బీసీలకు చేపట్టి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి చేతులు దులుపు ఉంటే బీసీలు తిరుగుబాటు చేస్తామని ఆయన అన్నారు. ఎన్నికల ముందు బీసీల కు రిజర్వేషన్ల ఆశ చూపి ఓట్లు దండుకొని గద్దెనెక్కిన తర్వాత బీసీలు మీ కండ్లకి కనపడటం లేదు బీసీలను చిన్నచూపు చూస్తున్న కొంతమంది అగ్రకుల దొరల పతనం పడతామని ఆయన హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్లు పెంచకుండా బీసీలను బిచ్చగాలుగా చూస్తున్నటువంటి కొంతమంది నాయకులు బీసీలను కేవలం ఓటు బ్యాంకు గా చూస్తున్నారు. తప్ప చిన్న చిన్న పదవులలో బీసీలు కూర్చున్న ఓర్చుకోలేని రాజకీయ ప్రబుద్ధుల కు బీసీలు త్వరలో నే పెట్టి గుణపాఠం చెప్తారని ఆయన హెచ్చరించారు. ప్రత్యేక రాష్ట్ర తరహాలో త్వరలోనే తెలంగాణలో బీసీల ఉద్యమం ప్రారంభమవుతుందని ఆయన హెచ్చరించారు. ఎన్నికల ముందు ఒకలా ఎన్నికలు ముగిశాక మరోలా ఉండే కొంతమంది నాయకులను ప్రజలందరూ గమనిస్తున్నారని ఆయన అన్నారు. స్థానిక సంస్థల లో రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం పీసిన పక్షపాతిగా ఉండకపోతే మాత్రం రాష్ట్రంలో బీసీలు గుండంల మండే ప్రమాదం ఉంటుందని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు.. కార్యక్రమంలో రాయించు నరసింహ, ఎర్రబెల్లి గంగాధర్, మహేశ్వారపు నరేష్ ,గదేనబోయిన హారి, ఎలిజాల నవీన్ , ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## జైనమందిర్ మేనేజర్ నరేంద్ర శర్మకు వీడ్కోల్ సమావేశంలో ఘన సన్మానం



ఆలేరు జులై 31 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాక గ్రామంలో శ్రీ జైన మందిర్ ఆవరణలో జైన్ మందిర్ మేనేజర్ గా పనిచేసి పలు సేవలు అందించిన నరేంద్ర శర్మ జీ కి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం లో జైన్ మందిర్ లో పనిచేసే వర్కర్స్ అందరూ కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. క్రొత్తగా వచ్చిన మేనేజర్ జయప్రకాష్ జైన్ ను శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో చిట్టబోయిన రమేష్,అమ్మగారి యాదగిరి,తోడేటి రాములు,అమ్మగారి బాలయ్య,మామిండ్ల మంగమ్మ,గడ్డం భారతమ్మ,బాలకృష్ణ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## తొలిమెట్టు లోనే లక్ష్యాన్ని ఎంచుకోవాలి.......



నిజం చెపుతాం :సూర్యాపేట

పట్టణంలోని గిరి నగర్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక పరిశీలన...

హనుమాన్ నగర్ లో గల గవర్నమెంట్ హై స్కూల్ సందర్శన...

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ .....

జీవితానికి తొలిమెట్టు పదవ తరగతి నుండి మొదలవుతుందని జీవిత లక్ష్యాన్ని ఎంచుకొని దానికనుగుణంగా నడుచుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ అన్నారు. బుధవారం సాయంత్రం సూర్యాపేట పట్టణంలోని గిరి నగర్ లో గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, హనుమాన్ నగర్లో గల గవర్నమెంట్ హైస్కూల్ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా గిరి నగర్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఓపి రిజిస్టర్ను పరిశీలించి, వచ్చిన ప్రతి పేషెంట్కు అన్ని పరీక్షలు నిర్వహిస్తున్నారా సుష్మాను అడిగి తెలుసుకున్నారు. బ్లడ్ చాంపిల్స్ అన్నింటిని టీ హబ్ కు రెగ్యులర్గా పంపుతున్నారా రిజిస్టర్ లో నమోదు చేస్తున్నారా అని పరిశీలించారు .డెంగ్యూ ,మలేరియా కేసుల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇమినైజేషన్ చేస్తున్న తీరును ఏఎన్ఎం సువర్ణను అడిగారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులను జాగ్రత్తగా పరిశీలించి మందులు అందజేయాలని తెలిపారు. అక్కడ నుండి హనుమాన్ నగర్ లో గల గవర్నమెంట్ హై స్కూల్ ను సందర్శించారు, స్టాఫ్ రూమ్ లో గల అటెండెన్స్ రిజిస్టర్ను పరిశీలించి పాఠశాలలోని అన్ని గదులను పరిశీలించారు. 9వ తరగతిలో జరుగుతున్న డ్రాయింగ్ క్లాసులు నందు కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించారు. క్లాసులో ఉన్న డ్రాయింగ్ టీచర్ సత్యంను డ్రాయింగ్ లో మెలకువలను పిల్లలకు నేర్పాలని తెలిపారు. అక్కడనుండి 10వ తరగతి గదిని పరిశీలించారు, విద్యార్థులతో కలెక్టర్ బాగా చదివి అందరూ 10/10 పొందాలని డిక్టేక్షన్ మార్కులు సాధించాలని కలెక్టర్ సూచించారు. పదవ తరగతి నుండే జీవితానికి తొలిమెట్టు మొదలవుతుందని ఇక్కడే జీవిత లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని కష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్కరూ ఏమి కావాలి, భయం లేకుండ, అనుకున్నది సాధించాలిఅనే పట్టుదల ఉండాలని, ఈ మూడింటితో ఏదైనా సాధించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. పదవ తరగతి విద్యార్థులకు నాలెడ్జ్, నైపుణ్యం, పర్సనాలిటీ పై కలెక్టర్ వివరించారు. ఆటలు, స్నేహితులు ఉండాలి కానీ దేనికి ఇచ్చే సమయం దానికి ఇచ్చి చదువుపై శ్రద్ధ వహించాలని జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట ప్రధానోపాధ్యాయులు వై ఎథిపతి రావు, టీచర్ ఎండి గౌస్ ,మెడికల్ ఆఫీసర్ శివప్రసాద్, ల్యాబ్ టెక్నీషియన్ సుష్మ, అధికారులు సిబ్బంది పాల్గొన్నార

## రెడ్డి సంక్షేమ సంఘం సేవలు అభినందనీయం



సూర్యాపేట జులై నిజం చెపుతా%శీ% న్యూస్ :

– రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీటెక్ విద్యార్థినికి రూ 50వేల విలువ చేసే ల్యాప్ టాప్ అందజేసిన మాజీ మంత్రి వర్యులు,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారులి విద్యార్థిని బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

సూర్యాపేట జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం నిర్వహిస్తున్న సామాజిక సేవ కార్యక్రమాలు అభినందనీయమని మాజీ మంత్రి వర్యులు,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారు అన్నారు.

సూర్యాపేట జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రానికి చెందిన పన్నాల మహాలక్ష్మి బిటెక్ ప్రథమ సంవత్సరం చదువుతుండగా నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థినికి రూ 50వేల విలువ చేసే ల్యాప్ టాప్ ను మాజీ మంత్రి వర్యులు,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారి చేతుల మీదుగా బుధవారం స్థానిక వైట్ హౌజ్ లో అందజేశారు.

ఈ సందర్భంగా దామన్న మాట్లాడుతూ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరుపేద రెడ్డి విద్యార్థులకు వారి చదువులకు ఉపయోగపడేలా చేయూతనివ్వడం ఆనందంగా ఉందన్నారు. రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అందజేసిన లాప్టాప్ ను సద్వినియోగం చేసుకొని విద్యార్థిని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ నిరుపేదలైన విద్యార్థిని విద్యార్థులకు తమ సంఘం ఆధ్వర్యంలో ఎలాంటి సహాయ సహకారాలు అయినా అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి గారు, సూర్యాపేట జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గోదాల రంగారెడ్డి, సెక్రటరీ చిలుముల సునీల్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు అలుగుబెల్లి జగన్మోహన్ రెడ్డి, దండ వెంకట్ రెడ్డి, నూకల రవీందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి కొండేటి విజయ పాల్ రెడ్డి, ఈసీ మెంబర్లు గుత్త సోమిరెడ్డి, సూరం అనిల్ రెడ్డి, గింజల నారాయణరెడ్డి, కొనతం వెంకట రామ్ రెడ్డి, కాకి మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా ఉత్తం పద్మావతి నగర్ అర్బన్ పార్కు








నిలువెత్తు పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్న గాలికి వదిలేసిన పాలకవర్గం

పట్టించుకోని మున్సిపల్ అధికారులు

24 గంటలు పార్కు గేట్లు తెచ్చుకొని ఉంటాయ

కోదాడ, జులై 31 (నిజం చెపుతాం)

కోదాడ పట్టణంలోని ఉత్తం పద్మావతి నగర్ లో గల అర్బన్ పార్కు నిలువెత్తు పిచ్చి మొక్కలతో వార్డు ప్రజలకు పట్టణ ప్రజలకు దర్శనమిస్తున్నాయి పార్కు ప్రారంభించిన కొన్ని నెలల నుండి మున్సిపల్ పాలకవర్గం పట్టించుకోకపోవడంతో పార్కులో పిచ్చి మొక్కలు, గడ్డి ,నిలువెత్తు పెరిగి పాములు విష పురుగులు చేరి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నట్లు తెలిపారు కోదాడ పట్టణంలో ఉన్న ఒకే ఒక పెద్ద పార్కు ఇదే కావడంతో అన్ని వార్డుల పట్టణ ప్రజలు సాయంకాలం సేవ తీరేందుకు కుటుంబ సమేతంగా వచ్చి గడిపేందుకు చాలా ఇబ్బందికరంగా ఉందని అన్నారు ఈ సందర్భంగా వార్డు నివాసులు కొంపెల్లి మంగయ్య మాట్లాడుతూ 24 గంటలు పార్కు గేట్లు తెచ్చుకొని ఉంటాయని ,అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిందని, వెంటనే మున్సిపల్ అధికారులు పార్కులో సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా చూడాలి అన్నారు. వార్డు నివాసి దుబ్బాక రామ్ రెడ్డి మాట్లాడుతూ బాత్రూంలో మెయింటినెన్స్ లేక దుర్వాసనలు వెదజల్లుతున్నాయని గుర్తుతెలియని వ్యక్తులు రాత్రి వేళలో మద్యం సేవించి బీర్ సీసాలు పడేసి వెళ్తున్నారని మున్సిపల్ అధికారులు వెంటనే పట్టించుకోని చర్యలు తీసుకోవాలన్నారు కొంపెల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్కులో దీపాలు అలంకారప్రాయంగా మారాయని పార్కులో ఏర్పాటుచేసిన లైట్లు ఊడి కరెంటు వైర్లతో వేలాడుతున్నాయని వర్షాకాలంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాటిని రిపేర్ చేయించి చర్యలు తీసుకోవాలని సూచించారు అదేవిధంగా డస్ట్ పిన్ లో వేసిన చెత్తను వారాల కొద్ది మున్సిపల్ సిబ్బంది సేకరించకపోవడంతో చెత్త పై ఈగలు దోమలు వాలి అంటూ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని వెంటనే మున్సిపల్ అధికారులు పట్టించుకోని ప్రజల సేద తీరే విధంగా పార్కు పనులను చేపట్టాలన్నారు.

## పేద ప్రజల గుండెచప్పుడు కామ్రేడ్ లింగన్న.



కొత్తపల్లి శివకుమార్ సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శిలిలిలి

సూర్యాపేట జులై 31 నిజం చెపుతాం న్యూస్

పీడత ప్రజల పెన్నిధి, పేద ప్రజల గుండెచప్పుడు కామ్రేడ్ లింగన్న ఐదవ వర్ధంతి సందర్భంగా లెనిన్ నగర్ లో మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ పునేం లింగన్న చిన్నప్పటినుండే అజ్ఞాతంలో దళాలతో తిరిగి తాను దలకమాండర్ గా ఎదిగాడు అన్నారు. అనునిత్యం పేదలకు కూడు నీడ గూడు కావాలని తపించిన విప్లవ వీరుడు లింగన్న అన్నారు.ఆదివాసుల కోసం పోడు కొట్టి కోయలకు పంచి గ్రామాలకు గ్రామాలు నిర్మించి ప్రతి ఆదివాసికి, దళితులకు పేదలకు ఇల్లు నిర్మించి పార్టీ ఆధ్వర్యంలో పేదలకు భూములు పంచిన మహోన్నత విప్లవకారుడు కామ్రేడ్ లింగన్న అని అన్నారు.అలాంటి లింగన్నను నరహంతక కేసిఆర్ బూటకపు ఎన్కౌంటర్ చేయించి మరోసారి రాజ్యం యొక్క నైజంను చాటుకున్నారు అని అన్నారు. అలాంటి లింగన్న స్ఫూర్తితో పేద ప్రజల కోసం ముందుండి పోరాడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు చంద్రకళ,ఉపాధ్యక్షులు సూరం రేణుక,సహాయ కార్యదర్శి జయమ్మ,పార్టీ నాయకులు చిత్తలూరి లింగన్న,ఐఎఫ్టియు జిల్లా నాయకులు వాజీద్, వీరబాబు, సురేష్,పద్మ,గుండగాని వెంకన్న, బాలస్వామి, మోహన్, మీనాక్షి, పుప్పాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి పాలాభి షేకం




సూర్యాపేట జులై 31 నిజాం చెపుతాం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీమ్ లీడర్ చీటూరి నిర్మల ఆద్వర్యం లో పాలభి షేకం నిర్వహించారు అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన ఉద్యమ కళా కారులను గుర్తించిన గత ప్రభుత్వం సుమారు 584మందిని ఎంపిక చేసినట్లు చెప్పారు గడిసిన పది సంవత్సరాలు సుమారు 24514 రూపాయలను గౌరవ వేతనం గా అందించడం జరుగుతుందని తెలిపారు ప్రస్తుతం పెరిగిన నిత్య అవసర ధరలకు అనుగుణంగా ఈ రోజు నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అధికారం లోకి వచ్చి సుమారు ఎనిమిది నెలలు అవుతున్నప్పటి కి నాలుగు నెలలు జీతాలు పడక పోవడం తో నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం చొరవ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టివిక్రమార్క కు మరియు సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కు సారధి కళా కారుల జిత బత్యాల పై చర్చించడంతో ఈ రోజు సుమారు ఏడు వేల రూపాయల వరకు పి అర్ సి పెంచడం తో ప్రతి సారధి కళా కారుల కుటుంబాలకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరి కి ధన్యావాదాలు తెలిపారు ఈ కార్యక్రమం లో సారధి కళా కారులు పల్లెల లక్ష్మణ్ గంట భిక్ష పతి కుంద మల్ల నాగ లక్ష్మి పల్లెల రాము ఒంటె పాక ప్రియాంక మేడి ప్రియ దర్శిని ఇంద్రజ తదితరులు పాల్గొన్నారు

## ఒకే ఒక్క గంటలో ఎల్ఐసి పాలసీ క్లైమ్ పరిష్కారం



వినుకొండ జూలై 31 (నిజం చెపుతాం) వినుకొండ ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలో గంట వ్యవధిలో పాలసీ క్లైమ్ ను సీనియర్ బ్రాంచ్ మేనేజర్ డి. శ్రీనివాసరావు బుధవారం పరిష్కారం చేశారు. శావల్యాపురం గ్రామానికి చెందిన చీమలదిన్నె అచ్చయ్య మృతి చెందడంతో పాలసీ చేసిన సీనియర్ ఏజెంట్, ఎండిఆర్టి ఎస్. కోటేశ్వరరావు తక్షణమే క్లెయిమ్ ఫారాలు పూర్తిచేసి కార్యాలయంలో అందజేశారు. బ్రాంచ్ మేనేజర్ ఆదేశాల మేరకు క్లెయిమ్స్ ఏవో ఆర్ రత్నరాజు, ప్రసన్న ఒకే ఒక్క గంట వ్యవధిలో క్లైమ్ పరిష్కారం చేశారు. నగదును నామిని అయిన మృతుడు సతీమణి పేరమ్మ బ్యాంకు అకౌంట్లో జమ చేశారు. అందుకు సంబంధించిన ఓచర్ ను బ్రాంచ్ మేనేజర్, సిబ్బంది, ఏజెంట్ ఆధ్వర్యంలో పేరమ్మకు అందజేశారు. తన భర్త పాలసీకి సంబంధించిన క్లైమ్ నగదును వెంటనే ఇచ్చినందుకు ఎల్ఐసి అధికారులకు, ఏజెంట్ కు పేరమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

## కమలారాం కు కళాసాహిత్య భూషణ్ అవార్డు



వినుకొండ రూరల్ జూలై 31 (నిజం చెపుతాం) అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ పద్మభూషణ్ గుర్రం జాషువా స్మాల్ కళాపరిషత్ దుగ్గిరాల వారి ఆధ్వర్యంలో తెనాలిలో జరిగిన జాషువా వర్ధంతి కార్యక్రమంలో వినుకొండ కు చెందిన ప్రముఖ కవి జి. కమలారాం ని 'కళాసాహిత్య భూషణ్ ' అవార్డుతో సత్కరించటం జరిగిందని సమాఖ్య అధ్యక్షులు యోహాను ప్రకటనలో తెలిపారు. పలువురు ప్రముఖుల, ముఖ్య అతిధుల సమక్షంలో సన్మానం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కమలారామ్ ను పట్టణంలోని లోని పలువురు కవులు, కళాకారులు, ప్రముఖులు అభినందించారు.

## పిల్లలమర్రి శివాలయాలను ఓకె రిజిస్ట్రేషన్ చేయాలి

సూర్యాపేట్ జూలై 31 నిజం చెపుతా%శీ% న్యూస్ :

కాకతీయుల కాలంనాటి పిల్లలమర్రి చారిత్రక శివాలయాలను ఓకె రిజిస్ట్రేషన్ చేయాలని సూర్యాపేట మున్సిపాలిటీ 12 వ వార్డు కౌన్సిలర్ బచ్చలకూరి శ్రీనివాస్ అన్నారు. బుదవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో ఎండోన్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ మహేంద్రకుమార్ కు గ్రామ ప్రజలతో వినతి పత్రం అందజేసి మాట్లాడారు. దేవాలయాల నిర్మాణం నాటి నుండి నామేశ్వరాలయం, ఎరకేశ్వరాలయం, త్రికుటాలయములలో ఉత్సవాలు కలిపి నిర్వహిస్తున్నామన్నారు. వేర్వేరు రిజిస్ట్రేషన్ లతో ఉత్సవాలకు ఇబ్బందులతో పాటు గ్రామంలో వర్గ విభేదాలు మొదలయ్యే అవకాశం ఉందన్నారు. మహాదేవ నామేశ్వర స్వామి దేవాలయలు పేరుతో ఒకటే రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయం సేకరించాలని దేవాదాయ శాఖ అధికారులను కోరారు. ముందుగా ఏసీ మహేంద్ర కుమర్ పదవీ విరమణ సందర్భంగా శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్తులు సాదక్, బంగారి శ్రీనివాస్, రాపర్తి మహేష్, కోడి నాగరాజు, చింత సైదులు, చెరుకుపల్లి రమేష్, బుచ్చిరాములు, వల్లాల రోహిత్, చింత నవీన్, సట్టు సాయి, అర్చకులు సంతోష్ శర్మ తదితరులు ఉన్నారు.



## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రతిఘటన ఉద్యమ నేత, ఆదివాసి ముద్దుబిడ్డ కామ్రేడ్ లింగన్న ఆశయాలకై పోరాడుదాం




సూర్యాపేట్ జూలై 31 నిజం చెపుతా%శీ% న్యూస్ :
సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పూణెం లింగన్న 5వ వర్ధంతి సూర్యాపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో సభ నిర్వహించడం జరిగింది.
అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్ మాట్లాడుతూ కామ్రేడ్ లింగన్న విప్లవద్యమంలో అలుపెరుగని పోరాటాలు నిర్వహించి పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించాడని వారన్నారు.కామ్రేడ్ లింగన్న కూడు గూడు నీడ లేని పేదలని ఐక్యం చేసి భూమి లేని పేదలకు భూమి పంచాడని ఎన్నో గ్రామాల నిర్మాణం చేశాడని ఆ క్రమంలోనే దోపిడిదారులు పెట్టుబడిదారులపై పోరాటం నేర్పాడని మోసం చేస్తున్న వ్యాపారస్తులని సమన్వయంతో కూర్చోబెట్టి మాట్లాడాడని ఆయన అన్నారు. పార్టీ నిబంధనలకు కట్టుబడి నిర్మాణం చేసి ప్రజలని ప్రతిఘటన పోరాటం వైపు మళ్ళించాడని చంద్ర పుల్లారెడ్డి వారసత్వంతో ఆయన పోరాటం చేశాడని వారు అన్నారు. లింగన్నను పట్టుకొని పోలీసులు అరెస్టు చేసే అవకాశం ఉన్నప్పటికీ చిత్రహింసల గురిచేసి కాల్చి చంపారని దానికి కారణం కన్న సంపదపై కన్వేషణ కార్పొరేట్ శక్తులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యం ఒకటే ఈ బూటకపు ఎన్కౌంటర్ చేశారని వారు అన్నారు.లింగన్న ఆశయాల సాధన కోసం పోరాడాలని,అపుడే నిజమైన నివాళి అని వారు అన్నారు.అన%శీ%తరం కామ్రేడ్ లింగన్న కు సంతాపం ప్రకటించి మౌనం పాటించారు. పార్టీ సబ్ డివిజన్ కార్యదర్శులు కునుకుంట్ల సైదులు బొడ్డ శంకర్ %ఖ్టూ% నాయకులు దండి ప్రవీణ్అశోక్ రెడ్డి మండది శ్రీధర్ శశిధర్ శ్రావణ్ లింగన్న అరుణోదయ నాయకులు బొల్క పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ వ్యవస్థ రద్దు చేయాలి..





సూర్యాపేట జూలై 31 నిజ%శీ% చెపుతా%శీ% న్యూస్ :
ఏజెన్సీ వ్యవస్థ రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పెడరేషన్ సూర్యాపేట అధ్యక్షులు కంచుగట్ల నర్సింహా అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్ నుండి తెలంగాణ జేఏసి పిలుపు మేరకు చలో హైదరాబాద్ కు బయలుదేరి మాట్లాడారు. వ్యవసాయ మార్కెట్ లో పని చేసే కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే విధంగా హెచ్ఆర్ఎ, సిఏ లను వర్తింప చేయాలని కోరారు.నేరుగా మార్కెట్ ఆఫీస్ నుండి ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలన్నారు. మార్కెట్ లో ఖాళీగా ఉన్న పోస్టు లను భర్తీ చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు రమణయ్య, గౌరవ అధ్యక్షులు వెంకన్న, కోశాధికారి నామ సైదులు, ఉపాధ్యక్షలు శ్రీనివాస్, సహాయ కార్యదర్శి చంద్ర శేఖర్,విజయ్, హుస్సేన్, రమేష్, రాములు, సైదులు, వెంకన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న కార్యదర్శి ఘన సన్మానం



పెన్ పహాడ్ జూలై 31 నిజం చెపుతాం:
మండల పరిధిలో ధర్మపురం గ్రామపంచాయతీ విధులు నిర్వహించి బదిలీపై వెళుతున్న పంచాయతీ కార్యదర్శి సతీష్ పది సంవత్సరాలు గ్రామ ధర్మాపురం కార్యదర్శిగా సేవలందించినారు బదిలీపై బుధవారం వెళుతున్న ఆత్మకూరు మండలం పాతర్ల పహాడ్ వెళుతున్న సందర్భంగా ఘనంగా సన్మానం చేసినారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నెమ్మది నగేష్ ఉప సర్పంచ్ సత్యనారాయణ ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు అంజయ్య గ్రామ సిబ్బంది శ్యామ్ లక్ష్మయ్య గురువయ్య మరియు తాడు రి లింగయ్య ఎస్బిఐ రాధాకృష్ణ శ్రీను చారి నర్సిరెడ్డి కనకమ్మ మహేశ్వరి గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## వరి నాటు పొలంలో సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసిన రైతులు, రైతు కూలీలు



రుణమాఫీ చేసిన సందర్భంగా మిఠాయిలు పంచుకుని సంబరాలు
తుంగతుర్తి ప్రతినిధి జులై 31 నిజం చెపుతాం
తెలంగాణ రాష్ట్రంలో ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి రైతులు,రైతు కూలీల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో యువ కాంగ్రెస్ నాయకులు, రైతుల ఆధ్వర్యంలో రుణ మాఫీ సంబరాలు నిర్వహించారు. రైతు తన పొలంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే మందుల సామేల్ ల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి మిఠాయిలు పంచుకున్నారు.యువ కాంగ్రెస్ నాయకులు కొండగడుపుల నవీన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కేసీఆర్ గారు మాటలతో కోటలు కట్టి రైతులను,నిరుద్యోగులను మభ్యపెట్టి దశాబ్ద కాలం అధికారం చేపట్టి మోసం చేశారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నియోజకవర్గానికి 3600 చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు ప్రజా సంక్షేమానికి మారుపేరుగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని గత చరిత్రలు చెబుతున్నాయని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు కొండగడుపుల ఎల్లయ్య, బొంకూరి బిక్షం, బొంకూరి సోమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లెపాక సుమన్, బొంకూరి రంజిత్, మరికంటి అశోక్, రైతు కూలీలు తడక మల్ల నరసమ్మ, తడకమల్ల సంధ్య, బొంకూరి జయమ్మ, పద్మ, అనిత, సుజాత, సునీత, లక్ష్మమ్మ,సోమలక్ష్మి తదితరులు పాల్గొన్నారు .

## బిజెపి దేశాన్ని అప్పుల కుప్పగా మార్చారు దేశంలో సిపిఐ నిర్మాణాత్మక పాత్ర పోషిస్తుంది -సిపిఐ జిల్లాకార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు




రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు
హుజూర్నగర్ జూలై 31 ( నిజం చెవుతాం)
దేశాన్ని బిజెపి పాలకులు అప్పుల కుప్పగా మార్చారని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుయల్లవుల రాములు అన్నారు. బుధవారం సూర్యపేట జిల్లా హుజూర్ నగర్ లో సిపిఐ పట్టణ కౌన్సిల్ నిర్మాణ మహాసభ జక్కుల రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో 1947- 2014 వరకు కేంద్రంలోని ప్రభుత్వాలు 55 లక్షల కోట్లు అప్పు చేస్తే 2014- 2024 మధ్యకాలంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో 10 సంవత్సరాలలో అక్షరాల 135 లక్షల కోట్లు అప్పు చేశారన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బడ్జెట్ లో వివక్షత చూపారన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో తెలంగాణకు హామీ ఇచ్చిన 32 అంశాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం పట్టించుకోకపోవడం తెలంగాణ ప్రజలను చిన్నచూపు చూడడమే అన్నారు. వివక్షత చూపుతున్న బిజెపి పాలకుల చర్యలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. తెలంగాణ నుండి ఎన్నికైన బిజెపి ప్రతినిధులు నిధుల వివక్షతపై కేంద్ర బిజెపి పెద్దలను నిలదీసి ప్రజల పక్షాన నిలబడాలన్నారు.దేశంలో తెలంగాణలో సిపిఐ మొదటినుండి నిర్మాణాత్మకమైన పాత్రను పోషిస్తుంది అన్నారు. అన్ని వర్గాల ప్రజల సమస్యలపై, ఆకాంక్షలపై సిపిఐ నిరంతరం ఉద్యమాలు చేపడుతుందన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్,మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి దొంతగాని సత్యనారాయణ, రాష్ట్ర కౌలు రైతు సంఘం కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు యల్లావుల రమేష్, పట్టణ కార్యవర్గ సభ్యులు జక్కుల శ్రీను,జడ వెంకన్న, సోమ గాని కృష్ణ, ఇందిరాల వెంకటేశ్వర్లు, మామిడి వెంకయ్య,యల్లావుల ఉమా,సుందరి పద్మ, చక్రాల స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ ప్రతుల దగ్ధం




తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం హుజూర్నగర్
హుజూర్నగర్ జులై 31 ( నిజం చెవుతాం)
సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో హుజూర్నగర్ పట్టణంలో కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతులను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర కౌలు రైతుల రాష్ట్ర కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయానికి, రైతు కు ఎలాంటి మేలు చేయని బడ్జెట్ పట్ల నిరసన వ్యక్తం చేశారు వ్యవసాయానికి గత కేటాయింపుల కన్నా ప్రస్తుత బడ్జెట్లో తగ్గించి పెట్టారని వారన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తుందని, వ్యవసాయానికి తోడ్పాటు అందించని ఈ బడ్జెట్ను అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర సమితి సభ్యుడు ఎల్లావుల రాములు, దేవరం మల్లేశ్వరి,గుండు వెంకటేశ్వర్లు, దొంతగాని సత్యనారాయణ, రైతు సంఘం నాయకులు పొనుగుపాటి వాసుదేవరావు, జక్కుల రమేష్, మామిడి నరసయ్య, జడ శ్రీనివాస్, ఎల్లావుల రమేష్, సుందరి పద్మ, ఉమా, జడ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ కు అన్యాయం



సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి
హుజూర్నగర్ జూలై 31 ( నిజం చెవుతాం)
కేంద్ర బడ్జెట్లో తెలంగాణను విస్మరించారని పూర్తిగా అన్యాయం జరిగిందని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి అన్నారు బడ్జెట్ విషయంలో ప్రజలు బిజెపిని విస్తరించించాలని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం కు అన్యాయం చేసిందని చెప్పారు బుధవారం హుజూర్నగర్ పట్టణ కేంద్రంలో అమరవీరుల స్మారక భవనంలో నిర్వహించిన సమావేశంలో ఈ సందర్భంగా మల్లు నాగార్జున రెడ్డి హాజరై మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి పూర్తిగా అన్యాయం జరిగిందన్నారు అయినా బిజెపి ఎంపీలు నోరు మెదపలేదని రాష్ట్ర ప్రజలకు వారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులు అన్యాయం చేసిన బిజెపిని కాంగ్రెస్ ప్రభుత్వం నిలదీయడంతో పాటు నిధులు కోసం ఒత్తిడి పెంచాలని సూచించారు ప్రజా వ్యతిరేక విధానాల్లో బిజెపిపై చేసే పోరాటంలో కాంగ్రెస్ ముందుండాలన్నారు బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేసే న్యాయబద్ధమైన పోరాటాల్లో తాము సహకరిస్తామని తెలిపారు రాష్ట్రంలో దేశవ్యాప్తంగా పెరుగుతున్న మతత్వ బిజెపి ప్రమాదాన్ని ఎదిరించడంలో ప్రగతిశీల శక్తులు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు పోరాటాలు ఉధృతం చేయాలని చెప్పారు రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై నిధులు కేటాయించకుండా ఉత్తుత్తి మాటలు చెబితే ఉపయోగం లేదని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా హామీలు అమలు చేయాలని ఖరీఫ్ సీజన్ కు ఎటువంటి షరతులు లేకుండా రైతు భరోసా పెట్టుబడి ఆర్థిక సాయం ఇవ్వాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు జిల్లా కమిటీ సభ్యులు పల్లె .వెంకటరెడ్డి దుగ్గి. బ్రహ్మం వట్టెపు. సైదులు చినపొంగు .నరసయ్య మండల కార్యదర్శి పోసనబోయిన .హుస్సేన్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం. శ్రీను జక్కుల. వెంకటేశ్వర్లు పిన్నపురెడ్డి. వెంకటరెడ్డి పంగా .ఎంకటి తదితరులు పాల్గొన్నారు

## సివిల్ సప్లై హమాలీల అరెస్ట్



అరెస్టును ఖండించిన ఏఐటీసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్
హుజూర్నగర్ జూలై 31 ( నిజం చెవుతాం)
హుజూర్ నగర్ లో సివిల్ సప్లై హమాలీలను అక్రమంగా పోలీసుల అరెస్టు చేయడాన్ని ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడశ్రీనివాస్ ఖండించారు సివిల్ సప్లై కార్మికులు రెండు సంవత్సరాలకు ఒకసారి వేతన ఒప్పందం ప్రకారం పెంచనందున రాష్ట్రవ్యాప్తంగా ఏఐటీయూసీ సివిల్ సప్లై హ మాలి కార్మికులు కు పిలుపునివ్వడం జరిగింది అని కానీ తెల్లవారుజామున పోలీసులు వచ్చి వాళ్ళని అరెస్టు చేసినారని ఈ ప్రజాస్వామ్యంలో తమ హక్కుల కోసం నిరసన చేయడం తప్పని నిరసన చేసే స్వేచ్ఛ కూడా లేదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వమని ఇనుప కంచెలు బద్దలు కొట్టామని మా పరిపాలనలో మీరు ఇందిరా పార్క్ వద్ద నిరసనలు ధర్నాలు చేసుకోవచ్చని అన్నారనిమరి ఈనాడు కార్మికులపై నిర్బంధ అక్రమ అరెస్టులు ఏంటని ఈ అక్రమ అరెస్టును ఏఐటీయూసీ ఖండిస్తుందని హమాలి కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు అరెస్టయినా సివిల్ సప్లై కార్మికులు జక్కుల మల్లయ్య బెల్లంకొండ రామ్మూర్తి ములకలపల్లి రాము గణపవరం సైదులు ఉండగా ఈ కార్యక్రమంలో మేస్త్రి బానోతు సైదులు పండగ వెంకన్న చక్రాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవ చేయడమే నా లక్ష్యం మాజీ మంత్రి దామోదర్ రెడ్డి




పెన్ పహాడ్ జూలై 31 నిజం చెపుతాం:
మండల కేంద్రంలో శ్రీమతి రామ్ రెడ్డి వరుణ్ దినీ దేవి జయంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరం లైన్స్ క్లబ్ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మాజీ మంత్రివర్యులు సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉచిత కంటి పరీక్ష కేంద్రంలో ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకుని ఆపరేషన్ అవసరమైతే మా ఖర్చులతో కంటి ఆపరేషన్లు చేయించడం కొరకు మేము సిద్ధంగా ఉన్నామని 29 గ్రామపంచాయతీలలో ప్రతి గ్రామంలో ఉచిత కంటి పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు మా సేవలు అందిస్తామని ఆయన అన్నారు నా 40 సంవత్సరముల రాజకీయ చరిత్ర లో ప్రజాసేవ చేయడమే నా లక్ష్యం మని ఎప్పుడైనా సొంత లాభం కోసం పనిచేయలేదని ప్రజల సమస్యలు తీరుస్తూ ప్రజల మధ్యలో ఉన్నానని అక్రమ సంపాదనకు ఎప్పుడు తావివ్వలేదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, ఏఐసీసీ సభ్యులు రామిరెడ్డి సర్వోత్తమ రెడ్డి, కొప్పుల వేనారెడ్డి, పోతు భాస్కర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు, అర్థి కేశవులు, నారాయణ ప్రవీణ్ రెడ్డి, గజ్జల సైదిరెడ్డి, సముద్రాల రాంబాబు, గార్లపాటి స్వర్ణ ,నల్లపు రామ్మూర్తి, కత్తి రవీందర్, రాంబాబు, చింతం వెంకటేశ్వర్లు, ఒగ్గు వెంకన్న,
మల్లేపల్లి వీరభద్రం, దొంగరి సోమేశ్వరరావు, కొండేటి బిక్షం రెడ్డి, కేకే వెంకన్న, ముత్తినేని శ్రీను, వెంకట్ రెడ్డి, సునీల్, నవీన్, శ్యామ్సన్ దామోదర్ రెడ్డి, శ్రీనివాసు, ఇటుకల శ్రీనివాసు, ముత్తినేని శ్రీనివాసు, చెరుకు ఉపేందర్ , బండి రామకృష్ణారెడ్డి, జూకూరి గాంధీ, చనగాని రాంబాబు గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగులకు పదవి విరమణ తప్పనిసరి



కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ
కోదాడ, జూలై 31 (నిజం చెపుతాం)
ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరిని కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ అన్నారు. కోదాడ ఆర్టీవో కార్యాలయంలో డి ఎ వో గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న దేవకరణ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డీవో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ... కార్యాలయంలో గత నాలుగు సంవత్సరాలుగా విశిష్టమైన సేవలను దేవకర్ణ అందించారని కొనియాడారురు. కార్యాలయానికి వచ్చిన ప్రజలకు వేగవంతంగా పనులు చేసి వారి మనలను పొందారని పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రశాంతమైన జీవితం కొనసాగించాలని కోరారు. అనంతరం దేవాకర్ణ పదవి విరమణ పొందుతూ ఉండడంతో కార్యాలయంలోని భావోద్వేగానికి లోనయ్యారు. డిప్యూటీ తహసిల్దార్ అనిల్ బాబు, సీనియర్ అసిస్టెంట్లు రాధిక, భవాని, శ్వేత, మతిన్, సిసి విక్రమ్, పావని సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## రేవల్లి మండల పార్టీ యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా పోటీ చేస్తున్న బంగారు శ్రీనివాస్



(నిజాం న్యూస్) రేవల్లి మండలం జులై 30 రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులారా కార్యకర్తలరా యువజన కాంగ్రెస్ నాయకులారా మీ అందరికి నమస్కారాలు ఆగస్టు 5నుండి జరగబోయే యువజన కాంగ్రెస్ తెలంగాణ లో రాష్ట్ర, జిల్లా, అసెంబ్లీ, మండల, యువజన కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలు విత్ ఐ వై సి అనే ఆప్ ద్వారా యూత్ కాంగ్రెస్ ఎన్నికలు జరగనున్నాయి యువకులు 18 సంవత్సరాలనుండి 35 సంవత్సరాల యువతీ, యువకులు నాకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని రెండు చేతులు చాచి అడుగుతున్న.. ఆలోచించండి అవకాశం ఇవ్వండి. 'దేశ తల రాతను మార్చే ఏకైక శక్తి యువత' ఆ యువత పక్షాన మాట్లాడాటానికి కొట్లాడటానికి నేను ఎల్లప్పుడూ ముందు వరసలో వున్నాను ఇక ముందు కూడా వుంటానునా వెనుక ఉన్న వెయ్యి ఏనుగుల బలం మీరు,మీ అందరి మాటను నిలబెడుత మీరిచ్చే ఈ అవకాశన్ని కండ్లకు హద్దుకొని సంపూర్ణ న్యాయం చేసి ఆ పదవికే వణ్ణె తీసుకొస్తా అని మాటిస్తున్నానా దైర్యం మీరు నాకున్న ఆయుధం మీరు, మీరున్నారు నన్ను గెలిపిస్తరనే నమ్మకంతో భరోసాతో బరిలోకి దిగుతున్న

## ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాల ను సినీ నటి రోజ రమనీ ని వివరించిన - డా. అరిఫుద్దీన్



కల్వకుర్తి జులై 31 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ): –ప్రముఖ సినీ,సీరియల్ నటీ రోజ రమనీ ని మర్యాద పూర్వకంగా కలిసిన ప్రగతి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్.ఆరిఫుద్దీన్ త్వరలో జరిగే జాతీయ స్థాయి కార్యక్రమానికి అతిథి గా హాజరు కావాలని భారత దేశ రాజధాని ఢిల్లీలో కలిసి ఆహ్వానించడం జరిగింది.అలాగే ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలకు సినీ రంగం నుండి చేయూత ను అందించాలని కోరారు. ఈ సందర్భంగా తమ సేవ కార్ర్యమాల ను వివరించారు.బొకె,శాలువాతో ఘనంగా సత్కరించారు. సేవ కార్ర్యమాల కు ఎల్లపుడూ సినీ రంగం తరుపున ప్రోత్సాహకం అందిస్తామని ఈ సందర్భంగా రోజ రమని తెలిపారు.

## ఒక్క సి సి కెమెరా 100 మంది పోలిసులతో సమానం



**- సిర్గాపూర్ వలయాది కారి వెంకట్ రెడ్డి**

సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి తుక్కా రెడ్డి జులై 19(నిజం చెపుతాం ) నారాయణ ఖేడ్ నియోజకవర్గం లోని సిర్గాపూర్ మండల ప్రజలు తమ గ్రామాలలోని కూడల్లు.. వ్యాపార సముదయాలు. గోదాములు. వంటి వద్ద. పశు డైరీ పామ్ ల వద్ద సి సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఒక్క సి సి కెమెరా 100 మంది పోలీసులతో సమానమని. సిర్గాపూర్ ఏస్ ఐ వెంకట్ రెడ్డి తెలిపారు బుధవారం నాడు అయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. గ్రామాలలో దొంగతనాలు.పశు అపహారణాలు.ఇతర నేరాల నివారణకు తొడ్పడుతాయని కొత్త వ్యక్తులు గ్రామాల్లో సంచరించిన ఎలాంటి ఆగా ఇత్యలకు పాల్పడిన అలాంటివి వెంటనే గుర్తించుటకు వీలు పడుతుందని. కెమెరాలు ఉంటే నేరస్థులు భయానికి నేరాలు చేయరని చేసిన వారిని పట్టుకోవడంలో ఈ కెమెరాల ధ్వారా సులువు అవుతుంది. కాబట్టి గ్రామాలలో సి సి కెమెరాలు ఏర్పాటు చేసుకొవాలని మండల ప్రజలను అయన కోరారు..

## మాజీ ఎమ్మెల్యే గారిని మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నాయకులు



సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి జులై 31(నిజం చెపుతాం):– నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి అమెరికా పర్యటన ముగించుకొని తిరిగి వచ్చిన సందర్భంగా హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చని అందజేసి శు భాకాంక్షలు తెలియజేసిన సిర్గాపూర్ మండలం మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ సాయ గౌడ్,మాజీ ఎంపీటీసీ కృష్ణ గౌడ్, మీరా?న్ పెట్ మాజీ సర్పంచ్ యాకూబ్, నాయకులు ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా మహాపూర అఈ ఎల్లమ్మ మహొూత్సవ వేడుకలు



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 31 (నిజం న్యూస్) ఆశడామాసంను పురస్కరించుకొని జిల్లా కేంద్రం శివారులో ఉన్న కొండా రెడ్డి చెరువు సమీపంలోగల మహాపుర ఆఈ ఎల్లమ్మ దేవాలయం లో మంగళవారం స్వకుళ సాలి సమాజ్ ఆధ్వర్యంలో అమ్మవారి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారి మూల విరాట్ విగ్రహనికి కుంకుమా భిషేకం, పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ, నైవేద్యం మహా మంగళహారతి నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమంనిర్వహించారు. ఇకార్యక్రమంలో స్వకుళ సాలి సమాజం పట్టణ అధ్యక్షుడు జరంగ్ రమేష్, దేవదత్త డగే, రామకృష్ణ కళ్యాణి మహిళలు భక్తులు స్వకుళ సమాజ్ కుల బాంధవులు పాల్గొన్నారు.

## భరోసా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 31 ( నిజం న్యూస్) జిల్లా కేంద్రంలోని భరోసా కేంద్రాన్ని బుధవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం భరోసా సెంటర్ సభ్యులను కౌన్సిలింగ్ చేయు విధానం రికార్డ్ అప్డేట్ తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు పోక్సో అండ్ రేప్ కేసులు మొత్తం 36 మంది బాధితులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని, అందులో 16 మంది బాధిత మహిళలకు పరిహారం కొరకు పంపడం జరిగిందని భరోసా కేంద్రం సిబ్బంది ఎస్పీ కు తెలిపారు. షీ టీమ్స్ తో కలిసి మహిళాల పై జరుగుతున్న నేరాల కు సంబంధించి అవగాహన కార్యక్రమాలలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలో హింసకు గురైన మహిళలకు ప్రైవేటు మరియు పబ్లిక్ ప్రదేశాలలో కుటుంబంలో మరియు కార్యాలయాలలో, మహిళలకు శారీరక, మానసిక, లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్న బాధిత మహిళలకు భరోసా కేంద్రంలో ప్రత్యేక సేవలు అందించబడతాయని ఎస్పీ తెలిపారు. భరోసా కేంద్రంలో 24 గంటల పాటు మహిళా పోలీసులు అందుబాటులో ఉంటూ బాధిత మహిళలకు భరోసా కల్పించడం జరుగుతుందని,164 స్టేట్మెంట్స్ రికార్డు చేయడం జరుగుతుందని, ఆపదలో ఉన్న మహిళలు అత్యాచారానికి గురైన వారు చిన్నారులకు భరోసా కేంద్రం ద్వారా సరైన సమయంలో రక్షణ వైద్య న్యాయ సహాయం అందిస్తూ నిందితులకు కోర్టు లో శిక్ష పడే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ తెలిపారు.కావున బాధిత మహిళలు ఎవరైనా ఉంటే ధైర్యంగా భరోసా సెంటర్ ను సంప్రదించాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో భరోసా సెంటర్ ఇన్చార్జ్ ఎస్ఐ సునీత, కౌన్సిలర్ అండ్ కోఆర్డినేటర్ ప్రమీల, సపోర్ట్ పర్సన్ దేవి, రిసెప్షనిస్ట్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనం పథకాన్ని అమలు చేయాలి

**- ప్రభుత్వ పాఠశాలలో మూలిక వసతులు కల్పించాలి**



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 31 ( నిజం న్యూస్) ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనం పథకాన్ని అమలు చేయాలి. ప్రభుత్వ పాఠశాలలో మూలిక వసతులు కల్పించాలని పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు సాయికుమార్ అన్నారు. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల,పాఠశాల నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు పిడిఎస్ యు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో ఆఫీస్ ముందు "ధర్నా"నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి పిడిఎస్ యు మండల కార్యదర్శి ప్రసాద్ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ గాలికి వదిలేసిన పరిస్థితి. నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో విద్య రంగా బలోపేతం కోసం అనేక రకాల హామీలు ఇచ్చిన నేటికి అమలు కాని పరిస్థితి ఉన్నది, పెండింగ్ లో ఉన్న 8000 కోట్లకు పైచిలుక స్కాలర్షిప్ , ఫీజ్ ప్రీయంబర్స్మెంట్ విడుదల చేయాలి.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనం పథకాన్ని అమలు చేయాలి. ప్రతి గ్రామానికి విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులను నడిపించాలి. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనంలో నాణ్యత పాటించకపోవడంతో , చాలామంది విద్యార్థులు టిఫిన్ కట్టుకు వస్తున్న పరిస్థితి.లేదా మధ్యాహ్నమే విద్యార్థులు ఇండ్లకు వెళ్లిపోతున్న పరిస్థితి ఉన్నది. విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం విటమిన్స్ బిల్లులు పెంచాలని , ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రంను ఎమ్మార్వో రాములు గారికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా సహాయ కార్యదర్శి గౌస్ , జిల్లా నాయకులు విజయ్ , మండల అధ్యక్షుడు వెంకటేష్ , పిడిఎస్ యు మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు మహేష్ , జిల్లా సహాయ కార్యదర్శి బాలరాజ్ , నాయకులు మహిపాల్ , సురేష్ మోనికా, మామిత, శృతి, అంకిత, లక్ష్మి, శ్యామ్, అశోక్, అనిల్, తోపాటు మిగతా నాయకులు విద్యార్థులు పాల్గొనారు

## సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లులకొరకు - రాష్ట్ర సచివాలయం ముందు ఆగస్టు 2న నిరసన దీక్ష

**- సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి**



కల్వకుర్తి కడ్తాల్ జులై 31 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):– తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పెండింగ్ లో ఉన్న బిల్లుల విషయమై తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వానికి ఎన్ని వినతులు చేసినా ప్రభుత్వం నుండి చలనం లేదని రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 2019 - 2024 కాలవ్యవధిలో సర్పంచులుగా కొనసాగి రాష్ట్రవ్యాప్తంగా సొంత గ్రామ పంచాయతీ పరిదులలో అప్పటి ప్రభుత్వ సూచనలు, ఆదేశాల మేరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, గ్రామ పంచాయతీలలో వీధిలైట్ల నిర్వహణ, అంతర్గత మురుగు కాలువల ఏర్పాటు, పల్లె ప్రకృతి వనం, రైతు వేదిక, వైకుంఠధామం, మనఊరు – మనబడి, పల్లెప్రగతి, మిషన్ భగీరథ లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యంతో చేపట్టి తెలంగాణ గ్రామ పంచాయతీలను దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడంలో మా వంతు కృషి చేయడం జరిగిందని అదేవిధంగా పారిశుధ్య నిర్వహణలో విప్లవాత్మకమైన మార్పును ప్రవేశపెట్టి ప్రజలతో, గ్రామపంచాయతీ సిబ్బంది తో మమేకమై గ్రామాలను ఆరోగ్యవంతమైన గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దడం జరిగిందని సంఘం అధ్యక్షుడు తెలియజేసారు. అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం నుంచి సరైన సమయంలో నిధులు అందకపోయినా సొంత గ్రామాన్ని అభివృద్ధి చేయాలి, ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే క్రమంలో సొంత డబ్బులు వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఈ క్రమంలో ప్రభుత్వం నుండి మేము అధికారంలో ఉన్నప్పుడు గాని, మా పాలకమండలి గడువు ముగిసి ఆరు నెలలు కావోస్తున్నాగాని ఇప్పటికీ మా యొక్క పెండింగ్ బిల్లులు అందక 12,769 గ్రామపంచాయతీ సర్పంచుల యొక్క బాధలు వెలకట్టలేనివని అదేవిధంగా పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు అందక సిబ్బంది పడుతున్న బాధలు మరియు గ్రామాలలో అస్తవ్యస్తమౌతున్న పారిశుద్ధ్య నిర్వహణ వ్యవస్థను చూసి మా మనసులు చలించిపోతున్నాయని తెలిపారు.గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు అప్పులు చేసి ఖర్చుపెట్టిన సర్పంచులు బిల్లులు అందక ఆత్మహత్యలు చేసుకున్నారని ఇట్టి విషయమై అధికారులకు, ప్రభుత్వానికి,గవర్నర్ కి విన్నవించినా ఫలితం శూన్యంగా ఉందని తెలిపారు. దేశానికి పట్టుకొమ్మలైన గ్రామ పంచాయతీలను అభివృద్ధి పరచడంలో భాగస్వామ్యులమైన మా సర్పంచుల యొక్క పెండింగ్ బిల్లులు చెల్లింపులో జాప్యం వహిస్తున్న ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా ఆగస్టు 2 వ తేదీన ఉదయం 10 గంటలకు తెలంగాణ రాష్ట్ర సచివాలయం ముందు గాంధేయ మార్గంలో నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయనైనది.కావున సర్పంచు సోదర,సోదరీమణులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనాలని అధ్యక్షుడు పిలుపునిచ్చారు.

## నాటు సారా తయారి వస్తువులు నిలువ ఉంటే కఠిన చర్యలు తీసుకుంటాం

**- ఎక్సైజ్ సీ.ఐ బద్యానాథ్ చౌహాన్**



కల్వకుర్తి అమనగల్ జులై 31 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):–అమనగల్లు మండల ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో వ్యాపారస్తులు, కిరాణ షాపుల నిర్వాహకులతో సీఐ బాధ్య నాద్ చౌహాన్ సమావేశం నిర్వహించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని సారా రహిత రాష్ట్రంగా నిలపాలనే లక్ష్యంగా ప్రభుత్వ నిబంధనల మేరకు నాటు సారా అరికట్టడంలో భాగంగా బుధవారం అమనగల్లు ఎక్సైజ్ కార్యాలయంలో వ్యాపారస్తులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు నాటు సారా తయారి వస్తువులు బెల్లం, పట్టిక, ఇప్పపువ్వు, తదితర వస్తువులు విక్రయించినా, వాటిని నిల్వ ఉంచుకున్న కఠిన చర్యలు తీసుకుంటామని వ్యాపారస్తులకు, కిరాణ షాపులకు, సంఘం సభ్యులకు వివరించడం జరిగింది. అదేవిధంగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ట్రాన్స్ పోర్ట్ నిర్వాహకులు సారా తయారికి సంబంధించిన వస్తువులు సరఫరా చేయవద్దని ఆదేశిస్తూ స్థానిక తహశీల్దార్ ముందు బైండోవర్ చేయడం జరిగిందన్నారు, ఈ సమావేశంలో కిరాణా షాపుల నిర్వాహకులు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్యంతో చనిపోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ



(నిజం న్యూస్) పెబ్బేరు మండలం జులై 31 పెబ్బేర్ పట్టణంలోని ఒకటో వార్డు లో జంపన్న అనే వ్యక్తి అనారోగ్యం కారణంగా మృతి చెందడం జరిగింది. వీరికి ముగ్గురు సంతానం వీరిది నిరుపేద కుటుంబం విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ గారు మృతుని కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు అలాగే మహాజన అమాలి సంఘం వారు అధ్యక్షుడు కే జగదీష్ అధ్యక్షుడి ఆధ్వర్యంలో 5000 రూపాయలను ఆర్థిక సాయం అందజేశారు కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని చెప్పారు.

## యువత సేవగుణం కలిగి ఉండాలి

**- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 31 ( నిజం న్యూస్)జిల్లా కేంద్రంలోని సిటిజన్ క్లబ్ లో మంగళవారం నారాయణపేట జిల్లా యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ప్రారంభించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... రక్తదానం మహాదానం అని, తలసేమియా, క్యాన్సర్, మెడికల్ ఎమర్జెన్సీ పేషెంట్లు, ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారికి ఎక్కువగా రక్తం అవసరం ఉంటుందని అలాంటి వారికి రక్త దానం చేయడం అనేది ఒక గొప్ప సామాజిక సేవా కార్యక్రమం అని తెలిపారు. నారాయణపేట జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా రక్తదానం చేయడం, పేద విద్యార్థులకు అందిస్తున్న సేవలు, పేదలకు నిత్యవసర సరుకులు అందజేయడం వంటి సేవలు ఎంతో అభినందనీయమని యువశక్తి ఫౌండేషన్ టీమ్ ని ఎస్పీ అభినందించారు.యువత సేవా మార్గంలో నడవాలని ఇతరులకు సహాయం చేయాలని సేవాగుణం కలిగి ఉండాలని యువ శక్తి ఫౌండేషన్ స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ సేవా భావంతో మెలగాలని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి ఎన్ లింగయ్య , ఎస్ఐ వెంకటేశ్వర్లు, యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కాగితాల మధు, జిల్లా ఫౌండేషన్ ప్రెసిడెంట్ ప్రవీణ్, డైరెక్టర్ గణేష్,మనోజ్, శివ, నవీన్, యువకులు తది తరులు పాల్గొన్నారు.

## తుర్కపల్లిలో పట్టపగలు తాళం వేసిన ఇంట్లో చోరీ

**- 5 తులాల బంగారం 70 తులాల వెండి అపహరణ**

నారాయణఖేడ్ నిజాంపేట్ ప్రతినిధి జులై 31(నిజం చెపుతాం):–నారాయణఖేడ్ మండలం తుర్కపల్లి గ్రామంలో తాళం వేసిన ఇంటి తాళాలు పట్టపగలు పగులగొట్టి బంగారు వెండి అభరణాలు నగదు చోరీ చేశారు నారాయణఖేడ్ మండలం తుర్కాపల్లి గ్రామానికి చెందిన కుర్మా అంజిగొండ తల్లికిష్టమ్మ కలిసి నారాయణఖేడ్ బంధువు అంతక్రియలు వెళ్ళాడు అంజిగొండ భార్య శారద మంగళవారం మధ్యాహ్నం ఇంటికి తాళం వేసి పొలం పనులకు వెళ్ళింది గుర్తు తెలియని దొంగలు తాళం పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు రాత్రి 7 గంటలకు తల్లి కిష్టమ్మ భార్య శారద ఇంటికి వచ్చి పరిశీలించగా బీరువా తాళం తీసి ఉండడంతో వెళ్లి చూడగా 5 తులాల బంగారు ఆభరణాలు 70 తులాల వెండి ఆభరణాలు రూ.32 వేల నగదు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## పదవి విరమణ పొందిన ఏఎస్ఐ ఇస్మాయిల్ ఘన సన్మానం



ఊర్కొండ న్యూస్ జులై 31 నిజం చెబుదాం నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పోలీస్స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఇస్మాయిల్ 40 ఒక సంవత్సరాలు డ్యూటీ చేసి పోలీస్ జీవితంలో ఎలాంటి తప్పులు చేయకుండా తన డ్యూటీ తన నిజాయితీగా చేస్తూ గొప్ప పేర్కొన్న వ్యక్తి ఊరుకొండ ఎస్సై వీరబాబు మాట్లాడుతూ కన్నీటి పర్వమయ్యాడు. సీఐ. డీఎస్పీ మాట్లాడుతూ తన పనితనాన్ని గొప్పగా వివరించారు. డీఎస్పీ మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్ ఇతర గవర్నమెంట్ డిపార్ట్మెంట్ల పదవి విరమణ పొందవలసి ఉంటుందని మనం ఎన్ని రోజుల డ్యూటీలో ఉన్న మన మంచితనమే మనం వెంబడి వస్తుందని. డబ్బు అహంకారము ఏది పనికిరాదని. ఉన్నన్ని రోజులు మంచి సర్వీస్ చేసి ప్రజలకు సేవలు అందించి ఆఫీసర్లతో మంచిగా కలిసిమెలిసి ఉండాలని. మంచి పేరు తెచ్చుకోవాలని డి.ఎస్.పి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి వెంకటేశ్వర్లు. సీఐ నాగార్జున. ఎస్సైలు వీరబాబు.మహేందర్. మాధవరెడ్డి.రామచందర్ జి. ఇతర పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## కాలువలో పడి యువకుడి మృతి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 31, (నిజం చెబుతాం):–నిజామాబాద్ నగరంలోని గాయత్రి నగర్కు చెందిన సాయి కుమార్ (21) నగర శివారులోని బోర్గాం వద్ద ఉన్న కల్లు దుకాణంలో మద్యం సేవించి కాలువలో పడి మృతి చెందినట్లు 4వ టౌన్ పోలీసులు తెలిపారు. లేబర్ పనులు చేసే సాయి కుమార్ బోర్గాం వద్ద ఉన్న కల్లు దుకాణంలో మద్యం తాగి మత్తులో పక్కనే ఉన్న కాలువలో జారి పడి మృతి చెందినట్లు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఘనంగా జర్నలిస్ట్ రోషయ్య జన్మదిన వేడుకలు



కురవి,నిజంచెపుతాం,జూలై, 31: కురవి టియూడబ్ల్యూజె (ఐజేయు) మండల ఉప అధ్యక్షులు,మాల మండల బాధ్యులు గండమాల రోషయ్య జన్మదిన వేడుకలు భాగంగా మంగళవారం మండల కేంద్రం ఐజేయు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా సంఘం జిల్లా అధ్యక్షుడు సి.హెచ్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని జర్నలిస్ట్ రోశయ్యకు శాలువలు కప్పి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్,తెలంగాణ ఉద్యమకారుడు గూగులోతు రవి నాయక్,టియుడబ్ల్యూజె (ఐజేయు) జిల్లా దాడుల నియంత్రణ కమిటీ కో-కన్వీనర్ బేతమల్ల సహదేవ్,కురవి సంఘం ప్రధాన కార్యదర్శి తేజావత్ ప్రమోద్ నాయక్,సిరోలు మండల ప్రధాన కార్యదర్శి మడ్డి వీరన్న,ఉద్యమ కళాకారుడు పేరల గణేష్, సంఘం నాయకులు సీనియర్ జర్నలిస్ట్ భరత పురపు వీరన్న,గండమాల అశోక్,దూదికట్ల రవీంద్ర చారి,పెదబోయిన శ్రీశైలం,నిలుగొండ రాజు,కొప్పుల శ్రీనివాస్,కమటం నాగేశ్వరరావు,సోషల్ మీడియా దడిగల రవి,పెద్దమముల సాయి,నిమ్మశేటి మహేష్, పిడమర్తి ఉపేందర్,మండల జనసేన పార్టీ అధ్యక్షుడు బూర్గుల ఉపేందర్, రాందాస్ నాయక్, పాల్గొన్నారు.

## చత్రు తండా రోడ్డు పనులను ప్రారంభించాలి

**- గుగులోత్ శేఖర్ నాయక్**


**- నాటువేసి నిరసన తెలిపిన తండవాసులు.**



మహబూబాబాద్ బ్యూరో జూలై 31 (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం చత్రుతండ రోడ్డు పనులను ప్రారంభించి వెంటనే పూర్తి చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మరి కంటెస్టెడ్ స్వతంత్ర ఎంపీ గూగులోత్ శేఖర్ నాయక్ అన్నారు .బుధవారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని జామ తండ శివారు చత్రుతండకు గత ప్రభుత్వం హాయంలో రైస్ మిల్లు నుంచి శత్రు తండా వరకు సుమారు ఒక కిలోమీటర్ పనులకు శంకుస్థాపన చేసినప్పటికీ ఏటీడీఓ అధికారులు కాంట్రాక్టర్లు ఇప్పటివరకు రోడ్డు పనులను పూర్తి చేయలేదన్నారు ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులుకు ఆసుపత్రి వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు ఈ క్రమంలో నడవడానికి వీలు లేకుండా బూరధమయమైన రోడ్డుపై నాటు వేసి నిరసన తెలుపామన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో .గుగులోత్ బిక్కు, గుగులోత్ జగన్, గుగులత్ సర్వన్ ,గుగులోత్ లాలు, మరి తదితరులు పాల్గొన్నారు.

## కురవి మండలం లో సమీకృత రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలి

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి.**



కురవి,నిజంచెవుతాం,జూలై, 31:కురవి మండలం అయ్యగారిపల్లి గ్రామంలో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్,శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ కి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు.తెలంగాణ శాసనసభ సమావేశాల సందర్భంగా ప్రభుత్వ విప్ డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ ని నల్లు సుధాకర్ రెడ్డి కలిసి నియోజకవర్గానికి ఒకటి చొప్పున సమీకృత రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వా నిర్ణయానికి అనుగుణంగా మన నియోజకవర్గానికి చెందిన పాఠశాలలను అయ్యగారి పల్లి గ్రామంలో నేషనల్ హైవే పక్కన దాదాపు 30 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నందున,డోర్నకల్ మరిపెడ సీరోల్ చిన్న గూడూరు మండలాలకు కూడలిగా,నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటుంది కాబట్టి ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయడానికి చొరవ చూపాలని వారికి వినతి పత్రం అందజేయడం జరిగినది.సరైన వర్షాలు లేక ఈ ప్రాంతంలో చెరువులు కుంటలలో నీరు రానందున వెంటనే ఎస్సారెస్పీ జలాలచే చెరువులు కుంటలు నింపడానికి సంబంధిత మంత్రితో మాట్లాడాలని కోరారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ..త్వరలో స్థల పరిశీలన చేసి ఏర్పాటుకు కృషి చేద్దామని హామీ ఇచ్చారు.

## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గడ్డి మందు పిచికారి



చెన్నరావుపేట్ రిపోర్టర్ 31(నిజం న్యూస్ )ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో చెన్నరావుపేట లో గల ఎస్ సి కాలని లోని వీధుల వెంట యూత్ సభ్యులు తమ సొంత డబ్బులతో గడ్డి మందు పిచికారి చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మాట్లాడుతూ గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు గ్రామం లో గడ్డి,చెత్త బాగా పెరిగి వీధులన్నీ అపరిశుభ్రంగా ఉన్నాయి దీని వల్ల దోమలు బాగా పెరిగి గ్రామం లో రోగాలు ప్రబలకుండా ఉండాలనే సదుద్దేశంతో యూత్ సభ్యులు తమ సొంత డబ్బులతో వీధుల వెంట గడ్డి మందు పిచికారి చెయ్యడం జరిగింది మరియు ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చెయ్యాలని మాకు ఉంది కానీ ఆర్థికంగా గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు,అధికారులు,మండల నాయకులు అండగా నిలబడితే మేము ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేసి గ్రామ అభివృద్ధిలో మా వంతు కృషి చేస్తామని తెలియజేస్తున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు మదసి ప్రవీణ్,కార్యదర్శి బొమ్మలాంటి సాగర్,గ్రామ పెద్దలు రమేష్ ,సమ్మయ్య,మాజీ అధ్యక్షుడు జంగిలి కిరణ్,బారపాక నవీన్ తదితరులు పాల్గొన్నారు..

# పోలీస్ శాఖకి అందించిన సేవలు అమోఘం





రామగుండం జులై 31, నిజం న్యూస్. కుటుంబ సభ్యులతో కలిసి జీవితం ఆనందంగా గడపాలి అధికారులకు, సిబ్బందికి ఎల్లప్పుడూ.. అండగా ఉంటాం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్రామగుండం పోలీస్ కమిషనరేట్ లోని,పోలీస్ శాఖ నందు సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన ముగ్గురు ఎస్ఐ లను ఈరోజు రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో.. రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్,(ఐజి) పాల్గొని పదవీ విరమణ పొందుతున్న ముగ్గురు పోలీసు అధికారులను వారి కుటుంబ సభ్యుల తో కలిసి శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పదవీ విరమణ పొందిన, ఎం. రాజేంద్ర ప్రసాద్ సబ్ ఇన్స్పెక్టర్. 1981 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా ఎంపికై అంచలంచలుగా ఎదిగి 43 సంవత్సరముల 14 రోజులు విధులను నిర్వర్తించడం జరిగింది. దత్తు ప్రసాద్ శర్మ సబ్ ఇన్స్పెక్టర్ ,1982 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా వచ్చి అంచలంచలుగా సర్వీసులోని 41 సంవత్సరముల 11 నెలల, 8 రోజులు విధులను నిర్వర్తించడం జరిగింది. అబ్దుల్ సత్తార్ ఎస్ ఐ, 1983 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా వచ్చి అంచలంచలుగా సర్వీసులోని 41 సంవత్సరముల 29 రోజులు విధులను నిర్వర్తించడం జరిగింది.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.... గతంలో పోలీసు వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితుల నందు సంఘవిద్రోహశక్తులతో పోరాడి కీలకంగా విధులను నిర్వర్తించి ప్రస్తుతం పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా ఉండడానికి గల కారణమైన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి పదవీ విరమణ పొందుతున్నందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు. పదవీ విరమణ పొందిన తర్వాత వచ్చే ప్రయోజనాలను త్వరగా అందించాలని సిబ్బందికి తెలియజేశారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ఎటువంటి అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. పదవి విరమణ పొందిన అధికారులను ప్రభుత్వ వాహనంలో ఇంటి వరకు సాగనంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, గోదావరి ఖని ఏసీపీ రమేష్, పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్, టాస్క్ ఫోర్ సి ఏ సి పి మల్లారెడ్డి, సి సి ఎస్ ఏ సి పి వెంకటస్వామి, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, సురేంద్ర, ఏఓ అశోక్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, మల్లేషం, శ్రీనివాస్, మధు, వామన మూర్తి, సూపరింటెండెంట్ లు ఇంద్ర సేనా రెడ్డి, సంధ్య, మనోజ్ కుమార్, సిసి పవన్ రాజ్, గౌస్ రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లా కుంట పోచలింగం, స్వామి, పదవి విరమణ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం కమీషనరేట్‌లో ఘనంగా 75వ వన మహోత్సవ కార్యక్రమం






రామగుండం జులై 31, నిజం న్యూస్. మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత..పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంతో దోహదపడుతుంది పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్,ఐజిరామగుండం పోలీస్ కమిషనరేట్ లో..ప్రతి ఒక్కరు " ఈచ్ వన్ ప్లాంట్ వన్ " అనే నినాదం తో .. మొక్కలు నాటి సంరక్షించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్, ఐజి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వర్తిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో బాగంగా.. ఈరోజు రామగుండము పోలీస్ కమీషనరేట్ ఆవరణలో రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్,(ఐజి) పోలీస్ అధికారులు, విద్యార్థిని విద్యార్థులతో తో కలిసి మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ... జీవరాశి మనుగడ, పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సమతుల్యతను కాపాడటం లలో మొక్కలు ప్రధాన పాత్ర పోషిస్తాయి. మొక్క చెట్లుగా ఎదిగి అవి కార్బన్ డై ఆక్సైడ్ తీసుకోని మనకు తిరిగి ఆక్సిజన్ అందించి మనల్ని కాపాడేందుకు అంతగా కృషి చేస్తుందని అన్నారు. భూ భాగములో జీవ కోటికి అత్యంత అవసరైమన వాటిలో మొక్కలు ప్రధానమైనవనీ భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలన్న, వర్షాలు కురవాలన్నా, కాలుష్యం నివారణ చేయాలన్న చెట్లు నాటడం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. మొక్కలు నాటడం వలన పచ్చదనాన్ని పెంచి వాతావరణ కాలుష్యాన్ని తగ్గించి, పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందన్నారు.పచ్చదనం లేకుంటే వాతావరణ కాలుష్యం ఏర్పడి ప్రతి ఒక్కరు అనారోగ్యం పాలవుతున్నారని, మొక్కల పెంపకంతో మానవ మనుగడ సాగుతుందని, ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని, మనల్ని మనం కాపాడుకోవడం కోసం , భావితరాలకు సమతుల్య వాతావరణం చక్కటి ఆహ్లాదకరమైన వాతవరణం అందించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి ఇతరులతో కూడా చెట్లను నాటెల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, గోదావరి ఖని ఏసీపీ రమేష్, పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్, టాస్క్ ఫోర్ సి ఏ సి పి మల్లారెడ్డి, సి సి ఎస్ ఏ సి పి వెంకటస్వామి, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, సురేంద్ర, ఏఓ అశోక్ కుమార్, కమీషనరేట్ పరిధి సీఐఐ లు, ఎస్ఐ లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, మల్లేషం, శ్రీనివాస్, మధు, వామన మూర్తి, సూపరింటెండెంట్ లు ఇంద్ర సేనా రెడ్డి, సంధ్య, మనోజ్ కుమార్, సిసి పవన్ రాజ్, గౌస్, అటవీ శాఖ అధికారులు, రామగుండం ప్రభుత్వం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం గెలిచింది- అన్యాయం, అవినీతి ఓడిపోయింది....

**- అధికారులు ఇకనైనా కోర్టులను గౌరవించండి**

**- భూక్య శ్రీనుకు సంబంధించిన భూములను సర్వే చేయాలి**

**- బోడ రమేష్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మహబూబాబాద్**



మహబూబాబాద్ బ్యూరో జూలై 31 (నిజం న్యూస్) హైకోర్టు తెలంగాణ కోర్టు ఆవరణలో ఒక అగ్ర కులానికి చెందిన వ్యక్తిపై ఒక గిరిజన లంబాడి కులానికి చెందిన వ్యక్తి హైకోర్టులో రెండుసార్లు కేసు గెలిచిన సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ ఒక గిరిజన లంబాడి కుటుంబానికి చెందిన భూక్య శ్రీను మరియు తన కుటుంబ సభ్యులు తనకు వారసత్వంగా సంక్రమించిన భూమి కోసం దాదాపు 15 సంవత్సరాలుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని నమ్ముకుని చట్టపరంగా న్యాయం పొందాలని ఆశతోటి ఎన్నో వడిదడుగులను, ఎన్నో అవమానాలను, ఎన్నో దాడులను ఎదుర్కొని ఈ న్యాయపోరాటంలో ఈ 15 సంవత్సరాల కాలంలో ఆర్థిక పరిస్థితి బాగాలేక, కడు బీదరికంలో ఉండి తన కుటుంబ సభ్యులను ఎంతోమందిని పోగొట్టుకొని, న్యాయం గెలవాలంటే కోర్టును నమ్ముకోవాలని ఉద్దేశంతో, మొండి పట్టుదల తోటి ఎదురుచూసి ఈరోజు హైకోర్టులో కేసును గెలుపొందారు. మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ మండలం శనిగపురం రెవిన్యూ పరిధిలో వీరారం తండాకు చెందిన భూక్య శ్రీను మరియు వారి కుటుంబ సభ్యులకు సంబంధించిన భూమి సర్వే నంబర్ 275, 278, 279 లలో సర్వే నెంబర్ 275లో 15 ఎకరాల 31 గుంటలు, సర్వేనెంబర్ 278లో 27 ఎకరాల 10 గుంటలు, సర్వేనెంబర్ 279లో 6 ఎకరాల 34 గుంటలు, ఈ భూమి తన తాతలకు 1973- 74 సంవత్సరంలో 38/%జు% టెనెన్స్ యాక్ట్ ద్వారా సంక్రమించిన భూమిని కొన్ని సంవత్సరాలు వ్యవసాయం చేసిన అనంతరం తమ అవసరాల కోసం డాక్టర్ జన్నపురెడ్డి ప్రమోద్ రెడ్డి, జనపరెడ్డి మంజుల, సింగం మనోహర్, వద్ది వీరన్న, కుంచారపు వెంకటేశ్వర్లు, రామడుగు బ్రహ్మయ్య, వేల్పుల మనోరమ లతోపాటు మరి కొంతమందికి కొంత భూభాగం మాత్రమే అమ్మితే. గిరిజన లంబాడి కులానికి చెందిన, నిరక్షరాస్యులైన వారి అమాయకత్వాని అదునుగా చూసుకుని వారికి తెలవకుండానే వారికి ఉండబడిన భూములను మొత్తం అక్రమంగా ఆక్రమించుకొని, అక్రమ నిర్మాణాలను నిర్మించుకుంటున్నారు. ఈ విషయంపై భూక్య శ్రీను మరియు వారి కుటుంబ సభ్యులు చట్టాన్ని నమ్ముకొని దాదాపుగా 15 సంవత్సరాలుగా జిల్లా కోర్టు యందు మరియు హైకోర్టు యందు గెలిచిన కూడా అవినీతికి, అక్రమాలకు, లంచాలకు ఆశపడే అధికారులు చట్టాన్ని కూడా గౌరవించకుండా చిల్లర డబ్బులకు కకృతి పడి భూక్య శ్రీను మరియు వారి కుటుంబ సభ్యులకు అన్యాయానికి గురి చేశారు. గత సంవత్సరం 2023వ సంవత్సరంలో ఒక గిరిజన లంబాడి కుటుంబానికి చెందిన వ్యక్తి హైకోర్టును ఆశ్రయించి తన భూములు సర్వే చేసి మా భూములు మాకు ఇప్పించాలని హైకోర్టు నుండి సర్వే ఆర్డర్ కాపీ తీసుకు వచ్చిన కూడా అవినీతి అధికారులు సహకరించలేకపోయారు. అగ్రవర్ణానికి చెందిన వ్యక్తి పై ఒక గిరిజన లంబాడ వ్యక్తి హైకోర్టు ద్వారా సర్వే చేయడానికి ఆర్డర్ కాపీ తీసుకు వస్తే దానిని అగ్రవర్ణానికి చెందిన ప్రమోద్ రెడ్డి మరియు అతని అనుచరులు సర్వే చేయనీయకుండా స్టే కాపీ తీసుకోవడం జరిగింది. ఇది చాలా బాధాకరం అయినా కూడా కుంగి పోకుండా న్యాయాన్ని, చట్టాన్ని నమ్ముకుని ఈరోజు తనపై సర్వే చేయకుండా స్టే తీసుకొచ్చిన అదే హైకోర్టులో ప్రమోద్ రెడ్డి పై విజయం సాధించాడు. ఇకనైనా అధికారులు చట్టాన్ని గౌరవించి, న్యాయం వైపు నడవాలని కోరుతూ శ్రీనుకు సంక్రమించిన భూమి సర్వే నెంబర్ 275, 278, 279 లలో హైకోర్టును గౌర విస్తూ సర్వే చేసి, హద్దులు సూచించి గిరిజన లంబాడి కులానికి చెందిన భూక్య శ్రీనుకు మరియు వారి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూక్య శ్రీను నాయక్, భూక్య రవీందర్ నాయక్, వీరు నాయక్, రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏ ఇబ్బంది రావద్దు



**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**- అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.**

**- ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలి.**

ఏటూరునాగారం(ములుగు) జూలై31 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:బాల సదనంలో విద్యార్థులు ఏ ఒక్కరు ఇబ్బంది పడకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు.బుదవారం ములుగు జిల్లా కేంద్రం లోని బాల సదరం ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణ లత లెనినాతొ కలసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాలసదనంలోని వసతులు , సౌకర్యాలను, పడుకునే గది తదితర గదులను, రికార్డులను పరిశీలించారు.బాలసదనములో ఉన్నటువంటి పిల్లల వివరములు వారు చదువుతున్న తరగతి, స్కూల్ వివరాలు, ఎంతమంది విద్యార్థులు ఉన్నారు, బాల సదరం నిర్వహణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి సదరంలో అందుతున్న సేవాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బాల సదానంలో విద్యార్థులకు ఇబ్బందులు పడకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నాణ్యమైన భోజనం పెట్టాలని సూచించారు. ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని



పేర్కొన్నారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు చక్కగా చదువుకునేలా వారిని ప్రోత్సహించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ సుమతి, డిసిపియూ బాలల పరిరక్షణ అధికారి కృష్ణవేణి, బాలసదనం చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ సంధ్య, కౌన్సిలర్ రాణి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డ్ కార్యదర్శిగా వాంకుడొత్ బాలాజీ నాయక్ నియామకం





మహబూబాబాద్ బ్యూరో జూలై 31 (నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా ఉమ్మడి పరీక్షల నిర్వహణ కోసం మూడు సంవత్సరాల కాలానికి కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ కమిటీ జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అధ్యక్షతన జిల్లాలో ఉన్న ముగ్గురు మండల విద్యాశాఖ అధికారులు రాము, ఫుల్ చంద్, శ్రీదేవి , ఏసీజీ శ్రీరాములు, ప్రధానోపాధ్యాయ సంఘ జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ లచ్చిరాం నాయక్, ప్రధానోపాధ్యాయులు బాణోత్ శంకర్ నాయక్, కార్యాలయ సూపర్ డెంట్ ఉమామహేశ్వర్ లు సమావేశం అయి ఈ నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది ఈ కమిటీ మూడు సంవత్సరాల పాటు తమ విధులను నిర్వహిస్తోంది ఈ కమిటీకి సెక్రటరీ గా నేరడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాంకుడొత్ బాలాజీ నాయక్, మరియు అసిస్టెంట్ సెక్రటరీ గా సమ్మెట సతీష్ ని ఎన్నుకోవడం జరిగింది అదే విధంగా ఈ కమిటీ లో ప్రధానోపాధ్యాయులు, ప్రైవేట్ పాఠశాల ప్రిన్సిపాల్ లు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ లు సభ్యులు గా ఉంటారు ఈ కమిటీ జిల్లాలో పరీక్షల నిర్వహణ మరియు పదవ తరగతి వారికి ప్రత్యేక స్టడీ మెటీరియల్స్ అన్ని ఈ కమిటీ ద్వారా నిర్వహిస్తారు . తమ ఎన్నికకు సహకరించిన జిల్లా విద్యాశాఖ అధికారి రామారావుకి, మరియు ప్రధానోపాధ్యాయుల సంఘ జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ లచ్చిరాం నాయక్ లకు ధన్యవాదాలు తెలియజేసారు

# నేరడ జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో టాయిలెట్ సమస్యను పరిష్కరించాలి

**- ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల సందర్శన.**

**- ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కో-కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు.**




కురవి,నిజంచెపుతాం,జూలై, 31:ఎస్ఎఫ్ఐ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో నేరడ గ్రామంలో ఉన్నటువంటి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ని సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా జ్యోతిబసు మాట్లాడుతూ నేరడ జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో టాయిలెట్స్ సరిగా లేకపోవడం వలన విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు,100 మంది విద్యార్థినులకు నాలుగు టాయిలెట్స్ ఉండడం గమనర్వం.కావున నేరడ గ్రామంలో ఉన్నటువంటి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో తక్షణమే టాయిలెట్స్ ని నిర్మించాలని ఎస్ఎఫ్ఐ కురవి మండల కమిటీ తరపున డిమాండ్ చేస్తున్నాం,.లేని యెడల విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు కొలిపాక వీరేందర్ నాయకులు స్వప్న,సునీత,రేష్మ,రమేష్,సునీల్,చంటి తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం మూడవ డివిజన్ లో వడగండ్ల వానకు దెబ్బతిన్న ఇళ్లకు ఆర్థిక సహాయం

రామగుండం జులై 31, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: రామగుండం నియోజకవర్గంలోని,మూడవ డివిజన్ జంగాలపల్లి ,మేడిపల్లి మరియు మేర కాలనీ వడగండ్ల వాన , మరియు గాడుపు దుమారాలకు, అప్పట్లో.. (ఎండాకాలంలో) ప్రజల రేకుల షెడ్ల ఇండ్లు రేకులు పగిలిపోవడం మూలాన వారు ఎంతో ఆవేదన చెందినారు. దాన్ని స్థానిక మూడో డివిజన్ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్ మరియు మూడో డివిజన్ బీసీసీఎల్ అధ్యక్షుడు మెరుగు తిరుపతి వారి మిత్రబృందం చింతల సందీప్ , మెరుగు రమేష్ , మెరుగు కుమార్ మహేష్ శ్రీనివాస్ సురేష్ , శ్రీకాంత్ సిద్ధ లచ్చన్న పెద్దలు సిద్ధ శంకర్ గారు,బరిగల సదానందం బడుగు శ్రీనివాస్, అలాగే బి టైప్ యువత కూడా ఇంకా చాలామంది యువత, మరియు ఈదునూరి రవి శంకర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అందరూ..వడగండ్ల వానకు చెట్లు చెట్లను రోడ్లపై నుండి జెసిబి. ద్వారా తొలగించడమే కాకుండా, వారి ఇండ్ల పరిస్థితిని చూసి మన రామగుండం ఎమ్మెల్యే మక్కా సింగ్ రాజ్ ఠాగూర్. దృష్టికి తీసుకుపోవడం వలన వారు వెంటనే స్పందించి, ఎమ్మార్వో మరియు రెవెన్యూ ఇన్స్పెక్టర్ వినోద్ ,ద్వారా ప్రతి ఇంటిని పరిశీలించి వారికి ప్రభుత్వం ద్వారా 25 ,మందికి 3800, రూపాయలు మంజూరు చేయడం జరిగింది. నేరుగా బాధితుల ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ బుక్ తీసుకుని అకౌంట్లో, రామగుండం ఎమ్మార్వో .జమ చేయడం జరిగింది. రామగుండం ఎమ్మార్వో కుమారస్వామి కి .రెవెన్యూ ఇన్స్పెక్టర్ వినోద్ కి .అలాగే మా ఎన్ టి పి సి టౌన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఆసిఫ్ పాషా కి .మరియు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ కి ,మూడో డివిజన్ ప్రజల తరపున కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఈదునూరి మల్లేష్ కృతజ్ఞతలు ,ధన్యవాదాలు .తెలుపుచున్నారు.

# గంగూడెం లో వైద్యశిబిరం




ఏటూరునాగారం(కన్నాయిగూడెం)జూలై 31 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: వర్షాకాలం డెంగ్యూ, మలేరియా ,చికున్ గున్యా,టైఫాయిడ్ లాంటి విష పూరిత జ్వరాల నుండి దూరంగా ఉండాలని ముందస్తు జాగ్రత్తగా ఏజెన్సీ మండలంలోని గంగూడెం గ్రామంలో మెడికల్ ఆఫీసర్ అభినవ్ ఆదేశాల మేరకు డాక్టర్ ఉషారాణి ఆధ్వర్యంలో హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్ తో కలిసి గంగూడెం గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలోని జ్వర లక్షణాలు ఉన్న మొత్తం 47 మందికి మలేరియా టెస్టులు చెయ్యగా అందులో 17 మందికి రక్త నమూనాలతో గుర్తించగా మలేరియా నిర్ధారణ అయినది మిగితా వారికి ఎలాంటి సమస్యలు లేవు, జ్వర భాదితులకు అవసరం ఉన్న మందులు అందించి డాక్టర్ ఉషారాణి వైద్య పరీక్షలు చేశారు .అనంతరం మెరుగైన వైద్యం కోసం కన్నాయిగూడెం ప్రాథమిక వైద్యశాలకు తరించారు.అలాగే దోమల పెరుగుదలకు ముఖ్య కారణం అయిన కాళీ డ్రంబుల్లో, టైర్లలో ,కూలర్లో,జగ్గులు,కుందేలు పక్కకు పడేసిన పాత సామాండ్లల్లో నీరు నిల్వ ఉండడం వలన దోమల పెరుగుతాయని గ్రామంలో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు.హెల్త్ అసిస్టెంట్ స్థానిక ఆశ వర్కర్లతో కలిసి ఇంటింటికి తిరిగి దోమల నివారణ మీద అవగాహన చేస్తూ దోమ తెరలు వాడాలని,వానాకాలం లో ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని కాచి చల్లార్చిన నీటినే తాగాలని,వేడి ఆహారాన్ని తీసుకోవాలని గ్రామస్తులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉషారాణి, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్,ఆశ వర్కర్ ఉన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

- **పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్..**
- **విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో కనీసం 30% నిధులు కేటాయించాలి.**
- **జాబ్ క్యాలెండర్ను విడుదల చేయాలి.**
- **ఉద్యోగాల కాలిపై అసెంబ్లీలో ప్రకటన చేయాలి.**
- **విద్యాశాఖకు తక్షణమే ప్రత్యేకంగా మంత్రిని నియమించాలి.**
- **ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి.**
- **కార్పొరేట్ విద్యసంస్థలను నిషేదించాలి.**
- **ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి.**




కురవి,నిజంచెపుతాం,జూలై, 31:నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని రియంబర్స్మెంట్ ఫీజులను స్కాలర్షిప్ లను విడుదల చేయాలని కోరుతూ పిడిఎస్యు పి వై ఎల్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని పిలుపునిస్తే పోలీసులు ముందస్తుగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ ను కురవి పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ... పిడిఎస్యు, పి వై ఎల్ రాష్ట్ర కమిటీ పిలుపును చూసి రాష్ట్ర ప్రభుత్వానికి వణుకు పుట్టింది. అందుకే ముందస్తుగా పిడిఎస్యు నాయకులను అర్ధరాత్రి పూట అక్రమంగా అరెస్టులు చేశారు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి భయం లేకుంటే అసెంబ్లీ ముట్టడిస్తున్న పిడిఎస్యు విద్యార్థి నాయకులను ఎందుకు అక్రమంగా ముందస్తు అరెస్టు చేశారు అని మండిపడ్డారు. నిరుద్యోగ సమస్యలపై గళం విప్పినందుకు అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. 2,91,695 కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయించింది కేవలం 21 వేల 295 కోట్లు మాత్రమే. రాష్ట్ర బడ్జెట్లో ఇది కేవలం 7.36%. అసెంబ్లీలో బడ్జెట్ ను ప్రవేశ పెడుతున్న సందర్భంగా జాబ్ క్యాలెండర్ను త్వరలో ప్రకటిస్తామని దాటవేత ధోరణి ప్రభుత్వం అవలంబించింది. ఇది నిరుద్యోగులను మోసం చేయడమే. రాష్ట్ర ప్రభుత్వంపై నిరుద్యోగులు పెట్టుకున్న ఆశలపై మన్ను కొట్టింది. రాష్ట్ర అసెంబ్లీలో ఉద్యోగాల ఖాళీలపై ప్రకటన చేసి అసెంబ్లీ తీర్మానం చేయాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో ఇప్పటికే అంటువ్యాధులు విష జ్వరాలు ప్రబలి ప్రజలు విలవిలలాడుతున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో విష జ్వరాలు ప్రబలి ప్రజల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. ఇదే అదునుగా చూసుకొని ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నాయి. ప్రభుత్వ వైద్యశాలల్లో వారికి మౌలిక వసతులు లేక పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలందరికీ మెరుగైన వైద్య అవకాశాలను ప్రభుత్వం కల్పించాల్సిన బాధ్యత నేడు తక్షణంగా ఉంది. రాష్ట్రంలో అంటువ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలను చేపట్టాలి. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి 7 నెలలు గడిచిపోయాయి కానీ వారి విధానాలు సమస్యలు పరిష్కరించే విధంగా లేవు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి, నిరుద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలు బడ్జెట్ కేటాయింపుల ద్వారా తేటతెల్లమయ్యాయి. విద్యార్థులు, నిరుద్యోగులు, ప్రజలను వంచిస్తున్న కాంగ్రెస్ సర్కార్ విధానాలకు వ్యతిరేకంగా, సమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధం కావలసిన అవసరం ఉంటుందని అన్నారు. తక్షణమే విద్యారంగ సమస్యలను పరిష్కరించి విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

# నేటి నుండి ఆగస్టు 7వ తేదీ వరకు తల్లి పాల వారోత్సవాలు...

**- ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే త్రాగించాలని**

మహబూబాబాద్ బ్యూరో జూలై 31 (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయి కాన్పు అయిన వెంటనే వచ్చే ముర్రు పాలు ఆగష్టు 1 నుండి 7 వ తేదీ వరకు తల్లి పాల వారోత్సవాలు పురస్కరించుకొని జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ కాన్పు అయిన మొదటి కొద్ది రోజులు తల్లిపాలు చిక్కగా, పసుపు రంగులో ఉంటాయని, దీనిని ముర్రుపాలు లేదా కొలస్ట్రం అంటారని ఇందులో ప్రోటీన్లు, మరియు రోగాలను ఎదుర్కొనే శక్తిని పెంచే గుణం ఎక్కువగా ఉంటుందని వీటికి తోడుగా విటమిన్ ఎ,బి లతో పాటు తగినంత ఐరన్ కూడా ఉంటుందని ముర్రుపాలు బిడ్డకు సంజీవని వంటివని ఇవి అమృతంతో సమానమని ఆమె తెలిపారు. ముర్రుపాలతో శిశువులు చక్కగా పెరుగుతారని అప్పుడే పుట్టిన బిడ్డ ప్రేగులకు జీర్ణశక్తిని బాగా ఉంచడంలో తోడ్పడతాయి. అంతేకాక, కామెర్లు, మరియు విరేచనాల వంటి ప్రమాదకరమైన రోగాల నుండి కాపాడతాయని 6 నెలలదాకా తల్లిపాలివ్వటం అత్యంత ప్రయోజనకరం అని అన్నారు.

**1.తల్లిపాలు బిడ్డకు అత్యంత సహజమైన, సురక్షితమైన మరియు పుష్టికరమైన ఆహారం, సీసా పాలు త్రాగే పిల్లల కన్నా తల్లిపాలు త్రాగే పిల్లలు ఎక్కువ బలంగా తెలివిగా వుంటారు వారికి రోగాలను ఎదుర్కునే శక్తి ఎక్కువగా వుంటుంది.**

**2. తల్లి పాలు తేలికగా అరుగుతాయి. ఇవి శుబ్రంగా మరియు ఎటువంటి క్రిములు లేకుండా వుంటాయి.**

**3. తల్లిపాలు పిల్లల శ్వాసకోశ వ్యాధులు, అలర్జీలు, ఆస్తమా మరియు చర్మవ్యాధుల నుండి రక్షిస్తాయి.**

**4. తల్లిపాలు త్రాగే బిడ్డ యొక్క దవడలు బాగా బలపడతాయి.**




**5. బిడ్డకు పాలు త్రాగించే తల్లికి మనసులో తృప్తితో పాటు, నెలసరిలో రక్తస్రావం కూడా తక్కువగా ఉంటుంది. పాలిచ్చినంత కాలం మర్చి గడ్డం రాకుండా గడ్డ నిరోధకంగా కూడా పని చేస్తుంది.**

**6. కేవలం తల్లిపాలే బిడ్డ యొక్క మానసిక మరియు శారీరక వికాసానికి అవసరమైన పోషణ ఇస్తాయి. పగలూ, రాత్రీ కలిపి బిడ్డకు కనీసం 8-10 సార్లు పాలివ్వాలి. వయస్సు 0 నుండి 6 నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే పై ఆహారం వద్దు**

**7 నుండి 8 నెలలు తల్లిపాలు మరియు 3 సార్లు పై ఆహారం**

**9 నుండి 11 నెలలు, తల్లిపాలు ం 4 సార్లుపై ఆహారం**

## చేయవలసినవి...

బిడ్డ పుట్టిన గంటలోగా తల్లిపాలు త్రాగించాలిడం దీనివల్ల పాలు బాగా పడి బిడ్డకు సమృద్ధిగా పాలు లభిస్తాయి. కాన్పుకాగానే వచ్చే మొదటి చిక్కని, పసుపు రంగులో ఉండే ముర్రుపాలు బిడ్డకు తప్పిన త్రాగించాలి. సంపూర్ణ పోషక విలువలతో కూడిన ఈ ముర్రుపాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి.తల్లికి లేదా బిడ్డకూ ఒకవేళ ఒంట్లో బాగా లేకపోయిన' బిడ్డకు పాలివ్వడం మానవద్దు. బిడ్డను ఒకవేళ విరేచనాలు అవుతున్నా తప్పకుండా తల్లిపాలే ఇవ్వాలి.
తల్లి ఎప్పుడూ తగినంత సంతులిత ఆహారం తీసుకుంటూ ఉండాలి.

## ఇలా చేయవద్దు

పంచదార నీళ్ళు తేనె, ఆవుపాలు లేదా మేకపాలు, వన, గోమూత్రం బిడ్డకు పట్టవద్దు. 6 నెలలు పూర్తయ్యే వరకూ బిడ్డను తల్లి పాలు తప్ప మరి ఏ ఇతర పదార్థాలు ఇవ్వవద్దు. బిడ్డకు ఏ రుతువులోనైనా మంచినీరు పట్టనక్కర లేదు.సీసా పాలు కూడా ఇవ్వవద్దు బిడ్డకు పాలిచ్చే సరైన విదానం బిడ్డ తల మరియు శరీరం అడ్డంగా ఉండేలా పట్టుకోవాలి. బిడ్డ తల స్తనం వైపుకి, ముక్కు చనుమొన వైపుకి ఉండాలి.బిడ్డ శరీరం పూర్తిగా తల్లి ఒడిలో ఉంచినందువల్ల బిడ్డకు చక్కటి ఆసరా లభిస్తుంది. దీని వల్ల తల్లి మరియు బిడ్డకు చక్కని అమబంధం ఏర్పడుతుంది మరియు బిడ్డకు వెచ్చదనం లభిస్తుంది.బిడ్డ నోరు తెరవగానే చనుమోనను బిడ్డ నోటికి అంధించాలి. బిడ్డ యొక్క క్రింది పెదవి, చనుమొన పూర్తిగా బిడ్డ నోటిలోకి వెళ్ళాలి.బిడ్డకు రెండు స్తనాల నుంచి పాలు త్రాగించాలి. ఒక స్తనంలో పాలు బిడ్డ పూర్తిగా త్రాగటానికి దాదాపు 20 నిముషాలు పడుతుంది. బిడ్డకు పాలివ్వాలని తల్లికి స్వయంగానే స్తనాలు నిండినట్లు ఉండటం ద్వారా తెలుస్తుంది. అందువల్ల, పాలిచ్చిన ప్రతిసారి, తల్లికి మనసులో తృప్తిగా ఉంటుంది. ఇది మరింత పాల ఉత్పత్తికి దోహదపడుతుందని ఆమె తెలిపారు.

# పాఠశాల విద్యార్థులకు నూతన చట్టాలు సైబర్ క్రైమ్స్ మూఢనమ్మకాలు బాల్య వివాహాల పైన అవగాహన సదస్సు

కురవి,నిజంచెపుతాం,జూలై, 31: మహబూబాబాద్ జిల్లా కురవి ఏకలవ్య మోడల్ స్కూల్ లో చదువుతున్న బాల బాలబాలికలకు సామజిక అంశాలపై ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.విద్యార్థులతో మమేకమైయ్యారు.,వారిని గోల్స్ అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. మహబూబాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లపుడు అందుబాటులో ఉంటుందని అన్నారు.నూతన చట్టాలు,షీ టీం గురించి వివరిస్తూ విద్యార్థులందరూ న్యూ క్రిమినల్ లా అండ్ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్స్ గాని వాట్సాప్ కాల్ గాని మాట్లాడవద్దని అపరిచిత వ్యక్తులు కానీ అపరిచిత గ్రూపుల నుండి వచ్చినటువంటి అపరచిత లింకులను ప్రెస్ చేయవద్దని వివరిస్తూ ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని,దీనిలో భాగంగా మహిళలు ఆపద సమయంలో డయల్100,షీ టీమ్ నెంబరుకు సంప్రదించాలని, ఆడవాళ్ళు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు ఏదైనా సమస్య వచ్చినపుడు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి టీ -సేఫ్ అప్ (ట్రావెల్ సేఫ్ ) ను ప్రతి ఒక్క మహిళ ఉపయోగించుకోవాలని,ఏదైనా సమస్య వచ్చినప్పుడు మౌనంగా భరించ కుండా ముందుకు వచ్చి షీ టీమ్ ని సంప్రదించి,వారి సమస్యలను పరిష్కరించుకొవాలని తెలపడం జరిగినది.ప్రత్యేకంగా చిన్న పిల్లలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించాలని అవసరమైన ఆత్మ రక్షణ విద్యలను నేర్చుకోవాలి అని సోషల్ మీడియా ను వాడుతున్న వారు వాటి పరిధి ని తెలుసు కోవాలని అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదని,ఒక వేళ సోషల్ మీడియా లో హరాస్మెంట్,సైబర్ క్రైమ్ కు గురి అయితే తక్షణమే షీ టీమ్ కానీ,పోలీసులకు కానీ సంప్రదించాలని తెలియచేసారు.షీ టీం ను సంప్రదించడానికి క్యూ ఆర్ కోడ్ విధానాన్ని పేస్ బుక్,ట్విట్టర్,ఇంస్టాగ్రాం ఉపయోగించుకోవాలని,అలాగే సోషల్ మీడియా లో కూడా షీ టీం ను సంప్రదించవచ్చని తెలియచేయడం జరిగినది.ఇంకా మానవ అక్రమ వివాహ రవాణా, ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ క్యూఆర్ కోడ్ పిటిషన్ మరియు సైబర్ నేరాల అండ్ సైబర్ సెక్యూరిటీ సేవలు,1930,మరియు ఫోక్సో చట్టాల గురించి బాల్య గురించి 180మంది విద్యార్థినీలకు అవగాహన కల్పించడం ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా అమ్మాయిలు వివిధ గ్రామాల నుండి వస్తుంటారు.ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని తమ వ్యక్తిగత విషయాలను వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలో గాని,ఇతరులకు గాని షేర్ చేయొద్దని.. అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుంది, కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని,ఒకవేళ ఎవరైనా అలా బ్లాక్మెయిల్ చేసినట్లయితే పరువు పోతుందని భయపడకుండా షీ టీమ్ ని సంప్రదించాలని... షీ టీం కి కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ యొక్క వివరాలుగొప్యం గా ఉంచబడతాయని,బాధితురాలు షీ టీమ్ ఆఫీస్ కి రాలేని పక్షంలో షీ టీం సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని కావున ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలని, షీ టీమ్ వాట్స్ అప్ నంబర్స్ 8712656935, 7901142009 కి తెలియచేసిన చో తగిన చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు,రూరల్ సీఐ శరవయ్య,కురవి ఎస్.ఐ గోపి,స్కూల్ ఇంచార్జి ప్రిన్సిపాల్ జ్యోతి,టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.





# బాలికల రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను సందర్శించిన ఐటిడిఎ పీవో

ఏటూరునాగారం జూలై 31నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఎ ఏటూరునాగారం పీఎం ఆర్సీ భవనంలో ఉన్న గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను డి.వీరభద్రం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మరియు ఎమ్ రాజ్‌కుమార్, స్టాటిస్టికల్ ఆఫీసర్‌తోకలిసిసందర్శించారు.భవనం, లోపల కాంప్లెక్స్, ల్యాబ్‌లు, క్లాస్ రూమ్‌లు, డైనింగ్ హాల్ మరియు డార్మిటరీలను పరిశీలించి, కింది అంశాలపై సంబంధితులకు ఆదేశాలు జారీ చేశారు.

**- పైకప్పు లీకేజీ, విద్యుదీకరణ, తాగునీటి సరఫరా ఏర్పాట్లలో కీలకమైన మరమ్మతు పనులను గుర్తించి అవసరమైన పనులను వెంటనే ప్రారంభించాలని గిరిజన సంక్షేమ ఇంజనీర్‌ను ఆదేశించారు.**

**- యూనిఫాంలు, టెక్స్ట్ %ꯀ% నోట్ పుస్తకాలు, స్టడీ మెటీరియల్, ల్యాబ్ పరికరాలు ఏవైనా ఉంటే, స్టీల్ బెంచీలు మొదలైనవి డిగ్రీకళాశాలనుసందర్శించి ప్రిన్సిపాల్/వైస్ ప్రిన్సిపాల్ సమన్వయంతో గుర్తించాలని ఏటీడీవో ఏటూరునాగారంను ఆదేశించారు.**

**- మొత్తం పీఎంఆర్సీ కాంప్లెక్స్‌నుశుభ్రపరిచేందుకు హెచ్ ఎన్ టి సి మాలీస్ మరియు వర్కర్స్‌ని నిర్దేశించారు.**



# శివాలయం మరమ్మత్తుల కోసం డఫోడిల్స్ పాఠశాల స్టాఫ్ తరుపున ట్రస్ట్ సభ్యులకు 21,719 రూపాయల చెక్ అందచేత




**- డఫోడిల్స్ పాఠశాల చైర్మన్ చింతల నరేందర్**

నర్సంపేట టౌన్ రిపోర్టర్ జులై 31(నిజం న్యూస్)ప్రసిద్ధ పుణ్య క్షేత్రం గా పిలువబడుతున్న కొత్తగూడ గుండం జాతర శివాలయం మరమ్మత్తుల కోసం డఫోడిల్స్ పాఠశాల స్టాఫ్ తరుపున ట్రస్ట్ సభ్యులకు 21,719 రూపాయల చెక్ అందచేశామని డఫోడిల్స్ పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ తెలిపారు. వారు మాట్లాడుతూ కాకతీయుల కాలం నాటి అరుదైన ఆలయాలలో మన గుండం గుడి కూడా ఒకటి అలాంటి గుడిని కాపాడుకోవడం మన బాధ్యత అని వారు అన్నారు అలాగే దాతలు ముందు కు వచ్చి విరాళాలు అందించి అభివృద్ధి కి సహకరించాలని వారు కోరారు ఈ కార్యక్రమం లో ట్రస్ట్ సభ్యులు,ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్ సభలో నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ను సన్మానించిన జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్



నర్సంపేట టౌన్ రిపోర్టర్ జులై 31(నిజం న్యూస్ ) తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి జిల్లాల వారీగా బీసీ సమగ్ర కుల గణన సాధన యాత్ర గత నెల 14 నుండి 31 వరకు కామారెడ్డి నుండి కరీంనగర్ వరకు చేపట్టిన 17 రోజుల యాత్ర పూర్తి చేసుకుని కరీంనగర్ లోని కలెక్టరేట్ ఎదురుగా ఉన్న రెవెన్యూ గార్డెన్ లో 31 వ తేదీన పెద్ద ఎత్తున జరిగిన ముగింపు సభలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా నాయకులతో పాటు నర్సంపేట నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు విద్యుత్ వినియోగంపై అవగాహన సదస్సు




**- విద్యుత్ శాఖ అధికారులు పొలంబాట కార్యక్రమం.**

కురవి,నిజంచెపుతాం,జూలై, 31:కురవి మండలం పెద్దతండ పరిధిలోని విద్యుత్ శాఖ అధికారులు పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఈ విజయ్ రైతులకు విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించారు.విద్యుత్ మోటార్లకు కెపాసిట్లు తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు.రైతుల సొంతంగా విద్యుత్ పనులు చేయకూడదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఈ శారద,విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ ఎన్.జంపిరావు,లైన్మెన్ పి.వెంకటేష్,కే.దహరి తదితరులు పాల్గొన్నారు

# రైతు రుణ మాఫీ సహాయ కేంద్రంలో స్వీకరించిన ఫిర్యాదుల త్వరితంగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.**

ఏటూరునాగారం(ములుగు)జూలై31 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:రైతు రుణ మాఫీ సహాయ కేంద్రంలో స్వీకరించి దరఖాస్తులను త్వరితంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.ఆదేశించారు.బుధవారం ములుగు వ్యవసాయశాఖ కార్యాలయం లోని రైతు రుణ మాఫీ సహాయ కేంద్రంను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు. రుణమాఫీలో పేర్లు లేని రైతుల యొక్క సందేహాలను నివృత్తి చేశారు.12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు క్రాప్ లోన్ తీసుకున్న రైతులకు లక్షన్నర వరకు రుణాలు ఉన్న రైతులకు రెండవ విడత కింద ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ నిధులు చేరి, రెన్యువల్స్ మాఫీ కావడం జరుగుతుందని ఆయన తెలిపారు. రుణమాఫీలో పేరు ఉన్న ప్రతి రైతు బ్యాంకు వెళ్లి రెన్యువల్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర, ఏ డి శ్రీపాల్, ఎంఏఓ సంతోష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దోమలను నియంత్రించి వ్యాధుల బారిన పడకుండా, ప్రజలను కాపాడాలి




**- ఎంపీడీవో కు వినతి పత్రం అందజేసిన మంద శేఖర్ గౌడ్**

వేములవాడ,జూలై 31,(నిజం చెపుతాం)ఇటీవల కురిసిన వర్షాల వల్ల ఎదురైన దోమలను ప్రజలను కాపాడాలి నియంత్రించి వ్యాధుల బారిన పడకుండా ప్రజలను కాపాడాలని అలాగేకష్టపడి పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు వారి రక్షణ నిమిత్తము చేతి గ్లౌస్ లు మాస్కులు ఇచ్చి వారిని కూడా కాపాడుకోవాలని ఎంపీడీవో కు వినతి పత్రం ఇచ్చిన మంద శేఖర్ గౌడ్ వట్టెముల గ్రామానికి చెందిన బిజెపి యువనాయకులు మంద శేఖర్ గౌడ్ కలిసి ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామంలో విధులు బురద మయమై దోమలు బాగా పెరిగిపోయాయి. కావున మీరు స్పందించి దోమల నివారణ చర్యలు చేపట్టి ప్రజలు వ్యాధుల బారిన పడకుండా కాపడగలరని కోరడం జరిగింది.అలాగే వట్టెముల గ్రామంలో డ్రై డే ను నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించగలరని కోరుతున్నాం.అలాగే నిరంతరం కష్టపడి పని చేసే పారిశుద్ధ్య కార్మికుల రక్షణ కొరకు గ్లౌస్ లు, మాస్కులు ఇవ్వాలని, వారికి ప్రభుత్వం తరపున ప్రత్యేక వైద్య సదుపాయాలు అందించాలని కోరడం జరిగింది.

# ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాలికలవిద్యాలయం లోషీ టీం అవగాహన సదస్సు




**- నూతన చట్టాల గురించి బాల్య వివాహాలు, అవగాహన సదస్సు సైబర్ నేరాలు**
**- సీఐ బాబురావు**

గూడూరు ప్రతినిధి జులై 31 (నిజం చెబుతాం) మహబూబాబాద్ ఎస్పీ సుదీర్ రామనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశానూసరంగా అడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆధ్వర్యంలో, ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల,గూడూరు నందు షీ టీం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.గూడూరు సిఐ బాబురావు మరియు సైబర్ క్రైమ్ సిఐ వెంకటేశ్వర్లు షీ టీం ఎస్సై సునంద అవగాహన సదస్సు నిర్వహించారు .ఈ కార్యక్రమం నందు షీ టీం ఎస్సై సునంద, గూడూరు సీఐ బాబురావు సైబర్ సీఐ వెంకటేశ్వర్లు షీ టీం గురించి వివరిస్తూ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాలపై షీ టీం విధుల గురించి, మరియు గురించి ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, సైబర్ నేరాలపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ ప్రోగ్రాం లో ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం సాయిబాబా మరియు వారి యొక్క అధ్యాపక సిబ్బంది,షీ టీం సిబ్బంది రమేష్,భరోసా లీగల్ అడ్వైసర్ సాహిత్య , మహబూబాబాద్ జిల్లా కళాజాత బృంద సభ్యులు రాజు , తిరుపతి,గూడూరు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ బిక్షు నాయక్ మరియు కానిస్టేబుల్స్ అమ్రూ, మహేష్ పాల్గొనడం జరిగింది.

# తెల్లం తోనే భద్రాద్రి అభివృద్ధి



భద్రాచలం జులై 31(నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం చౌకబారు రాజకీయాలు బిఆర్ఎస్ పార్టీ వాళ్లు మాను కోవాలని మునిగిపోయినపడవఎక్కే పరిస్థితిలోఎమ్మెల్యే. డాక్టర్ తెల్లం వెంకటరావు లేరనికాపుల శ్రీనివాస్ కాంగ్రెస్.పార్టీనాయకులుతెలియజేశారుఈసందర్భంగాకాపుల శ్రీనివాస్ మాట్లాడుతూ పాత పరచయం ఉన్న.బిఆర్ఎస్ పార్టీ వాళ్ళతో మాట్లాడిన అంత మాత్రానా వెంకట్రావు బిఆర్ఎస్ లో చేరతారని సోషల్ మీడియాలో బిఆర్ఎస్ వాళ్ళు తప్పుడు రాతలురాయి స్తున్నారనితెలంగాణ రాష్ట్ర ప్రజలు వారిని గద్దె దించిన ఇంకా అధికార వ్యామోహం పోలేదని భద్రాచలం కి 100కోట్లు ఇస్తా అని మోసం చేశారని వెంకట్రావు భద్రాచలం నియోజక వర్గం అభివృద్ధి కోసమే ఆయన కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చు కున్నారని అంతే గాని అదే వైపు అడుగులు వేస్తున్నారని భద్రాచలం సమస్యలు పై పూర్తి అవగాహన ఉన్న నాయకుడనిరానున్న 5సంవత్సరాలుకాలంలో భద్రాద్రి అభివృద్ధి పథంలో ముందు ఉంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు కాపుల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.

# ఘనంగా కిరణ్ ఫ్లెక్స్ ప్రింటింగ్ వార్షికోత్సవం



**- యాచకులకు,వృద్ధులకు అన్నదానం**
**- హాజరైన ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్**

భద్రాచలం జులై 31 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్డులో గల కిరణ్ ఫ్లెక్స్ ప్రింటింగ్ వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ కస్టమర్లకు మారుతున్న కాలానికి అనుగుణంగా సేవలందించి వారి ప్రశంసలు పొందాలని సూచించారు వ్యాపారంలో ఎన్నో ఒడిదుడుకులు ఉంటాయని, వాటన్నిటిని దాటుకుంటూ 12వ వార్షికోత్సవం జరుపుకోవడం చాలా సంతోషం గా ఉందన్నారు వ్యాపారంతో పాటు ప్రజా సమస్యలపై జర్నలిస్టుగా కిరణ్ కీలకపాత్ర పోషిస్తున్నారని ఆయన కొనియాడారు. అనంతరం ట్రాఫిక్ ఎస్సైను కిరణ్ ఫ్లెక్స్ యజమాని శాలువాతో సత్కరించారు.అనంతరం పట్టణ ప్రముఖులు గాదె మాధవరెడ్డి మాట్లాడుతూ ఒత్తిడితో కూడుకున్న జర్నలిజంలో ఉంటూ ఫ్లెక్స్ ప్రింటింగ్లో రాణించడం సాధ్యమైన విషయం కాదని అన్నారు. రానున్న రోజుల్లో వ్యాపారంలో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. వార్షికోత్సవం రోజు వృద్ధులకు, యాచకులకు అన్నదాన కార్యక్రమం చేయడం ఉన్నతమైన ఆలోచన అన్నారు.యాచకులకు అన్నదాన కార్యక్రమంకిరణ్ ఫ్లెక్స్ ప్రింటింగ్ వార్షికోత్సవం సందర్భంగా బస్టాండ్, రామాలయం ఏరియా లతో పాటు పట్టణ ప్రధాన రహదారుల్లో ఉన్నటువంటి 50 మంది వృద్ధులకు, యాచుకులకు భోజనం ప్యాకెట్లతోపాటు వాటర్ బాటిల్స్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళీ, మీడియా మిత్రులు శ్రీనివాస్, సుధీర్, పండు,జీవన్, సాంబశివరావు శ్రేయోభిలాషులు మోహన్ ట్రైలర్స్, బాలు, రవి కుమార్, గోపి,వినయ్, రవి,పులి ప్రసాద్, తెనాలి, పవన్, సాయి,శశి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బచ్చు లక్ష్మి కుమారి భౌతిక కాయానికి నివాళు లర్పించినఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చేడే వెంకటేశ్వరరావు



బోనకల్ ,జూలై 31, నిజం న్యూస్ మండల పరిధిలో రావినూతల గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలు లిబచ్చు వెంకటేశ్వరరావు, బచ్చు శ్రీనివాసరావు తల్లి బచ్చు లక్ష్మి కుమారి, అనారోగ్యంతోమృతి చెందారు. బుధవారం ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఆమె భౌతికాయానికి నివాళు లర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆర్య వైశ్య సంగం అధ్యక్షులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలిఅని కోరారు.నివాళులర్పించిన వారిలో బోనకల్ మండలం ఆర్య వైశ్య అధ్యక్షులు చెడె వెంకటేశ్వర్లు,రంగా జనార్దన్ పల్లపోతుల గోపి, రంగా హనుమంతు రావు, కలవల లక్ష్మి నారాయణ (బాబు), గుర్రం పూర్ణచంద్రరావు, గుర్రం వెంకటేశ్వర్లు, గుర్రం పుల్లారావు,వెచ్చా సీతారాములు, వెచ్చా శ్రీనివాస్ రావు, మిరియాల రవి ప్రసాద్ , చెడే వేణు, చవట మధు,గుర్రం సుధీర్,పబ్బతి బ్రహ్మం, కలవల సుబ్బారావు, కోణతాలపల్లి నాగేశ్వరరావు, చల్లా ప్రసాద్,వేముల మోహనరావు, చేడే జనార్ధన్,పులకండం వెంకటేశ్వర్లు వారియొక్క కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు

# మాయం అయిన భూమి అన్నదమ్ముల ఆందోళన




**- న్యాయం చేయాలని తాహసిల్దార్ కార్యాలయం నిరసన**
**- కొత్త రుణాల కోసం వెళ్లడంతో బయటపడ్డ బాగోతం**

బోనకల్ జూలై 31 నిజం చెపుతాం తన తండ్రీ వద్ద నుంచి వారసత్వంగా వచ్చిన 3.10 కుంటల వ్యవసాయ భూమిని పండించుకొని తాము జీవనం కొనసాగిస్తున్నామని కానీ నేడు నారాయణపురం రెవెన్యూ పరిధిలోని మాపేరు మీద ఉన్న 2.05ఎకరాల భూమిని అధికారులూ డిలీట్ చేశారని రావినూతల గ్రామానికి చెందిన అన్నదమ్ములు వాపోతున్నారు. ఇటివలే రాష్ట్ర ప్రభుత్వం రైతులకి పంట రుణాలు మాఫీ చేయడంతో, కొత్త రుణాలు తీసుకునేందుకు బ్యాంక్ వద్దకు వెళ్లిన రావినూతల గ్రామానికి చెందిన యర్రగాని కొండలు తండ్రీ వేంకటేశ్వర్లు,యర్రగాని కృష్ణయ్య తండ్రి వేంకటేశ్వర్లు,యర్రగాని వేంకటేశ్వర్లు తండ్రి బండయ్యలు వెళ్లగా బ్యాంక్ అధికారులు 1బి అడగడంతో అది తీసుకునేందుకు మీ సేవా వద్దకు వెళ్లగా అందులో మాకు ఉన్న 2.05ఎకరాల భూమినీ తొలగించినట్లు తెలుకొని కంగుతిన్నారు.బుధవారం తమ కు జరిగిన అన్యాయాన్ని తహసిల్దార్ నీ కలిసేందుకు వస్తే వారు అందుబాటులో లేరనీ తమకు న్యాయం జరిగే వరకూ ఇక్కడే కార్యాలయం ముందు టెంట్ వేసుకొని కూర్చుంటామని కూర్చున్నారు.విషయం తెలుసుకున్న స్థానిక పోలీస్ అధికారులు తహశీల్దారు కార్యలయం చేరుకుని అనుమతి లేకుండా కార్యాలయంలో టెంటు వేయకూడదని వేసిన టెంట్ ను తొలగించారు.అక్కడ నుంచి తొలగించిన టేంటును బయట వేసుకోవాలని సూచించారు.జూనియర్ అసిస్టెంట్ కలుగచేసుకొని తహశీల్దారు కి విషయం తెలియజేయడంతో దానిపై పూర్తీ విచారణ జరిపి తగు న్యాయం చేస్తామని అన్నారు.

# ఏసిపి చేతుల మీదుగా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నోట్ బుక్ ల పంపిణీ



వేములవాడ,జులై 31,(నిజం చెపుతాం)మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు మధు మహేష్ 54 వ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏసిపి శేషాద్రిని రెడ్డి చేతుల మీదుగా 60 మంది విద్యార్థిని, విద్యార్థులకు 420 ఫార్మెటివ్ అసైన్ మెంట్ బుక్కులు మరియూ పెన్నుల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపి శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూ మిత్రులతో కలిసి ఏర్పాటు చేసిన వాట్సాప్ గ్రూప్ ద్వారా ఎంతో మందికి సహాయ సహకారాలు అందిస్తున్న మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ కు జన్మదిన శుభాకాంక్షలు అదేవిధంగా ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా ఉండడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు గొంగళ్ళ కుమార్ మాట్లాడుతూ కోవిడ్ సమయం నుండి నేటి వరకు 1192 రోజులుగా నిత్యం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ట్రస్ట్ ను ఆశ్రయించిన వారికి లేదనకుండా దాతల సహకారంతో ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ జన్మదిన సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులతో ఇంకా ఎంతో మందికి సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మై వేములవాడ చారిటబుల్ సభ్యులు నగుబోతు రవీందర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, తోట రాజు, నక్క వేణు, పొలాస రాజేందర్, పసుల శ్రీనివాస్, గొండ ప్రసాద్, నక్క అశోక్, పాఠశాల సిబ్బంది చిప్ప యాదగిరి, కిషన్, బాలరాజు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియూ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమం-పినపాక



**- పినపాక మండల కేంద్రంలోని రైతువేదికలోవీడియోకాన్ఫరెన్స్**

పినపాక రిపోర్టర్ ఉమా జులై 31(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక ప్రతి రైతుకుటుంబానికి 1.లక్ష50,000 వరకు రుణమాఫీచేసినరాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి .ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారంరాష్ట్ర సచివాలయంలో రైతులకు 2వ విడత రుణమాఫీ విడుదల కార్యక్రమం నిర్వహించడంతోపినపాకమండల కేంద్రంలోని రైతు వేదిక నందు రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పినపాకమండల కాంగ్రెస్పార్టీఅధ్యక్షులుగోడిశాల రామనాధం, మండల సీనియర్ కాంగ్రెస్నాయకులుకందిసుబ్బారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి,టీపీవై సి సోషల్ మీడియా కో కన్వీనర్ అచ్చా నవీన్, బండారు సాంబ, సతీష్,తదితరులుపాల్గొన్నారు.

# రద్దీ దృష్ట్యా సింగరేణి స్కూల్ బస్సుల సంఖ్యను పెంచాలి

**- ఏరియా ఎస్ ఓ టు జి ఎం డి. శ్యాంసుందర్ కి వినతిపత్రం అందజేసిన సామాజిక సేవకులు కర్నే బాబురావు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జులై 31 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఏరియా పివి కాలనీ సింగరేణి పాఠశాలకు విద్యార్థిని విద్యార్థుల పెరుగుతున్న రద్దీ రీత్యా స్కూల్ బస్సుల సంఖ్యను పెంచాలని కోరుతూ మణుగూరు సామాజిక సేవకులు కర్నే బాబురావు బుధవారం నాడు ఏరియా ఎస్ ఓ టు జి ఎం డి. శ్యామ్ సుందర్ కి వినతి పత్రం అందజేసినట్లు బాబురావు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి పాఠశాలలకు సెంట్రల్ సిలబస్ ప్రవేశపెడుతున్నారన్న సీఎండి బలరాం హామీ సింగరేణి పాఠశాలలకు ఉన్న పేరు ప్రఖ్యాతులు ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్ల నేపథ్యం పివి కాలనీ సింగరేణి పాఠశాలకు విద్యార్థిని విద్యార్థుల చేరికలు రద్దీ పెరగటంతో పాటు సింగరేణి సామాజిక బాధ్యతలో భాగంగా శ్రీ సత్య సాయి చెవిటి మూగ పాఠశాల విద్యార్థుల రాకపోకలకు కూడా ఈ బస్సులే ఆధారం అని దీంతో కొత్తగా ప్రవేశపెట్టిన బస్సులు సరిపోవటం లేదని అదనంగా మరి కొన్ని బస్సులు పెంచాలని కోరారు అలాగే వీరినంత త్వరగా వీలైనంత త్వరగా సెంట్రల్ సిలబస్ పాఠ్యాంశాలు బోధన ప్రారంభించాలని క్రీడలు కళలలో నేటి బాలలే రేపటి పౌరులని మంచి పౌరులుగా తీర్చిదిద్దడంతో పాటు అన్ని అంశాలలో పాఠశాల పై సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ పర్యవేక్షణ ఉండాలని ఆయన కోరారు తమ విజ్ఞప్తిని మన్నించి సకాలంలో బస్సులు ప్రారంభించినందుకు సింగరేణి యాజమాన్యానికి ఏరియా జిఎంకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఆగస్ట్ 9న హలో మాల చలో ఢిల్లీ



**- అల్లాడి పాల్ రాజ్ పిలుపు**

భద్రాచలం (నిజం చెబుతాం న్యూస్) జులై 31:ప్రతినిధి సాంబశివరావు:భద్రాద్రి కొత్తగూడెంజిల్లా:భద్రాచలంఏఎస్ఆర్.కాలనీలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం పుట్ట రవి అధ్యక్షతన నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పాల్ రాజ్ పాల్గొని మాట్లాడుతూ ఢిల్లీ లోని జంతర్ మంతర్ లో ఆగస్ట్ 9న జరిగే మాలల మహాధర్నాన్ని జయప్రదం చేయాలని అన్నారు. మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జరిగే ధర్నాకు మాల మేధావులు,మాల ఉద్యోగులు,మాల విద్యార్థులు, మాల యువకులు,మాల మహిళలు ఐక్యత తో ఢిల్లీ కదిలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోబర్లరామకృష్ణ,బట్టరాఘవులు,సామెల్,నాని బాబు, శ్యామ్,రాజు, కృష్ణ, శ్రీను, సందీప్,హరీష్ ఏసు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల పేరుతో ఫోన్ వస్తే స్పందించొద్దు - కమిషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 31, (నిజం చెబుతాం):-నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో బుధవారం పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు పోలీసుల ఆఫీసర్ల పేరుతో ఫోన్ చేస్తే స్పందించవద్దని ప్రజలను హెచ్చరించారు. ప్రస్తుతం ప్రజలను మోసం చేయడానికి సైబర్ నేరగాళ్లు పోలీసు ఆఫీసర్ల పేరిట బెదిరింపులకు పాల్పడుతూ కొత్త విధానానికి తెరలేపారన్నారు. సైబర్ మోసాలపై స్నేహితులు, బంధువులు, చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించాలని సూచించారు.

## సబితమ్మకు సి.ఎం.,డిప్యూటీ సి.ఎం క్షమాపణ చెప్పాలి

### - నందిమల్ల శారద మాజీ కౌన్సిలర్, బిఆర్ఎస్ నాయకురాలు



వనపర్తి బ్యూరో 31 జూలై (నిజం న్యూస్) : అసెంబ్లీ సాక్షిగా మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి ని దూషించిన ముఖ్యమంత్రికి మహిళలపై గౌరవం లేదని వెంటనే క్షమాపణ చెప్పాలనిమాజీ కౌన్సిలర్,బి.ఆర్.ఎస్ మహిళా నాయకురాలు నందిమల్ల.శారదడిమాండ్ చేశారు. చర్చకు సంబంధం లేకుండా వ్యక్తిగత కక్ష్యతో అక్కలను నమ్ముకుంటే ముంచుతారని, అక్కలను నమ్ముకుంటే బతుకు బస్ స్టాండ్ అనడం అంటే మహిళలందరిని అవమానించినట్లే అని ఈ వ్యాఖ్యలు ముఖ్యమంత్రి హెూదాలో ఉన్న వారికి తగదని ఆమె దుయ్యబట్టారు.ఎన్నో పార్టీలు మారిన రేవంత్ రెడ్డి ఒక్క పార్టీ మారిన సబితమ్మను విమర్శించడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది అని అన్నారు.మహిళా కంట కన్నీరు ఒలికితే రాజ్యలే పోయాయని తస్మాత్ జాగ్రత్త అని శారద హెచ్చరించారు. మహిళలకు ఇచ్చిన హామీలు ప్రతి మహిళకు 2500,గ్యాస్ సబ్సిడీ,యువతులకు స్కూటీలు,బాలింతలకు కె.సి. ఆర్ కిట్టు,స్వయం ఉపాధి అవకాశాలు అంటూ ఓట్లు దండుకుని ఒక్క హామీ కూడా అమలుపర్చకుండా మహిళలను అవమానపరిచింది నిజం కాదా అని ప్రశ్నించారు. 10ఎండ్లలో మహిళలను కంటికిరెప్పలా కాపాడిన ఘనత కె.సి.ఆర్ కే దక్కిందని నేడు రాష్ట్ర%శీ%లో మహిళకు భద్రత లేదని,అత్యాచారాలు పెరిగిపోయాయని ఒక్కరోజు రాష్ట్రంలో మూడు లైంగిక దాడులు మహిళపై జరిగాయని వనస్థలిపురంలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ పై సామూహిక అత్యాచారం. నల్గొండ జిల్లా శాలిగౌరారంలో దివ్యాంగ మహిళపై లైంగికదాడి. ట్రావెల్స్ బస్సులో మహిళపై డ్రైవర్ లైంగిక దాడి జరుగుతుంటే చర్యలు తీసుకోకుండా ఉండడాన్ని శారద తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి అవమానానికి కొనసాగింపుగా డిప్యూటీ సి.ఎం భట్టి విక్రమార్క ఏ ముఖం పెట్టుకొని అసెంబ్లీకి వచ్చారని అనడాన్ని తీవ్రంగా ఖండిస్తూ వెంటనే సబితమ్మకు అసెంబ్లీలో మరియు బహిరంగంగా ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని నందిమల్ల.శారద డిమాండ్ చేశారు.

## ఎలివేటెడ్ కారిడార్ మార్గంలో మరమ్మతులు

### - మంత్రి కోమటిరెడ్డి ని కలిసి పరిస్థితిని వివరించిన పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 31,( నిజం న్యూస్)ఉప్పల్- నారపల్లి మార్గంలో చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ పనులను వేగవంతం చేసే విధంగా చర్యలు చేపట్టనున్నట్లుగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు .ఇవే కాకుండా ఈ మార్గంలో వాహనదారులకు ఇబ్బంది లేకుండా సుమారు రూ. 30 కోట్లతో మరమ్మతులను సైతం చేపడుతున్నట్లుగా మంత్రి తెలిపారు.ఎలివేటెడ్ కారిడార్ పరిస్థితులను బుధవారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మందుముల పరమేశ్వర్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి వివరించారు.ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించడంతో పాటు నిధుల మంజూరు విషయాన్ని వెల్లడించారు.ఇదే కాకుండా ఆదివారం మంత్రి ఉప్పల్ కు వచ్చి ప్రత్యక్షంగా ఎలివేటెడ్ కారిడార్ పనులను, రోడ్డు పరిస్థితిని పరిశీలించనునట్టుగా చెప్పారని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.

## అంగరంగ వైభవంగా శ్రీ ఎర్ర పోచమ్మ అమ్మవారి శిలా విగ్రహ ప్రతిష్ఠ



### - ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 31,( నిజం న్యూస్)మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్ లో అంగరంగ వైభవంగా శ్రీ ఎర్ర పోచమ్మ అమ్మవారి శిలా విగ్రహ ప్రతిష్ఠ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో వైద్యులు వైద్య సిబ్బందిని నియమించాలి

### - సిపిఐ ఎం ఆధ్వర్యంలో నిరసన దీక్ష.





భద్రాచలం జులై 31 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ధర్మాస్పత్రి పైదయ చూపండి ప్రభుత్వ వైద్యాన్ని కాపాడండి పేదవాడికి ప్రభుత్వ వైద్యం అందకుండా చేస్తున్న కుట్రను తిప్పికొట్టండి నిడదీస్తూ సీపీఐఎం చేపట్టిన నిరసన దీక్షనాలుగు రాష్ట్రాలకు సరిహద్దు ప్రాంతమైన భద్రాచలం పట్టణంలో అతిపెద్ద చరిత్ర కలిగి ఉన్న 200 పడకల ఆసుపత్రి పై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని వీడాలనిహాస్పిటల్ లో పోస్టులన్నీ భర్తీ చేయాలని సిపిఎం పార్టీ భద్రాచల%శీ% పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఒక్క రోజు నిరసన నిరాహార దీక్ష చేపట్టారు.ఈ దీక్షలను భద్రాచల%శీ% ప్రముఖులు భద్రాద్రి కళాభారతి అధ్యక్షులు పాకాల దుర్గాప్రసాద్ నిరసన దీక్ష శిబిరాన్ని మాట్లాడుతూ ఈ హాస్పిటల్ కు చుట్టుపక్క ప్రాంతాల గిరిజన ప్రాంతాల ప్రజలుఅలాగే అనేకమంది పేదవారికి నిరంతరంఅందుబాటులో ఉండి ఏజెన్సీ ప్రజల ప్రాణాలు రక్షిస్తుందని అన్నారు. అటువంటి ఏజెన్సీ సంజీవని గా పిలవబడే ప్రభుత్వ ఆసుపత్రిలోపూర్తిస్థాయిలో వైద్యులు వైద్య సిబ్బంది లేకపోవడం వల్ల ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఏరియాస్పత్రి సమస్యపై సిపిఎం పార్టీ చేపట్టిన నిరాహార దీక్ష సబబేనని వెంటనే ప్రభుత్వం స్థానిక ప్రజాప్రతినిధులు డాక్టర్స్ ని ఇతర సిబ్బందిని నియమించాలని ఆయన కోరారు.అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గతంలో కలెక్టర్ ని ఐటీడీఏ పీవో ని స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ని కలిసి వినతి పత్రాలు ఇచ్చామని గుర్తు చేశారు. ఇక్కడున్న పరిస్థితులకు ప్రత్యక్ష సాక్షి స్థానిక ఎమ్మెల్యే తెల్ల%శీ% వెంకటరావు ఆసుపత్రిలో వైద్యులు లేకపోవడం వల్ల ఆయనే స్వయంగా వచ్చి డెలివరీలు చేసి అసెంబ్లీకి వెళ్ళటం జరిగిందంటేనే ఇక్కడున్న పరిస్థితికి అద్దం పడుతుందని నర్సారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో ఈ ప్రాంత శాసన సభ్యులుగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సమస్యలపై చర్చించి భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులు వైద్య సిబ్బందిని నియమించేలాగా చర్చించే బాధ్యత శాసనసభ్యులు వెంకటరావు పై ఉందని స్పష్టం చేశారు.ఇప్పటికే భద్రాచలం పట్ల గత ప్రభుత్వాలు నిర్లక్ష్యపూరితంగా వ్యవహరించడం వల్లనే చిన్న గోదావరి వచ్చిన అనేక ప్రాంతాలు గోదావరిముంపుకుగురవుతున్నాయని స్లూయిసులు దగ్గర లీకేజీలు పూడ్చడంలో గాని మోటర్లు పెట్టడంలో గాని ఇరిగేషన్ సిబ్బంది సరైన చర్యలు తీసుకోకపోవడం వలన 50 అడుగుల కే కొత్త కాలనీఏ ఏం సి కాలనీలో వరద నీరు ప్రవహిస్తుందని విమర్శించారు. వరద పర్యటనకు వచ్చినటువంటి రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు ఒక చుక్క కూడా భద్రాచల%శీ% లో నీట మునగనివ్వనని చెప్పినందున ఆ దిశగా చర్యలు చేపట్టాలని నర్సారెడ్డి డిమాండ్ చేశారు.ఇ ప్పటికైనా భద్రాచలం పట్ల వివక్షను విడనాడి ఏరియా ఆసుపత్రిలో వైద్యులను నర్సులను ఇతర సిబ్బందిని వెంటనే నియమించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే ఇక్కడ పనిచేస్తున్న సానిటేషన్ కాంట్రాక్ట్ కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలుఇవ్వడంలేదనిఆవేతనాలనుకూడా వెంటనే విడుదల చేయాలని కోరారు. ఆసుపత్రి సమస్యలువెంటనేపరిష్కరించకపోతే భవిష్యత్తులో అన్ని వర్గాల ప్రజలను ప్రజాసంఘాలను స్వచ్ఛంద సంఘాలను అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. సిపిఎం చేస్తున్న నిరాహార దీక్ష శిబిరానికి లైన్స్ క్లబ్ అధ్యక్షులు రామలింగేశ్వర రావు సీనియర్ లైన్ మెంబర్ యోగి సూర్యనారాయణ ర ఫాస్ట్ ప్రెసిడెంట్ పల్లింటి దేశప్ప ఫాస్ట్ సెక్రెటరీ డి రాజు తదితరులు సంఘీభావం తెలుపగా సాయంత్రం దీక్షను ప్రముఖ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి రోటరీ క్లబ్ కార్యదర్శి విద్యాసాగర్ ట్రెజర్ శ్రీనివాస్ నిమ్మరసం ఇచ్చి విరివింపజేశారు. ఈ కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు అధ్యక్షత వహించారు కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట్ రామారావు ,పి సంతోష్,లీలావతి పట్టణ కమిటీ సభ్యు,డి లక్ష్మి, నాగరాజు, కుంజ శ్రీను ,లక్ష్మణ్ ,ఫిరోజ్, కోరాడ శ్రీను, రత్నం భూపేందర్, రవి,డి రాఘవయ్య, కనక శ్రీ, కుంజా విజయ ,వెంకన్న, ఆది, పోసి ,సక్కుబాయి, సుశీల, లక్ష్మణ్, సరోజినీ,కాకారమణా, ఎస్కే చోటేమా, అలీమా, గణపతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి ప్రాంతానికి 1000 కోట్ల నిధులు కేటాయించాలి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



కల్వకుర్తి జులై 31 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- కల్వకుర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే జయపాల్ యాదవ్ మాట్లాడుతూ, స్వర్గీయ మాజీ కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి మీద చిత్తశుద్ధి ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరు పెట్టి జాతీయ హెూదా కల్పించాలని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 28న స్వర్గీయ మాజీ కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి విగ్రహావిష్కరణ కల్వకుర్తి నియోజకవర్గం కొట్ర చౌరస్తాలో చేసినందుకు స్వాగతిస్తున్నామని జైపాల్ యాదవ్ అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు 25 వేల కోట్లు కేటాయించి ఒక సంవత్సరం లోపు ప్రాజెక్టు పని పూర్తి చేసి 12 లక్షల 50 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తే ఆయన ఆత్మకు శాంతి చేకూరుతుందని పాలమూరు రంగారెడ్డి నల్గొండ జిల్లాలకు చెందిన రైతులు సంతోషపడతారని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సూచించారు, కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి ఐదవ వర్ధంతి సభ ప్రభుత్వపరంగా నిర్వహించిన సభ అది కాంగ్రెస్ పార్టీ సభ మాదిరిగా చేసి బిఆర్ఎస్ పార్టీని విమర్శించడం తగదన్నారు, స్థానిక ఎమ్మెల్యే బిఆర్ఎస్ ప్రభుత్వంలో అమలు చేసిన పనులనే మళ్లీ ముఖ్యమంత్రి కి నిధులు కేటాయించమని అడగడం అవగాహన లేని రహిత్యమని జైపాల్ యాదవ్ అన్నారు, మాజీ ఎమ్మెల్యే ఎడ్మా కిష్టరెడ్డి, డ్యాప గోపాల్ రెడ్డి, కల్వకుర్తి ప్రాంతానికి ఎమ్మెల్యేలు గా పని చేశారని, చెప్పడం ఏంటని మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ మంత్రిగా ఎమ్మెల్యేగా 2సార్లు ,నేను 3సార్లు ఈ ప్రాంతానికి ఎమ్మెల్యేగా ప్రాంత ప్రజలకు సేవ చేశామని పనిచేశమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి ఇద్దరి పేరు చెప్పడం భదాకారం అన్నారు. కల్వకుర్తిలో 100 పడకల ఆసుపత్రికి గతంలో అప్పటి మంత్రి హరీష్ రావు తో శంకుస్థాపన చేయించడం జరిగింది ఎస్టి తండాలలో 40 గ్రామ పంచాయతీ మార్చి బీటీ రోడ్లు స్పెషల్ డెవలప్మెంట్ ఫౌండ్ ద్వారా వేయించడం జరిగింది. మక్త మాదారం నుండి షాద్ నగర్ వరకు 50 కోట్లతో రోడ్డు నిర్మించడం జరిగిందన్నారు. కల్వకుర్తి నుండి ఎల్లికల్ పోల్కంపల్లి వరకు డబల్ రోడ్డు నిర్మించాం. రఘుపతి పేట బ్రిడ్జికి 40 కోట్ల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందన్నారు. కడ్తాల నుండి చల్లంపల్లి వరకు బిటిరోడ్డు 29 కోట్ల రూపాయల తో వేషమన్నారు. కల్వకుర్తిలో మిషన్ భగీరథ ట్యాంకు రూ.495 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కల్వకుర్తి మున్సిపాలిటీ ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామన్నారు. రైతు భరోసా ఎకరాకు 15000, వరి క్వింటాల్ కు500 బోనస్ ఇస్తామని చెప్పి ఇవ్వలేదు మహిళలకు కల్యాణ లక్ష్మి తులం బంగారం పేరు తో ఓట్లు వేయించుకొని ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది అన్నారు. కల్వకుర్తి సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 500 కోట్లు ఇస్తాడు అనుకుంటే ఆయన ఇవ్వకపోవడం స్థానిక ఎమ్మెల్యే వైఫల్యం కారణం అన్నారు. దీనితో కల్వకుర్తి ప్రజలకి నిరాశ మిగిల్చారు అన్నారు. ఇప్పటికై నా ముఖ్యమంత్రి పెద్ద మనసు చేసుకుని కల్వకుర్తి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలి అని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ గౌడ్, సింగల్ విండో చైర్మన్ జనార్దన్ రెడ్డి, సూర్య ప్రకాష్,రావు బాలయ్య, శ్రీను యాదవ్, మనోహర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రుక్మొద్దీన్, మాజీ ఎంపిటిసి మల్లేష్, బిఆర్ఎస్ పార్టీ మండలప్రధాన కార్యదర్శి లింగమయ్య, బిఆర్ఎస్వి నాయకులు దారముని గణేష్, బిఆర్ఎస్ యువజన నాయకులు వట్టేపు కిషోర్ ,తాండ్ర తిరుపతి,రాజు, శివ ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సబితా ఇంద్రారెడ్డి జోలికి వస్తే ఊరుకునేది లేదు

### - టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెల్లల లక్ష్మయ్య.



మహేశ్వరం, జులై 31 నిజం, న్యూస్ ప్రతినిధి:కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి జోలికి వస్తే ఊరుకునేది లేదని తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షుడు జెల్లల లక్ష్మయ్య అన్నారు. బుధవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి పై సీఎం రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడానికి నిరసిస్తూ తుక్కుగూడ పట్టణ కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను కౌన్సిలర్ బాదావత్ రవి నాయక్, యూత్ అధ్యక్షుడు సామెల్ రాజుతో తో కలిసి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాపాలన అంటూ సీఎం రేవంత్ రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడుతున్నందుకే ఎమ్మెల్యే పై కక్ష సాధింపు ధోరణికి పాల్పడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ యూత్ ప్రెసిడెంట్ సామెల్ రాజ్, కౌన్సిలర్ రెడ్డి గళ్ళసుమన్, బాదావత్ రవి నాయక్, బుచ్చిరెడ్డి, సురేష్, శ్రీలత, హరికృష్ణ రెడ్డి, ముప్పడి శ్రీధర్, ఉప్పునుంతల శ్రీనివాస్, రాజిరెడ్డి, రమేష్, వీరేష్ గౌడ్, అన్వేష్, ప్రవీణ్, శ్రీధర్ రెడ్డి, శివ, రాహుల్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసిపి చక్రపాణి,సిఐ ఎలక్షన్ రెడ్డి సైకిల్ పెట్రోలింగ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 31,( నిజం న్యూస్)రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు ప్రతిరోజు ఈ సైకిల్ పెట్రోలింగ్ ఒక్కో ప్రాంతంలో కొనసాగుతుందని ఏసిపి చక్రపాణి తెలిపారు. చిలుక నగర్ చౌరస్తాలో విద్యార్థులకు,ప్రయాణికులకు డ్రగ్స్,ఉమెన్ అర్స్మెంట్, దొంగతనాలు తదితర నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించారు.కొంత వరకూ నేరాలను ప్రజల వద్దకు వెళ్లడం తో కొంత వరకు తగ్గించవచ్చు అన్నారు.

## యాచకులకు ఆహార పొట్లాల అందచేత



భద్రాచలం జులై 31 (నిజం చెబుతాం న్యూస్ )ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలోని చేతనా మీ సేవా నిర్వహకులు భూక్యా రంజిత్ నాయక్ పుట్టినరోజునుపురష్కరించుకొని ఆయన మిత్ర బృందం బుధవారం యాచకులకు ఆహార పొట్లాలను అందచేశారు. వీటిని గిరిజన, మహిళా సంఘు నాయకులు పూనెం కృష్ణ, సీతామహాలక్ష్మీ చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమీ సేవా ద్వారా అందరికీ ప్రభుత్వ సేవలను అందించే రంజిత్ పరోపకారంలోను ముందుండటం అభినందనీయమని అన్నారు. అనాధలకు, విపత్కర స్థితిలో ఉన్న పలువురిని ఆయన ఆర్థిక సాయం అందచేసిన ఘటనలు ఉన్నాయని అన్నారు. ఇటువంటి మంచి వ్యక్తి మరెందరికో సాయం చేయాలని కోరుకుటుంనట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గురజాల వెంకటేశ్వర్లు,రంజిత్ నాయక్, ఆసన్ మిథేన్ తదితరులు పాల్గొన్నారు.

## 40 రోజుల ఉపవాస ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్ర శేఖర్ రెడ్డి



నారాయణఖేడ్ నిజాంపేట్ ప్రతినిధి జులై 31(నిజం చెవుతాం):-నిజాంపేట్ పట్టణంలో క్రైస్తవులు నిర్వహించిన 40 రోజుల ఉపవాస ప్రార్థన ఆశీర్వాద కుడిక కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ...కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి గారితో పాటు పిఎసిఎస్ వైస్ చైర్మెన్ అంజి రెడ్డి ,కరముంగి మాజీ సర్పంచ్ గుండెరావు పాటిల్,యువ నాయకుడు సచిన్ పాటిల్ నాయకులు లింగ రెడ్డి, ర్యాల శంకర్, జి .సంగమేశ్వర్ ,కే.చరణ్ , ఇస్మాయిల్ , జె దుర్గయ్య ,యెస్ .దేవయ్య,తాంతిరి పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన బేకారి ని ప్రారంభించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి




సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి జులై 31(నిజం చెవుతాం):-మనూర్ మండలం ఎల్గోయి గ్రామానికి చెందిన గొల్ల హానుమంత్ నగల్గిద్ద గ్రామంలో ని తన యొక్క నూతన బేకరీ ని డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్ర శేఖర్ రెడ్డి ప్రారంభించడం జరిగింది డీసీసీ ప్రధాన కార్యదర్శి రెబ్బిన్ కత్తిరించి బేకరీ ని ఆరంభించారు, నూతన వ్యాపారానికి గాను పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి గొల్ల హానుమంత్ గారిని అభినందించారుకార్యక్రమంలో నాయకులు పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంజి రెడ్డి ,మాజీ సర్పంచ్ సంజు పటేల్ , గుండె రావు పాటిల్ , ఈశ్వరప్ప , అశోక్ రావు , శివాజీ రావు , మల్హార్ ఆకాష్ ,వెంకట్ ,రాజు , సురేష్ , సంజు పాటిల్ ,మల్లేష్ యాదవ్ ,నర్సాగొండ ,మనిక్ గొండ తదితరులు పాల్గొన్నారు

## దశలవారీగా మునిసిపాలిటీ అభివృద్ధి



### - చైర్మన్ కాంటేకార్ మధుమోహన్.

మహేశ్వరం, జూలై 31 నిజం, న్యూస్ ప్రతినిధి:పెండింగ్ పనులను దశలవారీగా అభివృద్ధి పరుస్తున్నట్లు చైర్మన్ కంటేకార్ మధుమోహన్ అన్నారు. బుధవారం తుక్కుగూడ మున్సిపాలిటీలోని రెండవ వార్డులో 4 లక్షల రూపాయలతో డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు మున్సిపాలిటీ అభివృద్ధిలో రాజకీయాలకతీతంగా భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**- అందుగుల కాంగ్రెస్ నాయకులు..**

మాడ్గుల జూలై 31 (నిజం చెపుతాం): మాడ్గుల మండలంలోని అందుగుల గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ జయలక్ష్మి రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, మాజీ వార్డు సభ్యులు రమణ పల్లి రమేష్, అలివేలు చెన్నయ్య, సీత వెంకటయ్య బుర్రి గంగయ్య, రుద్రాక్షల రవి, పోతులపల్లి శ్రీను, అందుగుల శ్రీను, ఉమాపతి, బిక్కయ్య, రాములు, సత్యనారాయణ,బక్కమ్మ,అంజయ్య, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోల్కులపల్లి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డికి వినతి

**- మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి..**



మాడ్గుల జులై 31 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని కోలుకులపల్లి గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కిషన్ రెడ్డి బుధవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.ఎమ్మెల్యేకు అందజేసిన వినతి పత్రంలో కొల్కులపల్లి ప్రభుత్వ పాఠశాలకు,సిసి రోడ్ల నిర్మాణానికి,భూగర్భ మురుగునీటి కాల్వ నిర్మాణానికి, గ్రామంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి, కొలుకులపల్లి నుండి రాజీవ్ నగర్ తండా వరకు బీటీ రోడు నిర్మాణానికి నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,తాజా మాజీ కొలుకులపల్లి ఎంపిటిసి బట్టు కిషన్ రెడ్డి తెలిపారు.

# రైతులందరికీ రుణమాఫీ చేయాలి

**- రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి సత్యనారాయణ రెడ్డి**



గండిపేట్, జులై 31 (నిజం చెపుతాం): కాంగ్రెస్ పార్టీ వరంగల్ డిక్లరేషన్ లో ఇచ్చిన ప్రకారం తెలంగాణ రాష్ట్ర రైతులందరికీ రుణమాఫీ చేయాలని బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి పి సత్యనారాయణ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానం పూర్తిగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొంతమంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేయడం సరైన పద్ధతి కాదని రాష్ట్రంలోని ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను మోసం చేసిన వారు అవుతారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి సబితా ఇంద్రారెడ్డికి క్షమాపణ చెప్పాల్సిందే..

**- టిఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్**



చేవెళ్ల, జూలై 31 (నిజం న్యూస్) : బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పట్ల శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సబితా ఇంద్రారెడ్డికి అన్యాయం చేసిందని, ఆమె మీద అక్రమ కేసులు పెట్టిందని అన్నారు. రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ లోకి తీసుకువచ్చి వర్కింగ్ ప్రెసిడెంట్ చేసింది సబితా ఇంద్రారెడ్డి కుటుంబమేనని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి మూలాలు మరిచి మాట్లాడుతున్నారని, రేవంత్ రెడ్డి కాంగ్రెస్ లో చేరేటప్పుడు సీనియర్లు అంత వ్యతిరేకించినా, రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ లోకి తీసుకువచ్చి కార్యనిర్వాహక అధ్యక్షుడిని చేసింది సబితమ్మ కుటుంబం కాదా అని ప్రశ్నించారు. 25 ఏళ్లుగా ఐదు సార్లు ఎమ్మెల్యేగా, మూడుసార్లు మంత్రిగా ఓటమి ఎరుగని ఏకైక మహిళా శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డియేనని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి సభా మర్యాదలు, సంప్రదాయాలు పట్టడం లేదని విమర్శించారు. బడ్జెట్ మీద లేవనెత్తిన ప్రశ్నలకు జవాబు చెప్పాల్సిన సీఎం, మహిళా శాసన సభ్యురాలిపైన వ్యక్తిగత దూషణలు, ఆరోపణలు చేయడం సరి కాదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలపై గొంతెత్తి ప్రశ్నిస్తే వ్యక్తిగతంగా, అసభ్యకరంగా సీఎం మాట్లాడడం తెలంగాణ శాసనసభకు అగౌరవమని, తెలంగాణ ఆడబిడ్డలకు అవమానకరమన్నారు. తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి సబితా ఇంద్రారెడ్డికి క్షమాపణలు చెప్పాల్సిందేనని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# గ్రామాభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శి, ఎంపీటీసీల పాత్ర కీలకం

**- చేవెళ్ల గ్రామ ప్రత్యేక అధికారి, తహశీల్దార్ కృష్ణయ్య**
**- గ్రామాభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శి, ఎంపీటీసీలు కీలకపాత్ర పోషించారు**
**- చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజా ఆగిరెడ్డి, పీఎసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి**
**- పంచాయతీ కార్యదర్శి, ఎంపీటీసీలకు ఘనంగా సన్మానం**



చేవెళ్ల, జూలై 31 (నిజం న్యూస్) : గ్రామాభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శి, ఎంపీటీసీల పాత్ర కీలకమని చేవెళ్ల గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, తహశీల్దార్ కృష్ణయ్య అన్నారు. చేవెళ్ల గ్రామాభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శి, ఎంపీటీసీలు కీలక పాత్ర పోషించారని చేవెళ్ల గ్రామ మాజీ సర్పంచ్ బండారి శైలజా ఆగిరెడ్డి, చేవెళ్ల పీఎసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. చేవెళ్ల గ్రామపంచాయతీ కార్యదర్శిగా ఐదు సంవత్సరాల పాటు సేవలందించి బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శి వెంకట్ రెడ్డిని, ఇటీవల పదవీ కాలం పూర్తి చేసుకున్న చేవెళ్ల ఎంపీటీసీలు సున్నపు వసంతం, గుండాల రాములు లకు పంచాయతీ కార్యాలయం వద్ద ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించి, వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధిలో ప్రత్యేక పాత్ర పోషించిన పంచాయతీ కార్యదర్శి వెంకట్ రెడ్డికి గ్రామ ప్రజలందరి తరపున హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఐదేళ్ళ పాటు ఎంపీటీసీలు అందించిన సేవలను కొనియాడారు. అనంతరం చేవెళ్ల నూతన పంచాయతీ కార్యదర్శిగా బాధ్యత చేపట్టిన రాఘవేందర్ కు స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకురాలు దేవర సమతా రెడ్డి, మాజీ ఉప సర్పంచులు శ్రీనివాస్, గంగి యాదయ్య, వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, ఆశా వర్కర్స్, గ్రామపంచాయతీ సిబ్బంది, మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా పదవీ విరమణ కార్యక్రమం





మహేశ్వరం, జూలై 31 నిజం, న్యూస్ ప్రతినిధి: మహేశ్వరం డిపో మేనేజర్ ఎం. మోహన్ రెడ్డి పదవి విరమణ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొని డిఎం. మోహన్ రెడ్డి చేసిన సేవలను, ఆయన సంస్థకు అందించిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. ఆర్టీసీలో ఒక భాగమై తన జ్ఞానాన్ని, అనుభవాన్ని ఉద్యోగులతో చిన్న పెద్ద అనే తారతమ్య భేదం లేకుండా అందరితో కలిసి మెలిసి ఉండే డిఎం. మోహన్ రెడ్డి సేవలను ఉద్యోగులు కొనియాడారు. అనంతరం డిపో మేనేజర్ ఎం. మోహన్ రెడ్డి మరియు మెకానిక్ చంద్రయ్యను ఆర్టీసీ ఉద్యోగులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు కిషోర్, ప్రమీల, శంకర్ నాయక్, జితేందర్, అత్తర్ బాషా, వెంకటేష్, లోకేష్, శ్రీనివాస్, రమేష్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# 2024 జూలై నెలలో 106 శాతం ఉత్పత్తి సాధించిన మణుగూరు ఏరియా

**- జిఎం దుర్గం రామచందర్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జులై 31 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం జిఎం కార్యాలయ సమావేశ మందిరంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాతో జరిగిన ప్రెస్ మీట్ లో ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మాట్లాడుతూ..జూలై నెలలో మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 7 లక్షల 98 వేల 500 టన్నులకు గాను 8 లక్షల 46 వేల 563 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడమైనది. జూలై నెలలో సాధించిన బొగ్గు ఉత్పత్తి 106 శాతం. అలాగే 01 ఏప్రిల్, 2024 నుండి 31 జూలై, 2024 వరకు ప్రోగ్రెస్సివ్ బొగ్గు ఉత్పత్తి 41 లక్షల 89 వేల 500 టన్నుల లక్ష్యానికి గాను 41 లక్షల 23 వేల 374 టన్నులు సాధించడం జరిగింది అనగా 98 శాతం సాధించడం జరిగింది. జూలై నెలలో మణుగూరు ఏరియా 8 లక్షల 27 వేల 963 టన్నులను రవాణా చేయటం జరిగింది. అలాగే 01 ఏప్రిల్,2024 నుండి 31 జూలై,2024 వరకు ప్రోగ్రెస్సివ్ గా 39 లక్షల 74 వేల 101 టన్నులు రవాణా చేయడం జరిగింది.జూలై నెలలో ఓవర్ బర్డెన్ డిపార్ట్ మెంటల్ గా 11 లక్షల క్యూబిక్ మీటర్లకు లక్ష్యానికి గాను 54 % తో 5 లక్షల 92 వేల క్యూబిక్ మీటర్లు తీయటం జరిగింది. అలాగే 01 ఏప్రిల్,2024 నుండి 31 జూలై, 2024 వరకు ప్రోగ్రెస్సివ్ గా 55 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 40 లక్షల 4 వేల క్యూబిక్ మీటర్లు అనగా 73 % ఓబి వెలికి తీయడం జరిగింది. పదవి విరమణ/మెడికల్ చనిపోయిన అయిన ఉద్యోగులకు ఈ క్రింది విధంగా చెల్లింపులు జూలై, 2024 మాసములో జరిగినవి.

నో డిస్పర్సన్స్ ఆఫ్ కేస్ సెటిల్

**1 సీఎం పిఎఫ్ అండ్ పెన్షన్18 2 గ్రాడ్యుటి**
**3 జిఐఎస్**
**4 ఎఫ్బిఐఎస్ డెత్02**
**5 ఎఫ్ బి ఐ ఎస్ ఆక్యుమలేషన్స్ 13**
**6 జె పి ఏఐఎస్**




**7 ఎల్ ఎస్ పి 25,00,000**
**8 హెచ్ బి ఎల్ ఆర్ ఐ ఎస్**
**9 సీఎంఆర్ స్ కార్డ్ 11**
**10 మెరిట్ స్కాలర్షిప్ ఐఐటి02**
**11 కోవిడి ఎక్స్ గ్రేయిత**
**12 ఎంప్లాయిమెంట్ ఆర్డర్ ఇష్యూ అండర్ కంపాస్ నెట్ ఎంప్లాయిమెంట్ 4**
**13 కేదార్ పర్మిషన్ ఎస్ ఎల్ పి పర్మిషన్ 14**
**14 కాన్వర్షేషన్ 60**
**కన్వర్షన్ ఆఫ్**
**జన్మ మాజ్ యు జి టు జన్మ మజ్ సర్ఫేస్ 82**
**15 వేకెన్సీస్ అండర్ ప్రాసెస్**

ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం డి శ్యామ్ సుందర్ ఏజిఎం(సివిల్) డి వెంకటేశ్వర్లు పిఓ %-%పికేఓసి టి లక్ష్మీపతి గౌడ్ పిఓ %-%ఎంఎన్జిఓసిట్క శ్రీనివాస చారి డిజిఎం( పర్సనల్)ఎస్ రమేశ్ డిజిఎం(ఐఈడి) కే వెంకట్ రావు డివై.సిఎంఓ మేరీ కుమారి డిజిఎం( ఫైనాన్స్) అనురాధా, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ ఏరియా సెక్యూరిటీ అధికారి ఎండి అబ్దుల్ షబ్బీరుద్దీన్ సీనియర్ ఎస్టేట్స్ అధికారి బాబుల్ రాజ్ ప్రింట్ %ఢ% ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు, తదితరులు పాల్గొనారు.

# అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాను కార్పొరేటర్ చేతన హరీష్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 31,( నిజం న్యూస్)రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు నిరసనగా ఈరోజు మహిళా మోర్చా ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు పోలీసులు ఉదయాన్నే హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ గారిని హౌస్ అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై ఘోరమైన అత్యాచారాలు జరుగుతున్న ఈ ప్రభుత్వం నిమ్మకునీరెత్తిన్నట్టు వ్యవహరిస్తుందని వెంటనే రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడాలని ప్రభుత్వాన్ని కార్పొరేటర్ హెచ్చరించారు..



# తెలంగాణ నూతన గవర్నర్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి



# మహిళా ఎమ్మెల్యేలను కించపరిచిన సీఎం రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పాలి

**- తుక్కుగూడ మున్సిపాలిటీ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జెల్లల లక్ష్మయ్య.**



మహేశ్వరం, జూలై 31 నిజం, న్యూస్ ప్రతినిధి:అసెంబ్లీలో టిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి, ఇతర మహిళా ఎమ్మెల్యేలను కించపరుస్తూ మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని తుక్కుగూడ మున్సిపాలిటీ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జెల్లల లక్ష్మయ్య అన్నారు. బుధవారం నిజం న్యూస్ ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ.. మహేశ్వరం నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా అభివృద్దే ధ్యేయంగా ముందుకు కొనసాగుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నీ అవమానపరిచే విధంగా మాట్లాడడం యావత్ మహిళా జాతిని కించపరచడమేనని ఆయన తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఒక ముఖ్యమంత్రి అనే హోదాను మరిచి మాట్లాడడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని ఆయన అన్నారు. అసెంబ్లీలో ప్రభుత్వ విధానాలను అడుగడుగున ఎండగడుతున్నందుకే ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పై సీఎం రేవంత్ రెడ్డి ఇతర మంత్రులు మాటల దాడులు చేయడం హేయమైన చర్య అని ఆయన దుయ్యబట్టారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధి మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిపారని ఆయన గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి టిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై అవగాహన రాహిత్యంతో మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన హెచ్చరించారు. బేషరతుగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి క్షమాపణలు చెప్పాలని లేకపోతే కందుకూరులో జరిగే సీఎం రేవంత్ రెడ్డి సభను అడ్డుకొని తీరుతామని ఆయన హెచ్చరించారు.


# బుజిలి మహంకాళి టెంపుల్ కమిటీ ఆధ్వర్యంలో కాళీ మందిర్ వద్ద గెట్ టు గెదర్



గండిపేట్, జూలై 31 (నిజం చెపుతాం): బుజిలి మహంకాళి టెంపుల్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కాళీ మందిర్ వద్ద స్థానిక నాయకులకు గెట్ టు గెదర్ ఏర్పాటు చేశారు. ఈ గెట్ టు గెదర్ లో ఆలయ కమిటీ చైర్మన్ పరమేష్, జనరల్ సెక్రటరీ అరవింద్, కోశాధికారి మధుసూదన్, గోల్కొండ జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు, ఎస్సీ మోర్చా కార్వాన్ ఇన్చార్జి పూర్ణచందర్ రావు, మాజీ కార్పొరేటర్ ఉదయ్ కుమార్, గడ్డి చంద్రశేఖర్, అల్వాల రవీందర్ రెడ్డి, వసంత రెడ్డి, నాగేందర్ ప్రకాష్ రెడ్డి, రమేష్, జెన్న సుధాకర్, కోయల్కర్ శ్రీనివాస్, దాసు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి సైన్స్ ఫెస్టివల్ కు ఎంపికైన ఆదర్శ కళాశాల విద్యార్థి

**- రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిన సర్బజిత్**




చేవెళ్ల, జూలై 31 (నిజం న్యూస్) :నవంబర్ 16న జపాన్ లో నిర్వహించే సైన్స్ ఫెస్టివల్ కు చేవెళ్ల ఆదర్శ కళాశాల విద్యార్థి ఎంపికైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ టేనావతి ఓ ప్రకటనలో తెలిపారు. జపాన్ లో నిర్వహించనున్న జాతీయ స్థాయి సైన్స్ ఫెస్టివల్ పాల్గొనేందుకు ఈనెల 27న సైన్స్ ఇన్స్పైర్ పరీక్ష నిర్వహించగా జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి, రాష్ట్ర స్థాయి పరీక్షకు అర్హత సాధించిన సర్బజిత్ మంగళవారం హైదరాబాద్ లో నిర్వహించిన రాత పరీక్ష, అనంతరం ఇంటర్వ్యూలో సత్తా చాటి రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచాడు. జాతీయ స్థాయిలో జపాన్ లో నిర్వహించే సైన్స్ ఫెస్టివల్ కు తమ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థి సర్బజిత్ రాష్ట్రం స్థాయిలో మొదటి స్థానం సాధించడం ఎంతగానో సంతోషంగా ఉందని, జపాన్ లో నిర్వహించే సైన్స్ ఫెస్టివల్ కు రాష్ట్రం నుంచి నలుగురు విద్యార్థులకు అవకాశం ఉండగా, తమ కళాశాల విద్యార్థి మొదటి స్థానంలో నిలవడం తమ కళాశాలకు గర్వకారణమని అన్నారు.

# రైతు ఋణమాఫీ చారిత్రాత్మకం కాంగ్రెస్ పార్టీ కె సాధ్యం

**- మండలం కాంగ్రెస్ అధ్యక్షులు పీరినాకి నవీన్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జులై 31 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రెండవ విడతలో భాగంగా లక్షన్నర రూపాయల వరకు పంట రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసి,కృతజ్ఞతలు తెలిపారు. రుణమాఫీ చేస్తామని చెప్పి మాయమాటలతో నమ్మబలికి, రైతులను నట్టేట ముంచిన కేసీఆర్, కేటీఆర్ హరీష్ రావు ఇప్పుడు ఏ మోహం పెట్టుకొని ప్రజల్లో తిరుగుతారని, ఎన్నికల హామీల్లో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 15లోగా పూర్తి రుణమాఫీ చేసి రైతులకు పూర్తి స్వేచ్ఛను కల్పిస్తుందన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న హరీష్ రావు, ఆగస్టు 15 తారీకు రాజీనామా పత్రంతో సిద్ధంగా ఉండాలని లేకుంటే ప్రజల్లో ఒక తోలుబొమ్మలా, జోకర్ ల హరీష్ రావు మిగిలిపోతాడని అన్నారు. రానున్న జడ్పిటిసి ఎంపిటిసి సర్పంచ్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ పార్టీని ప్రజలు భూస్థాపితం చేస్తారని సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి వర్గం కు మణుగూరు కాంగ్రెస్ పార్టీ మరియు రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.